## అక్షరాలకు విలువకడుతున్న ప్రైవేట్ విద్యా సంస్థలు



నాణ్యమైన చదువు అందరికి కావాలి. అది పేదవారికి దరి చేరడం లేదు. ఎందు కంటే కొత్తగా వచ్చిన ఎస్ఎస్‌సీ, సిబిఎస్‌సీ సిలబస్ కార్పోరేట్ పాఠశాలలో మాత్రమే భోదిస్తున్నారు.

4వ పేజీలో..



TV3 CHANNEL

కమ్మవాళ్లు మా పార్టీలో ఉంటే నీకేమన్న అభ్యంతరమా.. 5లో



www.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

గురువారం జూన్ । 19 । 2025 | సంపుటి : 21 | సంచిక : 273 | పేజీలు : 12 + 8 | వెల : రూ. 7/-

నిఖార్సైన జర్నలిజం

Published from Vijayawada, Hyderabad Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


## ఢిల్లీ పర్యటనలో బిజీగా మంత్రి లోకేశ్

**ఏపీ అభివృద్ధిపై పలువురు కేంద్ర మంత్రులతో మంత్రి నారా లోకేశ్ భేటీ**

- కర్నూలులో హైకోర్టు బెంచ్‌కు సహకరించండి
- అర్జున్‌రామ్ మేఘవాల్‌తో చర్చించిన లోకేశ్
- చిరాగ్ పాశ్వాన్‌తో పలు అంశాలపై చర్చ
- విద్యారంగంలో అనేక మార్పులు
- 9,600 మోడల్ ప్రైమరీ స్కూళ్లను ఏర్పాటు
- 'వన్ క్లాస్ - వన్ టీచర్' విధానం అమలు
- కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో లోకేశ్ భేటీ
- ఏపీ అభివృద్ధిపై పలు విషయలు వెల్లడి
- పాదయాత్రపై రూపొందించిన బుక్ అందచేత
- కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో లోకేశ్ భేటీ



2

దిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్‌తో ఏపీ మంత్రి నారా లోకేశ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. 'రాయలసీమలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు అక్కడి ప్రజల చిరకాల కోరికని అన్నారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు సహకరించండి. న్యాయపరమైన అవసరాల కోసం రాయలసీమ ప్రజలు ఏపీ రాజధానికి రావడానికి 500 కి.మీ పైగా ప్రయాణించాల్సి ఉంటుంది. యువగళం పాదయాత్ర సందర్భంగా సీమ ప్రజలు, న్యాయవాదులు హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని విన్నవించారు.





## మావోలకు మరో ఎదురుదెబ్బ

- ఉత్తరాంధ్రా మరో ఎన్‌కౌంటర్..
- మావో అగ్రనేత గాజర్ల రవి మృతి
- మృతుల్లో అరుణ, అంజు ఉన్నట్లు గుర్తింపు
- రవిపై రూ.25 లక్షల ప్రభుత్వ రివార్డు ఉంది
- ఎన్‌కౌంటర్‌తో సొంతూరు వెలిశాలలో విషాదం

వరంగల్, జూన్ 18 (నినాదం): ఉత్తరాంధ్రలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లా వెలిశాలకు చెందిన గాజర్ల రవి మృతి చెందాడు. ఈ ఘటనతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని వెలిశాల ఉలిక్కిపడింది. 2

## మానవాళికి ప్రధాన శత్రువు ఉగ్రవాదం..

ఉగ్రవాదానికి మద్దతిస్తే మూల్యం చెల్లించుకోక తప్పదు

జి7 సదస్సులో ప్రధాని మోడీ స్పష్టీకరణ



2

## డీఎన్ఏ పరీక్షలతో మృతుల గుర్తింపు

ఎయిరిండియా విమాన మృతుల గుర్తింపు ప్రక్రియ కొలిక్కి

గుర్తించిన వారి మృతదేహాల అప్పగింత



2

## ఇరాన్ అనుమూలాలు లక్ష్యంగా దాడులు

సెంట్రిఫ్యూజ్‌ల తయారీ కేంద్రంపై ఫైటర్ జెట్లు దాడి



2



## పన్నుల వసూళ్లపై ప్రజలకు అవగాహన

**ముఖ్యమంత్రి చంద్రబాబు**

అమరావతి, జూన్ 18 (నినాదం) : పన్నుల వసూళ్లలో అవగాహన కల్పించాలని, వేధింపులకు పాల్పడవద్దని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు. పన్నులను సకాలంలో వసూలు చేయాల్సిందేనని అయితే ప్రజలపై ఒత్తిడి తేవద్దన్నారు. వెలగపూడిలోని సచివాలయంలో ఆదాయార్జన శాఖలపై సీఎం సమీక్ష నిర్వహించారు. వ్యవస్థలో లొసుగులు వాడుకొని రెవెన్యూకు గండి కొడితే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. రెవెన్యూ, రిజిస్ట్రేషన్ల సేవలు యూజర్ ఫ్రెండ్లీగా ఉండాలన్నారు. ఆదాయార్జనకు కొత్త మార్గాలు అన్వేషించాలని ఆదేశించారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు సమీక్షలో పాల్గొన్నారు.

## నా ఫోన్ ట్యాపింగ్ నిజమే..

- విచారణకు ఎక్కడికైనా వస్తా
- జగన్, కేసీఆర్ బంధంతో రక్త సంబంధం మరాష్
- మీడియాతో పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల



5

## జగన్ పర్యటనలో.. మాజీ మంత్రి అంబటి హల్‌చల్

- బారికేడ్లు విసిరి.. పోలీసులపై దురుసు ప్రవర్తన
- అంబటిని ఘాటుగా హెచ్చరించిన పోలీసులు

పల్నాడు, జూన్ 18(నినాదం) : మాజీ సీఎం జగన్ పల్నాడు పర్యటనలో.. మాజీ మంత్రి అంబటి రాంబాబు రెచ్చిపోయారు. రోడ్డుపై అడ్డంగా ఉన్న బారికేడ్‌లను విసిరిపడేశారు. 5



## పశ్చిమాసియాలో యుద్ధమేఘాలు...

ఆపరేషన్ సిందు పేరుతో కార్యక్రమం 2

## ఏపీలో అభివృద్ధి, సంక్షేమం పక్కకుపోయింది..

**రాష్ట్రంలో ఇప్పుడు రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోంది** 2

- రెంటపాళ్లలో నాగమల్లేశ్వరరావు కుటుంబానికి పరామర్శ
- ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై జగన్ ఘాటు విమర్శలు

పల్నాడు, జూన్ 18 (నినాదం) : ఏపీలో అభివృద్ధి, సంక్షేమం పక్కకుపోయి.. రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతుందని వైకాపా అధినేత జగన్ విమర్శించారు. అందుకు నిదర్శనం నాగమల్లేశ్వరావు ఘటనే అన్నారు. రెంటపాళ్ల నా పర్యటన అందుకు కారణం అన్నారు జగన్.



## 17మంది ఖైదీలకు విముక్తి


**సత్త్రవర్తన మీద విడుదల చేస్తూ ఆదేశాలు** 2

అమరావతి, జూన్ 18 (నినాదం) : రాష్ట్ర వ్యాప్తంగా పలు జైళ్లలో యావజ్జీవ కారాగార శిక్ష అనుభవిస్తోన్న 17 మంది సత్ప్రవర్తన కలిగిన ఖైదీలను విడుదల చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం.. జైళ్లశాఖ ఎంపిక చేసిన 17 మంది సత్ప్రవర్తన కలిగిన ఖైదీల జాబితా రూపొందించగా దాన్ని హోం శాఖ పరిశీలన అనంతరం మంత్రి వర్గం ఆమోదం తెలిపింది.



## ఫాస్టాగ్ పాస్‌ల ఆలోచన భేష్

గడ్కరీ ప్రకటనను స్వాగతించిన పవన్ కళ్యాణ్



5

## బనకచర్లపై అవసరమైతే సుప్రీంకు వెళతాం..

- గోదావరి- బనకచర్లను వ్యతిరేకిస్తూ కేంద్రాని తీర్మానం
- రాష్ట్ర ప్రయోజనాలు కాపాడడంలో రాజీపడం
- అఖిలపక్ష ఎంపీల భేటీ తరవాత మీడియాతో సీఎం రేవంత్

హైదరాబాద్, జూన్ 18 (నినాదం) : జగన్‌తో మిలాఖత్ అయిన తరవాతనే ఆనాటి సిఎం కెసిఆర్ గోదావరి జలాలను రాయలసీమకు తరలించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆనాడు 2019 అక్టోబరులో కేసీఆర్, జగన్ కలిసి గోదావరి జలాలను రాయలసీమకు తరలించటంపై చర్చించు కున్నారని అన్నారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుకు ఆనాడే అంకురార్పణ జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు విషయంపై అఖిలపక్ష ఎంపీలతో సమావేశం అనంతరం సీఎం మీడియాతో మాట్లాడారు. గోదావరి-బనకచర్లపై అవసరమైతే సుప్రీంకోర్టుకైనా వెళ్లాలని భావిస్తున్నట్లు వెల్లడించారు. నీటి ఒప్పందాలపై నిపుణులైన న్యాయవాదులను నియమించుకుంటాం. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడుకునేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తాం. గోదావరి- బనకచర్లను వ్యతిరేకిస్తూ తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని నిర్ణయించాం.

2వ పేజీలో..



## బనకచర్లపై కేంద్రానికి ఫిర్యాదు

- నేడు ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలవనున్న సీఎం
- పోలవరం-బనకచర్లతో తెలంగాణకు అన్యాయం
- ఎంపీలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన మంత్రి ఉత్తమ్ కుమార్

2

## మద్యం కేసులో కీలక పరిణామం

- చెవిరెడ్డి పేరును ఎఫ్ఐఆర్‌లో చేర్చిన పోలీసులు
- చెవిరెడ్డి కుమారుడు మోహిత్ రెడ్డిని ఏ39గా నమోదు

5



## సాగునీటి ప్రాజెక్టులపై ఉద్దేశ్యపూర్వక నిర్లక్ష్యం

- కెసిఆర్ అధ్యక్షతన త్వరలో బిఆర్ఎస్ నేతల భేటీ
- తెలంగాణ రైతాంగం పక్షాన పోరాటానికి సిద్ధం



2

నినాదం
గురువారం, ఆంధ్రప్రదేశ్
19, జూన్, 2025
www.ninadam.co.in

## ఉగ్రవాదానికి మద్దతిస్తే మూల్యం చెల్లించుకోక తప్పదు

### జీ7 సదస్సులో ప్రధాని మోదీ స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, జూన్ 18 (నినాదం) :** ఉగ్రవాదం ఎక్కడున్నా, ఏ రూపంలో ఉన్నా అది మానవాళికి ప్రధాన శత్రువని భారత ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. కెనడాలో జరిగిన జీ7 సదస్సులో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. ఉగ్రవాదాన్ని బహిరంగంగా సమర్థించే దేశాలు తగిన మూల్యం చెల్లించుకుంటాయని హెచ్చరించారు. ఏప్రిల్‌లో జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి మానవత్వంపై జరిగిన దాడిగా మోదీ అభివర్ణించారు. ఉగ్రవాదంపై ద్వంద్వ ప్రమాణాలకు చోటు ఉండకూడదన్నారు. ఉగ్రవాదం మానవాళికి శత్రువు. ప్రజాస్వామ్య విలువలను నిలబెట్టే అన్ని దేశాలు దీన్ని వ్యతిరేకించాలి. ప్రపంచ శాంతి, శ్రేయస్సు కోసం మన ఆలోచనలు, విధానాలు స్పష్టంగా ఉండాలి. ఏదైనా దేశం ఉగ్రవాదానికి మద్దతిస్తే అందుకు ఆ దేశం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని మోదీ హెచ్చరించారు. గ్లోబల్ సౌత్ దేశాలు అనిశ్చితి, సంఘర్షణలతో ఎక్కువగా బాధపడుతున్నాయని మోదీ వ్యాఖ్యానించారు. ఆహారం, ఇంధనం, ఎరువులు, ఆర్థిక సంక్షోభాలతో ముందుగా దెబ్బతినేది వారేనన్నారు. గ్లోబల్ సౌత్‌లో నెలకొన్న ఆందోళనలు, ప్రాధాన్యతలను ప్రపంచ వేదికపై తీసుకెళ్లడాన్ని భారత్ తన బాధ్యతగా భావిస్తోందన్నారు. ఇక, ప్రధాని డీప్‌ఫేక్ గురించి కూడా మాట్లాడారు. ఇది చాలా ఆందోళన కలిగించే విషయమన్న మోదీ.. ఏఐ జనరేటెడ్ కంటెంట్‌పై వాటర్ మార్కింగ్ లేదా స్పష్టమైన గుర్తు ఉండాలన్నారు. ఈ శతాబ్దంలో సాంకేతికతపై పరస్పర సహకారం అవసరమన్నారు. కృత్రిమ మేధస్సు చుట్టూ ఉన్న ఆందోళనలను పరిష్కరించి, ఆవిష్కరణలను ప్రోత్సహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ పర్యటన నేపథ్యంలో మోదీ కెనడా ప్రధాని మార్క్ కార్నీ, యూకే ప్రధాని కీర్ స్టార్మర్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, ఇటలీ ప్రధాని జార్జియా మెలోని, జపాన్ ప్రధాని షిగెరు ఇషిబాతో సహా పలువురు ప్రపంచ నాయకులను కలిశారు. మూడు దేశాల పర్యటనలో భాగంగా ప్రధాని ఐరోపాలోని క్రొయేషియాకు వెళ్లనున్నారు. ఆ దేశంలో భారత ప్రధాని పర్యటించడం ఇదే తొలిసారి.

## డీఎన్ఏ పరీక్షలతో మృతుల గుర్తింపు

**అహ్మదాబాద్, జూన్ 18 (నినాదం) :** అహ్మదాబాద్‌లో ప్రమాదానికి గురైన ఎయిర్ ఇండియా బోయింగ్ విమాన మృతుల గుర్తింపు ప్రక్రియ కొలిక్కి వచ్చింది. డీఎన్ఏ టెస్టుల ద్వారా గుర్తించిన వారి శరీర భాగాలను వారి కుటుంబాలకు అప్పగించారు. విపరీతమైన వేడిలో కాలిన శరీరాలను డీఎన్ఏ ద్వారా గుర్తించడం కష్టసాధ్యంగా మారినా వివరాల ప్రక్రియను ముగించారు. ప్రమాదం వాటిల్లిన ఐదు రోజుల తర్వాత 163 మృతదేహాల గుర్తింపు ప్రక్రియ పూర్తయింది. దీనికోసం డీఎన్ఏ పరీక్షలపై ఆధారపడిన విషయం తెలిసిందే. 124 భౌతికకాయాలను కుటుంబ సభ్యులకు అప్పగించారు. విమానంలో ఉన్న 242 మందిలో ఒక్కరు మినహా అందరూ, బయట మరో 29 మంది ఈ ప్రమాదంలో మృతిచెందిన విషయం తెలిసిందే. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన ఎయిరిండియా పైలట్ సుమిత్ సభర్వాల్‌కు మంగళవారం ముంబయిలో అంత్యక్రియలు నిర్వహించారు. 35 ఏళ్లుగా పనిచేస్తూ ఎంతోమందిని ఆయన తీర్చిదిద్దారని సహచరులు చెమర్చిన కళ్లతో గుర్తుచేసుకున్నారు. మృతిచెందిన సిబ్బందిలో మరికొందరి అంత్యక్రియలు కూడా పూర్తయ్యాయి. ప్రమాదంపై విచారణ చేస్తున్న బృందం మూడు నెలల్లో నివేదిక సమర్పించనుందని పౌరవిమానయాన శాఖ సహాయమంత్రి మురళీధర్ మొహోల్ తెలిపారు. ఎయిరిండియా వద్దనున్న 34 బోయింగ్-787 డ్రీమ్‌లైనర్ విమానాల్లో 12 వాటికి తనిఖీలు పూర్తయ్యాయని, వాటిలో ఎలాంటి లోపాలు బయటపడలేదని పుణెలో విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈనెల 12న బీజే వైద్య కళాశాల హాస్టల్ భవనంపై విమానం కుప్పకూలి, మంటలు చెలరేగడంతో.. అందులోని విద్యార్థులు భయాందోళనకు గురికావడంపై మరో వీడియో వెలుగులోకి వచ్చింది. ప్రాణాలు కాపాడుకునేందుకు కొందరు విద్యార్థులు రెండు, మూడు అంతస్తుల్లోని బాల్కనీల నుంచి బెడ్‌షీట్లు, తాళ్ల సాయంతో కిందికి దూకడం అందులో కనిపించింది. భవనానికి ఒకవైపు భారీగా మంటలు చెలరేగుతుండగా.. మరోవైపు నుంచి వీరు కిందికి దూకుతున్నట్లు వీడియోలో ఉంది. ప్రమాద బాధితులకు అవసరమైన న్యాయసహాయం అందించేందుకు గుజరాత్ రాష్ట్ర న్యాయసేవల సంస్థ ముందుకు వచ్చింది. మానసిక చికిత్స అవసరమైనా తగిన సహాయం చేస్తామని తెలిపింది.

## ఇరాన్ అనుమూలాలు లక్ష్యంగా దాడులు

**న్యూఢిల్లీ, జూన్ 18 (నినాదం) :** ఇరాన్ అణు మూలాలను దెబ్బతీయడమే లక్ష్యంగా ఇజ్రాయిల్ దాడులు సాగిస్తోంది. ఇప్పటికే ఈ విషయం ఇజ్రాయిల్ స్పష్టం చేసింది. ఇరాన్ నుంచి ఎన్ని ఎదురుదెబ్బలు తగిలినా.. దాని అణు కార్యక్రమాన్ని దెబ్బతీసేంతవరకు ఇజ్రాయెల్ ఆగేటట్లు లేదు. తాజాగా టెహ్రాన్ అణు కార్యక్రమానికి అత్యంత కీలక పరికరమైన సెంట్రిఫ్యూజ్‌ల తయారీకేంద్రంపై ఐడీఎఫ్ ఫైటర్ జెట్లు దాడిచేశాయి. ఆ దేశ రాజధాని సమీపంలోని ఈ కేంద్రంపై దాదాపు 50 యుద్ధ విమానాలు ఏకకాలంలో విరుచుకుపడ్డట్లు ఐడీఎఫ్ వెల్లడించింది. దీంతోపాటు చాలా ఆయుధ తయారీ కేంద్రాలను కూడా ధ్వంసం చేసినట్లు వెల్లడించింది. అణుబాంబుల తయారీలో సెంట్రిఫ్యూజ్‌లు కీలక పాత్ర పోషిస్తాయి. వాస్తవానికి అణుబాంబులో యురేనియం 238ను ప్రాసెస్ చేసి వెలికితీసిన యూరేనియం 235 మూలకాన్ని వినియోగిస్తారు. ఇందుకోసం సెంట్రిఫ్యూజ్ అనే పరికరాన్ని వాడతారు. యురేనియం 238 కొన్ని రసాయనిక చర్యలతో.. యురేనియం హెక్సా ఫ్లోరైడ్ గ్యాస్‌గా మారుస్తారు. దీనిని సెంట్రిఫ్యూజులోకి పంపించి ప్రాసెస్ చేస్తారు. ఈ క్రమంలో అవి దాదాపు 50,000 ఆర్పీఎంకు పైబడిన వేగంతో తిరిగి భారంగా ఉండే యురేనియం 238కి దూరంగా చేరతాయి. ఇక యురేనియం 235 మూలకాలన్నీ మధ్యభాగానికి చేరతాయి. ఇలా పదేపదే చేసి అణుబాంబుకు యురేనియం సేకరిస్తారు. ఇజ్రాయెల్ దళాలు ఇప్పటికే చేసిన వైమానిక దాడుల్లో ఇరాన్‌లోని అతిపెద్ద అణుకేంద్రమైన నతాంజ్ తీవ్రంగా దెబ్బ తిన్నట్లు అంతర్జాతీయ అణుశక్తి సంస్థ నిన్న రాత్రి ధ్రువీకరించింది. దీంతో ఆ సంస్థ ప్రాథమిక అంచనాలను సవరించినట్లైంది. గతంలో ఈ సంస్థ అధిపతి గ్రోసి స్పందిస్తూ.. ఈ కేంద్రం అండర్‌గ్రౌండ్ నిర్మాణాలకు పెద్దగా నష్టం లేదని పేర్కొన్నారు. కానీ, ఆ తర్వాత అంచనాలను మార్చుకోవాల్సి వచ్చింది. ఉపగ్రహాల నుంచి సేకరించిన హైరిజల్యూషన్ చిత్రాలను విశ్లేషించిన తర్వాత ఈ నిర్ణయానికి వచ్చారు. న్యూక్లియర్ థ్రెట్ ఇనీషియేటివ్ కథనం ప్రకారం ఈ కేంద్రంలో సుమారు 50,000కు పైగా సెంట్రి ఫ్యూజ్‌లను అమర్చే అవకాశం ఉంది. ప్రస్తుతం దీనిలో 14,000కు పైగా అమర్చారు.

## బనకచర్లపై అవసరమైతే సుప్రీంకు వెళతాం..

**హైదరాబాద్, జూన్ 18 (నినాదం) :** జగన్‌తో మిలాఖత్ అయిన తరవాతనే ఆనాటి సిఎం కెసిఆర్ గోదావరి జలాలను రాయలసీమకు తరలించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆనాడు 2019 అక్టోబరులో కేసీఆర్, జగన్ కలిసి గోదావరి జలాలను రాయలసీమకు తరలించటంపై చర్చించుకున్నారని అన్నారు. గోదావరి- బనకచర్ల ప్రాజెక్టుకు ఆనాడే అంకురార్పణ జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు విషయంపై అఖిలపక్ష ఎంపీలతో సమావేశం అనంతరం సీఎం మీడియాతో మాట్లాడారు. గోదావరి-బనకచర్లపై అవసరమైతే సుప్రీంకోర్టుకైనా వెళ్లాలని భావిస్తున్నట్లు వెల్లడించారు. నీటి ఒప్పందాలపై నిపుణులైన న్యాయవాదులను నియమించుకుంటాం. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడుకునేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తాం. గోదావరి-బనకచర్లను వ్యతిరేకిస్తూ తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని నిర్ణయించాం. అన్ని పార్టీలను కలుపుకొని పోరాడుతాం అని వివరించారు. నిజానికి రాయలసీమకు గోదావరి జలాల తరలింపులో సహకరిస్తామని కేసీఆర్ అన్నట్టు నమస్తే తెలంగాణలో రాశారని సీఎం తెలిపారు. రాజకీయాలు ఎలా ఉన్నా రైతుల విషయంలో రాజీ పడేది లేదని స్పష్టం చేశారు. బనకచర్ల వ్యవహారంపై ఏ విధంగా ముందుకెళ్లాలనే అంశంపై విపక్షాలతో చర్చించినట్లు చెప్పారు. తెలంగాణకు గోదావరి, కృష్ణా నదులే జీవనాధారమని, ఈ ప్రభుత్వానికి రైతుల ప్రయోజనాలే ముఖ్యమని పేర్కొన్నారు. '2192016న కేంద్ర ప్రభుత్వం అపెక్స్ కౌన్సిల్ సమావేశం నిర్వహించింది. ఏటా 3వేల టీఎంసీల నీరు వృథాగా గోదావరి నీరు సముద్రంలో కలుస్తోందని అపెక్స్ కౌన్సిల్ భేటీలో కేసీఆర్ అన్నారు. 3వేల టీఎంసీలు వృథాగా పోతున్నాయని మొదట మాట్లాడింది కేసీఆరే. అపెక్స్ కౌన్సిల్ భేటీలో ఎవరు ఏం మాట్లాడారో అంతా దస్త్రాల రూపంలో ఉంది. రాయలసీమకు గోదావరి జలాల తరలింపుపై చర్చించుకున్నామని ఆనాడు తెలంగాణ, ఏపీ మంత్రులు మీడియాకు చెప్పారు. తెలంగాణకు కృష్ణాలో 299 టీఎంసీలు సరిపోతాయని ఆనాడు కేసీఆర్ ఒప్పుకొని సంతకం చేశారు. ఆనాడు కేసీఆర్ చేసిన సంతకం ఇవాళ తెలంగాణకు ప్రతిబంధకంగా మారింది' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మీడియా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై అఖిలపక్ష సమావేశంలో పాల్గొన్న భారాస ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అభ్యంతరం తెలిపారు. ఆనాడు తెలంగాణ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని కేసీఆర్ మాట్లాడారని వివరణ ఇచ్చారు. కృష్ణానదిని కలుపుతూ గోదావరి జలాలు తీసుకెళ్తే అభ్యంతరం లేదని కేసీఆర్ అన్నారని గుర్తు చేశారు. సమావేశం పూర్తిగా రాజకీయ దురుద్దేశంతో జరుగుతోందన్నారు.

## బనకచర్లపై కేంద్రానికి ఫిర్యాదు

**హైదరాబాద్, జూన్ 18 (నినాదం) :** బనకచర్ల విషయంలో ఎపి దూకుడుకు కళ్లెం వేసేందుకు ప్రభుత్వం సిద్దమయ్యింది. ఈ మేరకు గురువారం కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సిఆర్ పాటిల్‌ని సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిల నేతృత్వంలోని బృందం కలవనుంది. బుధవారం సాయంత్రం గోదావరి-బనకచర్లపై ఎంపిలకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సమావేశానికి సిఎం రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ ఎంపిలు, బిజెపి ఎంపిలు డికె అరుణ, రఘునందన్ రావు, బిఆర్‌ఎస్ ఎంపి రవిచంద్ర, ఎంఐఎం ఎంపి అసదుద్దీన్ ఓవైసీ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. పోలవరం-బనకచర్ల విషయంలో ఎపి విభజన చట్టాన్ని ఉల్లంఘిస్తోందని అన్నారు. ఎపి రిపోర్టుపై స్పందించాలని కేంద్రం తమని అడిగిందని తెలిపారు. పూర్తిస్థాయి నివేదికను కేంద్రానికి సమర్పిస్తామని ఉత్తమ్ పేర్కొన్నారు. తను, సిఎం ఢిల్లీకి వెళ్లి రాష్ట్ర అభ్యంతరాలను తెలుపుతామని స్పష్టం చేశారు. పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టు తెలంగాణ నీటి హక్కులకు పెద్దదెబ్బ అని తెలిపారు. ఈ ప్రాజెక్టును పరిశీలించడం అంటే రాష్ట్ర హక్కులను కాలరాయడమే అని అన్నారు. పోలవరం-బనకచర్ల ప్రాజెక్టును తిరస్కరించాలని కేంద్రానికి స్పష్టంగా చెప్పామని వెల్లడించారు.

# ఢిల్లీ పర్యటనలో బిజీగా మంత్రి లోకేశ్

**న్యూఢిల్లీ, జూన్ 18 (నినాదం) :** ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్‌తో ఏపీ మంత్రి నారా లోకేశ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. 'రాయలసీమలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు అక్కడి ప్రజల చిరకాల కోరికని అన్నారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు సహకరించండి. న్యాయపరమైన అవసరాల కోసం రాయలసీమ ప్రజలు ఏపీ రాజధానికి రావడానికి 500 కి.మీ పైగా ప్రయాణించాల్సి ఉంటుంది. యువగళం పాదయాత్ర సందర్భంగా సీమ ప్రజలు, న్యాయవాదులు హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని విన్నవించారు. వారి ఆకాంక్షలకు అనుగుణంగా త్వరితగతిన బెంచ్ ఏర్పాటుకు సహకరించాలి. రాష్ట్రంలోని కోర్టుల్లో జ్యుడిషియరీ ఇన్‌ఫ్రాస్టక్చర్ అభివృద్ధికి సహకారం అందించండని కేంద్రమంత్రిని కోరారు. యువగళం పాదయాత్రపై రూపొందించిన పుస్తకాన్ని లోకేశ్ కేంద్రమంత్రికి అందజేశారు. ఇకపోతే కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రి చిరాగ్ పాశ్వాన్‌ను కలిశారు.. పండ్లతోటల అభివృద్ధికి అన్నివిధాల అనుకూలమైన వాతావరణం కలిగిన రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దేందుకు సహకారం అందించాలని చిరాగ్ పాశ్వాన్ కు మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తిచేశారు. కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్ తో మంత్రి లోకేష్ న్యూఢిల్లీలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ? రాయలసీమలో రైతులు మామిడి, అరటి, టమోటా, బత్తాయి, దానిమ్మ, డేట్స్ వంటి పండ్లతోటలను పెద్దఎత్తున సాగు చేస్తున్నారు. అయితే పంట చేతికొచ్చే సమయంలో గిట్టుబాటు ధర లభించక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు.. యువగళం పాదయాత్ర సందర్భంగా వారి కష్టాలను ప్రత్యక్షంగా చూశాను అన్నారు నారా లోకేష్? ఫుడ్



ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు ద్వారా అక్కడి రైతులకు మెరుగైన రేట్లు లభించి ఆదాయం పెరిగే అవకాశం ఉంది. రాయలసీమలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులకు సహకరించాలకు లోకేష్ కోరారు. దీనికి కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్ స్పందిస్తూ? ఏపీలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ అభివృద్ధికి పూర్తిస్థాయి సహకారం అందిస్తాం. తిరుపతి ట్రిపుల్ ఐటీలో ఫుడ్ ప్రాసెసింగ్ ఇంక్యుబేషన్ సెంటర్ ప్రారంభోత్సవానికి నేను ఏపీకి వస్తున్నాను. జులై 11, 12 తేదీల్లో రాయలసీమ పర్యటనకు వస్తున్నా. మీరు కూడా వస్తే క్షేత్ర స్థాయిలో పర్యటించి ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటుకు గల అవకాశాలపై అధ్యయనం చేద్దాం. అన్నదాతలకు మేలు చేసేందుకు ప్రధాని మోడీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కృషిచేస్తుందని చెప్పారు. యువగళం పాదయాత్ర అనుభవాలతో రూపొందించిన యువగళం పుస్తకాన్ని ఈ సందర్భంగా చిరాగ్ పాశ్వాన్ కు మంత్రి నారా లోకేష్ అందించారు.

**హోంమంత్రి అమిత్‌షాతో లోకేశ్ భేటీ**

ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా గడపుతున్నారు ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్.. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు.. 25 నిమిషాలకు పైగా సాగిన ఈ సమావేశంలో రాష్ట్రానికి సంబంధించిన పలు అభివృద్ధి అంశాలతో పాటు.. తాజా రాజకీయ పరిణామాలపై కూడా చర్చించినట్టుగా తెలుస్తోంది.. ఈ సందర్భంగా ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు, కేంద్ర సహకారంతో అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతి, రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను అమిత్‌షాకు వివరించారు నారా లోకేష్.. ఈ నెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా డేను పురస్కరించుకుని.. విశాఖలో ప్రధాని నరేంద్ర మోడీ హాజరయ్యే యోగాంధ్ర కార్యక్రమానికి విస్తృతమైన ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో అమలవుతున్న ప్రాజెక్టుల పురోగతిని వివరిస్తూ కొత్తప్రాజెక్టులకు కేంద్రం సహకారం అందించాలని కోరారు. యువగళం పాదయాత్ర అనుభవాలతో రూపొందించిన యువగళం పుస్తకాన్ని అమిత్ షాకు అందజేశారు. సుదీర్ఘ పాదయాత్రతో ప్రజల్లో చైతన్యాన్ని నింపిన లోకేష్ ను అమిత్ షా ప్రత్యేకంగా అభినందించారు. చంద్రబాబు గారి సుదీర్ఘ పాలన అనుభవం ఆంధ్రప్రదేశ్‌ని అభివృద్ధి బాటలో నడిపిస్తుంది, ఏపీలో డబుల్ ఇంజన్ సర్కారుకు కేంద్ర సహకారం కొనసాగుతుందని అమిత్‌షా భరోసా ఇచ్చారు.. ఇక, అంతకు ముందు, భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్‌తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు నారా లోకేష్.. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభు త్వం ఏడాదిపాలనలో సాధించిన విజయాలు, అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించాను. మరింత వేగవంతమైన అభివృద్ధికి మీ వంతు సహాయ, సహకారాలను అందించాలని కోరాను. దేశంలోనే తొలిసారిగా రాష్ట్రంలో క్వాంటమ్ వ్యాలీని ఏర్పాటు చేస్తున్నామని చెప్పగా, ఉపరాష్ట్రపతి ధన్కర్ గారు స్పందిస్తూ అధునాతన టెక్నాలజీని అందిపుచ్చు కోవడంలో సీఎం చంద్రబాబు ఎప్పుడూ ముందుంటా రని అన్నారు. రాజధాని అమరావతి నిర్మాణ పనుల పురోగతిని వివరించాను. ప్రత్యక్ష రాజకీయాల్లో ప్రవేశానికి గత 40ఏళ్లలో ఎప్పుడూ గెలవని మంగళగిరిని నేను ఎంచుకున్నానని చెప్పగా, తాను కూడా తొలిసారి పరిచయం లేని నియోజకవర్గాన్నే ఎంచుకుని పోరాడానని ధన్కర్ తెలిపారు. ఈ సందర్భంగా యువగళం పుస్తకాన్ని ఉపరాష్ట్రపతికి అందజేశాను అని మంత్రి నారా లోకేష్ ట్వీట్ చేశారు.

## మావోలకు మరో ఎదురుదెబ్బ

**వరంగల్, జూన్ 18 (నినాదం):** ఉత్తరాంధ్రలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లా వెలిశాలకు చెందిన గాజర్ల రవి మృతి చెందాడు. ఈ ఘటనతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని వెలిశాల ఉలిక్కిపడింది. నాడు విప్లవ ఉద్యమానికి ఊతమిచ్చిన వెలిశాల.. నేడు శోకసంద్రంలో మునిగింది. ఇదే గ్రామానికి చెందిన మావోయిస్ట్ పార్టీ అగ్రనేత గాజర్ల రవి అలియాస్ ఉదయ్, మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ లో మృతిచెందారు. గాజర్ల రవి మృతి చెందడంతో కుటుంబసభ్యులు, బంధు మిత్రులు శోకసంద్రంలో మునిగారు. నాలుగు దశాబ్దాల క్రితం పీపుల్స్ వార్ ఉద్యమంలోకి వెళ్లిన గాజర్ల రవి అంచెలంచెలుగా ఎదిగారు. దళ సభ్యుడి స్థాయి నుంచి కేంద్ర కమిటీ స్థాయికి ఎదిగారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వంతో మావోయిస్టులు జరిపిన శాంతి చర్చల్లో ప్రతినిధిగా ఉన్నారు. గాజర్ల రవిపై 25 లక్షల రివార్డు ఉంది. పెత్తందార్ల వ్యవస్థకు వ్యతిరేకంగా తాడిత, పీడిత, బలహీన వర్గాల కోసం పోరుబాట ఎంచుకున్న వారిలో వెలిశాలలోని గాజర్ల కుటుంబం ఒకటి. కుటుంబంలోని అందరు కూడా అప్పటి పీపుల్స్ వార్ ఉద్యమం వైపు అడుగులు వేశారు. గాజర్ల కుటుంబంలోని నలుగురు సోదరుల్లో ముగ్గురు అజ్ఞాతంలోకి వెళ్లారు. పెద్దవాడైన సమ్మయ్య సింగరేణిలో పనిచేసి పదవీ విరమణ చేసి హన్మకొండలో స్థిరపడ్డారు. ఆయనపై కూడా మావోయిస్ట్ సానుభూతిపరుడిగా ముద్రవేయడంతో అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారు. మిగతా ముగ్గురు అప్పటి పీపుల్స్ వార్ ఉద్యమంలో చేరి అజ్ఞాతంలోకి వెళ్ళారు. వీరిలో గాజర్ల సారయ్య అలియాస్ ఆజాద్.. 35 ఏళ్లకు పైగా మావోయిస్ట్ పార్టీలో పనిచేసి బుధవారం జరిగిన ఎన్ కౌంటర్ లో మృతి చెందారు. మరో సోదరుడు గాజర్ల అశోక్ అలియాస్ ఐతు కూడా అజ్ఞాతంలోనే ఉండి అనారోగ్య కారణాలతో జనజీవన స్రవంతిలో కలిశారు. పోరుబాట వీడి కొంతకాలం పాటు మీడియాలో చేరారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరి పనిచేస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో పరకాల నియోజకవర్గం నుంచి టికెట్ కోసం ప్రయత్నించారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. అజ్ఞాతంలోనే ఉన్న మరొకరే గాజర్ల రవి అలియాస్ గణేశ్ అలియాస్ ఉదయ్. నాలుగు దశాబ్దాల్లో అంచెలంచెలుగా కేంద్ర కమిటీ స్థాయికి ఎదిగారు. గాజర్ల రవి అలియాస్ గణేశ్ అలియాస్ ఉదయ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2004 అక్టోబర్‌లో జరిపిన శాంతి చర్చల్లో మావోయిస్టు పార్టీ తరపున ప్రతినిధిగా గాజర్ల రవి అలియాస్ గణేశ్ ఉన్నారు. ఉత్తర తెలంగాణ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి హోదాలో శాంతి చర్చల్లో పాల్గొన్నారు. శాంతి చర్చల ఎజెండాను తయారు చేయడంలో కామ్రేడ్ గాజర్ల రవి కీలక పాత్ర పోషించారు. ఎన్కౌంటర్ లో మృతిచెందిన గాజర్ల రవి అలియాస్ గణేశ్ పై 25 లక్షల రివార్డ్ ఉన్నది. పార్టీలో వివిధ హోదాల్లో పనిచేస్తూ కేంద్ర కమిటీ స్థాయికి ఎదిగారు.

## పశ్చిమాసియాలో యుద్ధమేఘాలు

### విద్యార్థుల తరలింపునకు చర్యలు ఆపరేషన్ సింధు పేరుతో కార్యక్రమం

**న్యూఢిల్లీ, జూన్ 18 (నినాదం) :** ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య యుద్ధం తీవ్రతరమవుతుండటంతో ఇరాన్‌లో చిక్కుకుపోయిన భారతీయుల్ని తరలించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ఆపరేషన్ ప్రారంభించింది. దీనికి 'ఆపరేషన్ సింధు' అని నామకరణం చేసినట్లు కేంద్ర విదేశాంగ శాఖ వెల్లడించింది. టెహ్రాన్‌పై ఇజ్రాయెల్ బాంబుల వర్షం కురిపిస్తున్న వేళ.. ఉత్తర ఇరాన్ నుంచి జూన్ 17న ఆర్మేనియాకు చేరుకున్న 110 మంది విద్యార్థులను భారత్‌కు తరలించేందుకు ఏర్పాట్లు చేసింది. వీరంతా ఆర్మేనియా రాజధాని యెరవాన్ నుంచి ప్రత్యేక విమానంలో భారత్‌కు బయల్దేరారు. జూన్ 19న తెల్లవారు జామున న్యూఢిల్లీకి చేరుకోనున్నారు. విదేశాల్లో ఉన్న తన పౌరుల భద్రతకు భారత్ అత్యధిక ప్రాధాన్యం ఇస్తుందని కేంద్ర విదేశాంగ శాఖ అధికారి ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ తెలిపారు. ఇజ్రాయెల్ దాడులతో టెహ్రాన్ నగరం దద్దరిల్లుతోంది. ఈ నేపథ్యంలో అక్కడి భారత ఎంబసీ ఇప్పటికే ప్రత్యేక అడ్వైజరీని జారీ చేసింది. తక్షణమే ఆ నగరాన్ని వీడాలని కోరింది. టెహ్రాన్ వెలుపల సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోవాలని భారతీయులకు సూచించింది. ఇప్పటివరకు భారత ఎంబసీని సంప్రదించని భారతీయులు వెంటనే దౌత్యాధికారులతో కాంటాక్ట్ అవ్వాలని కోరిన విషయం తెలిసిందే. ఇరాన్-ఇజ్రాయెల్ పరస్పర దాడుల నేపథ్యంలో ఆ రెండు దేశాలు, చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉంటున్న తెలంగాణవాసులకు సాయం అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ప్రత్యేక హెల్ప్‌లైన్ ప్రారంభించింది. ఇప్పటివరకూ రాష్ట్ర వాసులు ఎవరూ ప్రభావితం అయినట్లు సమాచారం లేకపోయినా భవిష్యత్తు అవసరాల దృష్ట్యా ముందుజాగ్రత్తగా ఈ హెల్ప్‌లైన్ ఏర్పాటు చేసింది. ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం కారణంగా తాము ఉంటున్న దేశాల్లో గానీ, ప్రయాణాల్లో గానీ ఇబ్బంది పడుతున్న తెలంగాణ వాసులు కింద పేర్కొన్న నంబర్లను సంప్రదించవచ్చని తెలంగాణభవన్ రెసిడెంట్ కమిషనర్ కార్యాలయం వెల్లడించింది. వందన- రెసిడెంట్ కమిషనర్ పీఎస్- 91 9871999044, జి.రక్షిత్‌నాయక్, లైజన్ ఆఫీసర్- 91 9643723157, జావేద్ హుస్సేన్, లైజన్ ఆఫీసర్- 91 9910014749, సీహెచ్ చక్రవర్తి, పౌరసంబంధాల అధికారి- ?91 9949351270.

## ఏపీలో అభివృద్ధి, సంక్షేమం పక్కకుపోయింది

**పల్నాడు, జూన్ 18 (నినాదం) :** ఏపీలో అభివృద్ధి, సంక్షేమం పక్కకుపోయి.. రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతుందని వైకాపా అధినేత జగన్ విమర్శించారు. అందుకు నిదర్శనం నాగమల్లేశ్వరావు ఘటనే అన్నారు. రెంటపాళ్ల నా పర్యటన అందుకు కారణం అన్నారు జగన్. జిల్లా పర్యటనలో రెంటపాళ్ళ వెళ్లిన వైసీపీ అధినేత వైఎస్ జగన్న.. ఆత్మహత్య చేసుకున్న వైసీపీ నేత నాగమల్లేశ్వరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు.. పోలీసుల వేధింపులతో ఆత్మహత్య చేసుకున్న వైసీపీ నేత నాగమల్లేశ్వరావు విగ్రహాన్ని ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.. ఇక, నాగమల్లేశ్వర రావు ఆత్మహత్యపై వివరిస్తూ.. రెంటపాళ్లలో నాగమల్లేశ్వరావు వైసీపీ నాయకుడు.. గ్రామ ఉప సర్పంచ్.. పోలింగ్ రోజునుంచి రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేశారు. వారికి అనుకూలంగా వున్నవారికి పోస్టింగ్ ఇప్పించుకున్నారు. 2024 జూన్‌లో కౌంటింగ్ రోజున తప్పుడు ఆరోపణలు చేసి నాగమల్లేశ్వరావు ను స్టేషన్ కు తీసుకెళ్ళారు.. ఫలితాలు వచ్చాక నాగమల్లేశ్వరావును ఊర్లోకి రావడానికి వీల్లేదని సీఐ రాజేష్ చెప్పారు. కాల్చి చంపుతామని బెదిరించారు.. జూన్ 5 వరకూ స్టేషన్‌లో ఉంచి అవమానించారు, బెదిరించారని ఆవేద న వ్యక్తం చేశారు. నాగమల్లేశ్వరావు గుంటూరులో ఉన్న సోదరుడు ఇంటికి వెళ్లాడు. అక్కడనుంచి తండ్రి వెంకటేశ్వర్లుకు ఫోన్ చేశాడు.. తనను పోలీసులు ఏ విధంగా వేధించింది చెప్పారని వెల్లడించారు వైఎస్ జగన్.. తన కొడుకును కాపాడుకునేందుకు కొడుకును ఆసుపత్రిలో చేర్పించారు.. నాగమల్లేశ్వరావుకు భార్య, కూతురు ఉంది. ఇప్పుడు వారికి ఏం సమాధానం చెబుతారు చంద్రబాబు అంటూ సీఎంను నిలదీశారు.. కులప్రస్తావన తీసుకొచ్చి ఒకమనిషి చావుకునకారణమయ్యారు.. ఏడాదిగా కుటుంబం విషాదంలో ఉంది.. నాగమల్లేశ్వరావు ఇంటిపై రాళ్లతో దాడి చేసిన వారిపై ఏం చర్యలు తీసుకున్నారు? నాగమల్లేశ్వరావు తండ్రి వెంకటేశ్వర్లు ఫిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోలేదని ఆరోపించారు. పెదనెమలిపురికి చెందిన లక్ష్మీనారాయణ ప్రాణాలకోసం ఆసుపత్రిలో కొట్టుమిట్టాడు తున్నాడు. సీఐ, ఎస్సై లక్ష్మీనారాయణను స్టేషన్‌కు పిలిచి వేధించారని మండిపడ్డారు జగన్.. రెండు నెలల తర్వాత డీఎస్పీ పిలిపించారు.. మీరు చట్టం కాపాడడానికి ఉన్నారా? లేదా? అని నిదీశారు. కమ్మ పుటుక పుట్టావా అని అవమానించారు. దీంతో, లక్ష్మీనారాయణ పురుగుమందుతాగి సూసైడ్ వీడియో తీసుకున్నారు.. తన చావుకు ఎవరు కారణమో అంతా చెప్పేశాడు.. నాగమల్లేశ్వరావు విషయంలో, లక్ష్మీనారాయణ విషయంలో చంద్రబాబు ఏం సమాధానం చెబుతారు? కమ్మవారు మా పార్టీలో ఉండకూడదా? అని ప్రశ్నించారు.. వ్యతిరేకంగా మాట్లాడితే వెంటాడి వేధించి చివరకుబప్రాణాలు తీసుకునేలా చెస్తారు. ఏం పాపం చేశారని వారి ప్రాణాలు బలితీసుకున్నారు చంద్రబాబు అంటూ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.



## 17 మంది ఖైదీలకు విముక్తి

**అమరావతి, జూన్ 18 (నినాదం) :** రాష్ట్ర వ్యాప్తంగా పలు జైళ్లలో యావజ్జీవ కారాగార శిక్ష అనుభవిస్తోన్న 17 మంది సత్ప్రవర్తన కలిగిన ఖైదీలను విడుదల చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం.. జైళ్లశాఖ ఎంపిక చేసిన 17 మంది సత్ప్రవర్తన కలిగిన ఖైదీల జాబితా రూపొందించగా దాన్ని హోంశాఖ పరిశీలన అనంతరం మంత్రివర్గం ఆమోదం తెలిపింది. 2025 ఫిబ్రవరి 1 వరకు నిర్ణీత కాలంలో శిక్ష అనుభవిస్తోన్న ఖైదీలను విడుదల చేయాలని నిర్ణయించారు. జీవిత ఖైదీల మిగిలిన శిక్షను షరతులకు లోబడి రద్దు చేస్తున్నట్లు ప్రభుత్వం ఆదేశాల్లో తెలిపింది. ఖైదీల ముందస్తు విడుదలకు రూ.50 వేల వ్యక్తిగత బాండ్ సమర్పించాలని షరతు విధించింది. విడుదలైన తర్వాత ఖైదీలు శిక్ష పూర్తయ్యే వరకు పోలీస్ స్టేషన్‌లో హాజరు కావాలని ఆదేశాల్లో స్పష్టం చేసింది. 3 నెలలకు ఒకసారి ప్రొబేషన్ అధికారి ముందు హాజరు కావాలని నిర్దేశిరచింది. విడుదలైన ఖైదీలు ఏదైనా నేరానికి పాల్పడితే తిరిగి అరెస్టు చేయాలని ప్రభుత్వం ఆదేశాల్లో స్పష్టం చేసింది.

## సాగునీటి ప్రాజెక్టులపై ఉద్దేశ్యపూర్వక నిర్లక్ష్యం

**హైదరాబాద్, జూన్ 18 (నినాదం) :** బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. త్వరలో పార్టీ ముఖ్య నేతలతో కేసీఆర్ సమావేశం కానున్నారు. ఇక రైతుల పక్షాన మరో పోరాటానికి సిద్ధమవుతున్నారు. తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టులపై కాంగ్రెస్ వైఖరికి వ్యతిరేకంగా సమావేశం ఏర్పాటు చేయనున్నారు. తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులపై కాంగ్రెస్ చూపిస్తున్న ఉద్దేశపూర్వక నిర్లక్ష్యంపై తెలంగాణ రైతాంగం తరపున పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ రెడీ అయింది. సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణం, నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యంపై చర్చించేందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సారథ్యంలో త్వరలోనే కీలక సమావేశాన్ని ఏర్పాటు చేయబోతున్నది. బీఆర్ఎస్ ముఖ్య నాయకులు హాజరయ్యే ఈ ఉన్నత స్థాయి సమావేశంలో సాగునీటి ప్రాజెక్టుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అలసత్వం, రైతు వ్యతిరేక వైఖరిపై ప్రధానంగా చర్చిస్తారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం పైన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మౌనం వహించడంపైన చర్చించనున్నారు. బీఆర్ఎస్ హయాంలో 90 శాతం పూర్తి అయిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పక్కనబెట్టడంతో పాటు 2 పిల్లర్లు కుంగాయన్న సాకుతో మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టును ఎండబెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలను నాయకులకు కేసీఆర్ వివరిస్తారు. కాంగ్రెస్ ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యంతో కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలో రైతులకు సాగునీరు అందకుండా పోతున్నది. ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తికాకుండా ప్రభుత్వం చూపుతున్న అలసత్వం వలన తెలంగాణకు తీరని నష్టం కలుగుతుందని, ఈ అంశంలో ఉద్యమ కార్యాచరణకు బీఆర్ఎస్ ప్రణాళికలు సిద్ధం చేయనుంది. ఏడాదిన్నర కాలంగా తెలంగాణ రైతులను నిండా ముంచుతున్న కాంగ్రెస్ ద్రోహాన్ని ఈ కీలక సమావేశంలో సమగ్రంగా చర్చించనున్నారు.

## జగన్ పర్యటనలో.. మాజీ మంత్రి అంబటి హల్‌చల్

**పల్నాడు, జూన్ 18 (నినాదం) :** మాజీ సీఎం జగన్ పల్నాడు పర్యటనలో.. మాజీ మంత్రి అంబటి రాంబాబు రెచ్చిపోయారు. రోడ్డుపై అడ్డంగా ఉన్న బారికేడ్‌లను విసిరిపడేశారు. అంతేకాకుం డా, అడ్డుకోబోయిన పోలీసులపై కూడా దౌర్జన్యంగా ప్రవర్తించారు. దీంతో డీఎస్పీ నాగేశ్వరరావు ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తే తాట తీస్తామని హెచ్చరించారు. పిచ్చి వేశాలు వేస్తే అరెస్ట్ చేస్తామన్నారు. బారికేడ్‌లు తొలగింపుపై మండిపడిన డీఎస్పీ అంబటిపై చర్యలు తీసుకుంటామన్నారు. వైసీపీ అధినేత జగన్ పల్నాడు పర్యటనలో ఆందోళనకర పరిస్థితులు కనిపించాయి. సత్తెన్నపల్లి పట్నంలో ఓ సీఐపై వైసీపీ మూకలు దౌర్జన్యం చేశారు. అంతేకాకుండా, ఆర్టీసీ బస్సుపై దాడి చేశారు. పల్నాడు, గుంటూరు జిల్లా సరిహద్దులో పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్ల వద్ద మాజీ మంత్రి అంబటి హల్‌చల్ చేశారు. బారికేడ్లను ఎత్తివేసి వీరంగం సృష్టించారు. నిబంధనలకు విరుద్ధంగా అంబటి ర్యాలీ చేయగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో రెచ్చిపోయిన అంబటి బారికేడ్లను రోడ్డుపై నుంచి తోసిపడేశారు. మాజీ మంత్రి, అతని సోదరుడు మురళి కలిసి రోడ్డుపై అడ్డంగా పెట్టి ఉన్న బారికేడ్‌లు విసిరిపడేశారు. వీరిని అడ్డుకోబోయిన పోలీసులపై అంబటి రాంబాబు దౌర్జన్యంగా ప్రవర్తించారు. పోలీసులతో వాగ్వాదానికి దిగారు. అంతేకాకుండా ఏకంగా పోలీసులకే అంబటి సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. ఆపై అంబటి సోదరులు బారికేడ్‌లు తొలగించి వైసీపీ కార్యకర్తలను ముందుకు పంపించారు. కాగా.. జగన్ రెడ్డి పల్నాడు పర్యటన మొత్తం అరాచకాలు, దౌర్జన్యాలతో ముందుకు



సాగుతోంది. సత్తెన్నపల్లి పట్నంలో ఓ సీఐపై వైసీపీ మూకలు దౌర్జన్యం చేసి అతడిని నెట్టివేయగా.. మరోవైపు ఆర్టీసీ బస్సుపై జెండా కర్రలతో దాడి చేశారు. పల్నాడు, గుంటూరు జిల్లా సరిహద్దులో పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్ల వద్ద మాజీ మంత్రి హల్‌చల్ చేశారు. బారికేడ్లను తోసివేసి.. ఆంక్షలు విధించిన పోలీసులపై దౌర్జన్యం చేస్తూ వైసీపీ కేడర్‌ను సత్తెనపల్లి వైపు వెళ్లేలా వీరంగం సృష్టించారు. నిబంధనలకు విరుద్ధంగా అంబటి భారీ ర్యాలీగా రావడంతో పోలీసులు అడ్డుకున్నారు. దీంతో రెచ్చిపోయిన అంబటి.. పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లను రోడ్డుపై నుంచి తోసిపడేశారు. జగన్ పల్నాడులోకి ప్రవేశించాక.. ఆయనతో పాటు వచ్చిన కార్యకర్తలు, కేడర్ వాహనాలను పల్నాడు వద్ద బార్డర్‌లో బారికేడ్లు పెట్టి నిలిపివేశారు. అదే రోడ్డులో వస్తున్న అంబటి రాంబాబు, అతని సోదరుడు అంబటి మురళి.. పోలీసులతో వాగ్వాదానికి దిగారు. వారిద్దరినీ పంపిస్తామని పోలీసులు చెప్పినప్పటికీ బారికేడ్లను స్థానిక నేతలతో కలిసి సోదరులు ఇద్దరు బారికేడ్లను లాగిపడేస్తూ పోలీసులతో దురుసుగా ప్రవర్తించారు. నర్సరావుపేట డీఎస్పీ నాగేశ్వరరావుకు పోలీసుల అంతు తేలుస్తాం అంటూ వార్నింగ్ ఇచ్చారు. కొద్ది రోజుల క్రితం వైసీపీ చేపట్టిన వెన్నుపోటు దినోత్సవంలో కూడా పట్టాభిపురం సీఐపై కూడా అంబటి రాంబాబు ఇదే విధంగా దురుసుగా ప్రవర్తించిన విషయం తెలిసిందే. పోలీసుల పట్ల అంబటి రాంబాబు ప్రవర్తిస్తున్న తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**IN THE COURT OF THE HON'BLE 1ST ASST. SENIOR CIVIL JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT. AT: NEREDMET**

O.S. No.304 of 2025

**Between:**
Surendra Tipparaju & another ...**Plaintiffs**
**And**
The Tahsildar & another ...**Defendants**

**NOTICE**

To,
All Concerned

You are hereby informed that the plaintiffs by names 1) Surendra Tipparaju S/o. T Seshagiri Rao, aged about 55 yrs,Occ: Private, R/o. H. No.1-54/73/48, Neelima Cheguri Enclave, Manjeera Pipe Line Road, Madinaguda, Trimulgherry, Hyderabad and 2) P. Shailaja W/o. P. Pradeep Kumar, aged about 49 yrs, Occ: Housewife, R/o. H.No.15-1/130, Street No. 4, Dammaiguda, sai Srinivasa Nagar, Nagaram, Keesara Mandal, Ranga Reddy District., filed suit for declaration of legal heirs of Late Sri Tipparaju seshagiri Rao against All concerned in respect of House bearing No. 1-17-108/136 on Plot No. 136 forming part of Sy. No.465, admeasuring 358 Sq. yards of 300 Sq. meters situated at Kapra Village and Grampanchayat, Medchal Taluq, Ranga Reddy District (Now kapra Mandal, Medchal Malkajgiri District) and bounded by North: Plot No. 135, South: Plot No 136A, East: Plot No.138 and West: 6 M wide Road before above Hon'ble 1st Addl. Senior Civil Judge, Medchal Malkajgiri District at Neredmet, The said suit stands posted to 26 -06 -2025 for appearance of concerned. The concer ned are hereby summoned to appear before the Hon' ble Addl. Senior Civil Judge Court, at: Kushaiguda on 26-06-2025 at 10-30 A.M., otherwise the case will be decided in your absence.

**// By the Order of the Court//**
**R.Vijaya Bhaskar**, Advocate
# 1-8-161/7, Prenderghast Road,
Paradise, Sec-Bad. Cell: 98498 41623

**IN THE COURT OF THE I ADDL SENIOR CIVIL JUDGE CUM I ADDL CHIEF JUDICIAL MAGISTRATE R.R. DISTRICT AT: L.B.NAGAR**

O.S. No: 145 OF 2025

**Between:**
Nutulapati Ravisahankar S/o late N.Ramakrishna Rao aged 56 yrs Occ: service R/o 12-13-784 G/F street No1, Kimteecolony, Tarnaka, Sec'bad
Smt. N. Rajamani W/o late N. Ramakrishna Rao aged 82yrs Occ: service R/o 12-13-784 G/F street No1, Kimtee colony, Tarnaka, Sec'bad
....**Plaintiffs**

**AND**
1. The MRO/Thasildar, Sec'bad Mandal, Sec'bad District,
2. All Concerned
.....**Defendants**

To
ALL Concerned
Please take notice that the above OS filed by the Plaintiff against you, for suit for Declaration of legal heirs & stands posted to 9-07-2025 @ 10.30 A.M. for your appearance. If you fail to attend and appear before the Court on above mentioned day and at that time either in person or through an Advocate/Pleader duly instructed, the matter will be heard and decided Exparte

**(BY ORDER OF THE COURT)**
**M/s TSV CHAKRAVARTHY**
**SAIBABA PAMPANA**
ADVOCATES
Flat No 301, MIG II 738, KPHB Colony, KUKATPALLY
HYDERABAD-85

# మానేరుపై బ్రిడ్జి నా చిరకాల స్వప్నం

- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు
- నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన
- రూపు మారనున్న పేట గ్రామం
- పెద్దపల్లి, కరీంనగర్‌ల మధ్య తగ్గనున్న దూరం





**జమ్మికుంట, జూన్ 18 (నినాదం):** మానేరుపై బ్రిడ్జి నిర్మాణం తన చిరకాల స్వప్నం అని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం రూపు నారాయణపేట విలాసాగర్ గ్రామాల మధ్య మానేరు పై నిర్మించనున్న నూతన హై లెవెల్ వంతెనకు బుధవారం ఆయన శంకుస్థాపన చేసారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను ఎమ్మెల్యే పదవి చేపట్టిన నాటి నుండి రూపు నారాయణపేట విలాసాగర్ గ్రామాల మధ్య హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేయాలని ఎన్నో కలలు కన్నానన్నారు. నేటికి ఆ కల నెరవేరనుందన్నారు.ఎమ్మెల్యేగా గెలుపు కన్నా ఇదేనాకు సంతోషాన్నిస్తుందన్నారు. పెద్దపల్లి కరీంనగర్ జిల్లాకు ఈ బ్రిడ్జి వారధి అవుతుందన్నారు. రూ 80 కోట్ల నిధులతో జరిగే ఈ బ్రిడ్జి నిర్మాణంతోపాటు అప్రోచ్ రోడ్ల ను సైతం వేగవంతంగా పూర్తి చేసి, రెండేళ్ల లోపే అందుబాటులోకి తెచ్చే విధంగా చూడాలని ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను కోరారు. రెండు జిల్లాల ప్రజలకు ప్రయాణ దూరం సైతం తగ్గుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కు తమ ధాన్యాన్ని అమ్ముకోవడానికి స్థానిక రైతులు వెళ్లాలంటే చాలా దూరం ప్రయాణం చేయాల్సి వచ్చేదని, ఇకపై కేవలం 15 నిమిషాలలోనే వెళ్లగలుగుతారన్నారు. ఇది రైతులకు, ప్రయాణికులకు ఎంతగానో ఉపయోగ పడుతుందని తెలిపారు. ఈ క్రమంలో రూపు నారాయణపేట గ్రామస్తుల సహకారం మరువలేనిదని పెద్దపల్లి నియోజకవర్గంలో తనను ఆదరిస్తున్న కార్యకర్తలకు అభిమానులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని ఎమ్మెల్యే అన్నారు. తమ ఆశీర్వాదం తో ఇంత దూరం వచ్చానని అవే ఆశీస్సులు ఇకపైనా ఉండాలని కోరారు. అనంతరం అతి చిన్న వయసులోనే విలాసాగర్ గ్రామ సర్పంచ్ గా తన రాజకీయ ప్రస్థానాన్ని మొదలెట్టి అనతి కాలంలోనే ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ బాధ్యతలు స్వీకరిస్తున్న రమేష్ మదిరాజ్ చేస్తున్న అభివృద్ధి పనులు అభినందనీయమని కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగిలి రమేష్ ను ఉద్దేశించి అన్నారు.

## పుట్టిపెరిగిన ఊరి రుణంతీర్చుకున్న నేత : కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగిలి రమేష్



అటుపై కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగిలి రమేష్ మాట్లాడుతూ, ఒక జడ్పీటీసీ స్థాయి నుండి ఎమ్మెల్యేగా గెలిచి తాను పుట్టి పెరిగిన గ్రామంలో మానేరుపై సుమారు 100కోట్లతో బ్రిడ్జి నిర్మాణాన్ని చేపడుతున్న ఎమ్మెల్యేకు తాను కృతజ్ఞతలు తెలుపుతున్నాన్నారు. తామంతా ఆయన మార్గంలోనే నడిచి ఈ స్థాయికి వచ్చామని జనం మెచ్చిన నేతగా మంచి గుర్తింపు పొందిన ఎమ్మెల్యే విజయ్ అన్న రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని కాంక్షించారు. ఈ బ్రిడ్జికోసం ఆయన చేసిన కృషి హుజురాబాద్ నియోజకవర్గం లోనూ తన పేరు చిరస్థాయిగా నిలుపుతుందని కొనియాడారు. కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్, ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులు, స్థానిక నేతలు, మాజీ సర్పంచులు, జడ్పీటీసీలతో పాటు విలాసాగర్ గ్రామానికి చెందిన మాజీ ప్రజాప్రతినిధులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం సర్వేయర్ల పాత్ర కీలకం

- శిక్షణా తరగతులను ప్రారంభించిన మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి




**మేడ్చల్ మల్కాజ్‌గిరి,జూన్18,(నినాదం న్యూస్):** భూ భారతిలో సర్వేయర్ల పాత్ర ఎంతో కీలకమని జిల్లా లైసెన్స్ సర్వేయర్లకు జరుగుతున్న శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు. భూములకు సంబందించిన సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూ భారతి చట్టం తీసుకవచ్చిందని, ఈ ప్రక్రియలో లైసెన్స్ సర్వేయర్లు కీలక పాత్రవహిస్తారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. జిల్లాలోని శామీర్ పేట మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో లైసెన్స్ సర్వేయర్ల శిక్షణా తరగతులకు వారు ముఖ్యఅతిదిగా పాల్గొన్నారు. లైసెన్స్ సర్వేయర్ల కు భూమి హద్దులు, రెవెన్యూ చట్టాలు, హక్కులు, తదితర అంశాలపై అనుభవం కలిగిన నిపుణులైన వారిచే శిక్షణా కార్యక్రమాలు ఇప్పించడం జరుగుతుందన్నదని సైసెన్స్ సర్వేయర్లు భూ భారతి చట్టాలపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లైసెన్స్ సర్వేయర్లకు సూచించారు. ఈ శిక్షణ తరగతలు 45 రోజులు పాటు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సర్వేయర్లు లు శ్రద్దగా విని, శిక్షణను సద్వినియోగం పర్చుకోవాలని సూచించారు. ఈ శిక్షణ తరగతులలో నైపుణ్యాన్ని పెంపొందించుకొని భూ భారతి చట్టం అమలులో మీ సేవలను అందించాలన్నారు. చట్టం అమలులో మీ సేవల ద్వారా ప్రజల, రైతుల సమస్యలను తొలగించడంలో ముందుండి అంకితభావంతో పని చేయాలన్నారు. మీరు చేసే పనులతో ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని అదనపు కలెక్టరు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ యాదగిరి రెడ్డి, డిఐఓ బలరాం, సైసెన్స్ సర్వయర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటాం : జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, సామాజిక ఆర్థిక రాజకీయ రంగాల్లో వారిని ఉన్నతంగా నిలబెట్టడం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య తాము వారధిగా ఉంటూ ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులతో పాటు సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని జగదీశ్వర్ గౌడ్ అన్నారు. బుధవారం హఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ బస్తీ, గేజిటెడ్ ఆఫీసర్స్ కాలనీ, హేమ దుర్గ టవర్స్, జనప్రియ అపార్ట్మెంట్స్, డాల్ఫిన్ టవర్స్ నందు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి. జగదీశ్వర్ గౌడ్ ఏఈ ప్రతాప్, హెచ్ఎండబ్ల్యు ఎస్ఎస్బి మేనేజర్ హరి ఇతర అధికారులు, స్థానిక కార్పొరేటర్ పూజిత గౌడ్ తో కలిసి బస్తీలో పర్యటించారు. ఈ సందర్భంగా బస్తీలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బస్తీలో నూతనంగా చేపటాల్సిన అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ముందుకు సాగుతోందని, తన దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలింగ్ యాదగిరి గౌడ్, కనకమామిడి నరేంద్ర గౌడ్, సుదర్శన్, సంజు సాగర్, ముజీబ్, కామోజీ, లాలూ పటేల్, హమీద్, కాసిం, కృష్ణ, పాషా, మల్లేష్, సంతోష్, విల్సన్, శివప్ప తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవం

- పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా వైద్య అధికారులు



**మేడ్చల్ మల్కాజిగిరి, జూన్18,(నినాదం న్యూస్):** జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఉమా గౌరి జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయం, అంతాయపల్లి ఇంటిగ్రేటెడ్ కార్యాలయ సముదాయంలో, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి గారితో కలిసి 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ పోస్టర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డాక్టర్ ఉమా గౌరి జూన్ 21, 2025న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా అన్ని ఆరోగ్య కేంద్రాలలో విస్తృతంగా నిర్వహించాలని, యోగా యొక్క ప్రయోజనాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సంబంధిత వైద్య అధికారులు సిబ్బందికి పిలుపునిచ్చారు. యీ కార్యక్రమంలో జిల్లా ఆయుష్ కార్యక్రమ పర్యవేక్షకులు డాక్టర్ శ్రీవల్లి ఆయుర్వేద సీనియర్ వైద్య అధికారి డా జంగయ్య ఆయుర్వేద వైద్య అధికారి డా శ్రీదేవి, ఆయుర్వేద ఫార్మసిస్ట్ భిక్షపతి, డేటా ఎంట్రీ ఆపరేటర్ స్వాతి పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాల డొల్లతనం ప్రజలకు వివరించాలి

- నమ్మకద్రోహులకు పార్టీలో స్థానం లేదు
- స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలి
- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి కార్యకర్తలకు దిశా నిర్దేశం



**వనపర్తి ప్రతినిధి, జూన్ 18 (నినాదం న్యూస్) :** ప్రభుత్వ పథకాల డొల్లతనం ప్రజలకు వివరించాలని, నమ్మకద్రోహులకు పార్టీలకు స్థానం లేదని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని తన నివాసంలో పెబ్బేరు, శ్రీరంగాపూర్ మండల ముఖ్య నాయకులకు కార్యకర్తలకు స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని ఆయన దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత విధానాల పట్ల అప్రమత్తంగా ఉండి ప్రజలకు వివరించాలని శ్రేణులను ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వ్యవహరించాల్సిన వ్యూహాత్మక విధానాలను వివరించారు. గ్రామ, గ్రామ నాయకులను పలకరిస్తూ ప్రస్తుత పరిస్థితులు అడిగి తెలుసుకొని అనుసరించాల్సిన వ్యూహాలను వివరించారు. గ్రామాల నాయకులు, కార్యకర్తలను ఎన్నికల కోసం కార్యోన్ముఖులను చేయాలని ఆదేశించారు. ఐకమత్యంగా ఉండి పార్టీ విజయానికి కృషిచేయాలని అన్నారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, మండల అధ్యక్షులు వనం రాములు, వెంకటస్వామి, కర్రెస్వామి, రంగాపురం కృష్ణారెడ్డి, పెద్దింటి వెంకటేష్, దిలీప్ రెడ్డి, జగన్నాథం నాయుడు, పృథ్వీనాథ్, ఎం.రాజశేఖర్, మాధవ్ రెడ్డి, సత్యారెడ్డి, ఎల్లారెడ్డి, యాపర్ల ఆనంద్, వడ్డే ఈశ్వర్, గోవిందు నాయుడు, వడ్డే రమేష్, పరమేశ్ నాయి, చిట్యాల రాము, మాజీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు

బ్యాంక్ ఆఫ్ ఇండియా Bank of India BOI
**అత్తాపూర్ బ్రాంచ్,** 4-8-138/1/ఎ, గ్రౌండ్ ఫ్లోర్, జర్మాంటెన్ హాస్పిటల్ కింద, పిల్లర్ నెం. 150, అత్తాపూర్, హైదరాబాద్, తెలంగాణ-500047. ఫోన్: 040-24001035/1036. ఇ-మెయిల్: attapur.telangana@bankofindia.co.in

**డిమాండ్ నోటీసు**

దిగువ వారికి:

| క్ర. నెం. | రుణగ్రహీతల పేరు & ఖాతా నెం. | సదుపాయ స్వభావం | వాహన వివరములు | మంజూరైన పరిమితి | రావలసిన బకాయిలు | లోన్-కమ్-హైపోథికేషన్ ఒప్పందం తేది | తేదీ నుండి అమలులోకి వచ్చే నిరర్థక ఆస్తి (NPA) |
|---|---|---|---|---|---|---|---|
| 1. | శ్రీమతి స్వప్న రేఖ అరూరి భర్త ఎ. సత్యనారాయణ 12-1-1602, నార్త్ లాలాగూడ, శాంతినగర్, సికింద్రాబాద్, తెలంగాణ-500017, ఫోన్: 7816080210. ఖాతా నెం. 867860510000292 | Vehicla Loan (TL) | MAHINDRA SCORPIO N Z8L AT CAR (DIESEL), CHASIS NO. MA1TJ2YD6R6D60702, REG. NO. TG 10 B 7335 | రూ. 21,58,000/- | రూ. 20,57,531/- | 28.05.2024 | 11.05.2025 |
| 2. | శ్రీ చన్నారం జి సన్నీ వెంకటేష్, ఫ్లాట్ నెం. 308, బ్లాక్ బి, విష్ణు విస్తార, మాధాపూర్, హైదరాబాద్, తెలంగాణ-500081. ఫోన్: 8788386653 ఖాతా నెం. 867860510000291 | Vehicla Loan (TL) | TOYOTA INNOVA HYCROSS HYBRID ZX(7S) CAR (DIESEL), REG. NO. TG07H6093, TG 10 B 7335 CHASSIS NO. MBJABBAA4014494440524, ENGINE NO. M20ANC33400. | రూ. 36,00,000/- | రూ. 39,58,633.23 | 03.05.2024 | 05.03.2025 |

**విషయము:** మీ అభ్యర్థన మేరకు, బ్యాంక్ వారు వివిధ క్రెడిట్ పరిమితిలను మంజూరు చేసినారు. నోటీసు తేది నాటికి రావలసిన బకాయి మొత్తం మరియు బ్యాంకుచే మంజూరు చేయబడిన వివిధ క్రెడిట్ సదుపాయాల వివరాలను మేము క్రింద తెలియజేసినాము.
2. పైన పేర్కొన్న క్రెడిట్ సౌకర్యాలను మీరు బ్యాంకుకు అనుకూలంగా లోన్-కమ్-హైపోథికేషన్ ఒప్పందం (వాహన రుణ ఏకీకృత ఒప్పందం)లో పేర్కొన్న నిబంధనలు మరియు షరతులపై బ్యాంక్ మీకు మంజూరు చేయబడినవి.
3. పైన పేర్కొన్న క్రెడిట్ సదుపాయాలను బ్యాంక్ మంజూరు చేసినందున, మీరు ఈ క్రింది ఆస్తులు/సెక్యూరిటీలను బ్యాంకుకు అనుకూలంగా హైపోథికేషన్ చేశారు, తద్వారా మొత్తం బకాయిలను (వడ్డీ, ఖర్చు, ఛార్జీలు, వ్యయములు మొదలైనవి) బ్యాంకుకు అనుకూలంగా హైపోథికేషన్ ఛార్జీని సృష్టించారు:
4. మీరు పైన పేర్కొన్న క్రెడిట్ సౌకర్యాల క్రింద బ్యాంకుకు చెల్లించాల్సిన బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జారీ చేసిన ఆదేశాలు/ మార్గదర్శకాల ప్రకారం అమలులోకి వచ్చేలా మీ ఖాతాను నిరర్థక ఆస్తి (ఎన్‌పిఎ)గా వర్గీకరించడమైనది.
5. పైన పేర్కొన్న కారణము దృష్ట్యా ఈ నోటీసు తేది నుండి 15 రోజులలోగా (నోటీసు తేదీ వరకు ఒప్పంద బకాయిలు) మరియు నెలవారి వాయిదాలతో సాలుకు 9.15% వంతునవడ్డీతో బ్యాంకుకు మీ పూర్తి బకాయిలను చెల్లించవలసిందిగా మిమ్మల్ని కోరడమైనది. విఫలమైనచో పైన తెలిపిన హైపోథికేటెడ్ ఆస్తులపై మీచే అమలు చేయబడిన తనఖా డీడ్ క్రింద తనఖాదారు యొక్క హక్కులను స్వాధీనము చేసుకొనుట మరియు విక్రయించుట ద్వారా పైన తెలిపిన ఆస్తులపై మీచే అమలు చేయబడిన తనఖా సహిత రుణ ఒప్పందం మరియు ఇతర ఒప్పందములు/ అధికారములను మేము వినియోగించుకొనుచూ మీ భాధ్యత మరియు పరిణామాల పై మేము ముందుకు సాగెదమని గమనించగలరు.
6. పైన పేర్కొన్న అధికారాలను వినియోగించడం ద్వారా వచ్చే మొత్తాలు, మొదటగా మా ద్వారా అయ్యే అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు వ్యయములు మరియు/లేదా వాటికి సంబంధించిన ఏవైనా ఖర్చులను చెల్లించడానికి మరియు ఆ తర్వాత ఈ నోటీసు తేది నుండి వాస్తవంగా వసూలు చేయబడిన తేదీ వరకు ఒప్పంద వడ్డీతో పైన పేర్కొన్న విధంగా బ్యాంక్ బకాయిలను చెల్లించడానికి మరియు బ్యాంకు మొత్తం బకాయిలు (రుణగ్రహీతగా లేదా హామీదారుగా బ్యాంకుకు మీరు చెల్లించవలసిన ఇతర బకాయిలతో సహా) పూర్తిగా వసూలు చేసిన తర్వాత, మీకు చెల్లించబడే డబ్బును వర్తింపజేస్తారు.
7. సెక్యూర్డ్ ఆస్తులపై పేర్కొన్న అధికారాలను వినియోగించుకొనుచూ రాబట్టుకున్న రాబడులు సదరు బకాయిలను వసూలు చేయనిచో, మీ నుండి మరియు మీ ఇతర ఆస్తులపై రుణాల రికవరీ ట్రిబ్యునల్/కోర్టులలో చట్టపరమైన/రికవరీ చర్యలను దాఖలు చేయడం ద్వారా, మీ నుండి చెల్లించవలసిన మిగిలిన మొత్తాన్ని మరియు దానికి సంబంధించిన అన్ని ఖర్చులను తిరిగి పొందేందుకు మేము మా హక్కు కలదు.
8. ఈ విషయంలో మరింత ముందుకు సాగడానికి మరియు మాకు హైపోథికేట్ చేయబడిన సెక్యూరిటీల అమలుకు బ్యాంకు యొక్క ఇతర హక్కులకు భంగం కలిగించకుండా ఈ నోటీసు మీకు ఇవ్వబడిందని దయచేసి గమనించండి.

**తేది: 19.06.2025**
సీనియర్ బ్రాంచ్ మేనేజర్
బ్యాంక్ ఆఫ్ ఇండియా, అత్తాపూర్ బ్రాంచ్

**FEDBANK FINANCIAL SEVICES ITD.**
FEDBANK FINANCIAL SERVICES LIMITED
**నమోదిత కార్యాలయం : యూనిట్ నెం.1101, 11వ అంతస్తు, సిగ్మాస్, ప్లాట్ నెం.71ఎ, పొవై, పాస్‌పోలి, ముంబయి-400087**

**డిమాండ్ నోటీసు** సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం) & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్, 2002 (రూల్స్)లోని నిబంధనల క్రింద

సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద రూల్ 3తో చదువబడు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ చట్టం క్రింద ఫెడ్ బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు డిమాండ్ నోటీసు జారీ చేసి సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా సంబంధిత నోటీసు(లు)లలో తెలిపిన బకాయి మొత్తమును తిరిగి చెల్లించమని క్రింద తెలిపిన రుణగ్రహీత(లు)లను కోరడమైనది. కాని సదరు రుణగ్రహీత(లు) జారీ చేసిన డిమాండ్ నోటీసు(లు)లను ఉద్దేశ్యపూర్వకంగా స్వీకరించనట్లుగా భావించినందున రూల్స్ ప్రకారం జారీ చేసిన నోటీసును అతికించడమైనది. అట్టి డిమాండ్ నోటీసు(లు)ల విషయములను ఈ క్రింద తెలపడమైనది.

| LAN / రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు)/ హామీదారు(లు)/ చిరునామా |
|---|
| రుణ ఖాతా నెం. FEDSRNSTL0480323. 1) మెస్సర్స్ హస్టిల్ హట్ (ది ఫిట్‌నెస్ ఫ్యాక్టరీ (రుణగ్రహీత) ప్రతినిధి దాని యజమాని మిరియాలు అర్జున్, 2) శ్రీ మిరియాలు అర్జున్ తండ్రి మిరియాలు రవీందర్ (సహ-రుణగ్రహీత) 3. శ్రీమతి మిరియాలు జినాన్ భర్త మిరియాలు అర్జున్ (సహ-రుణగ్రహీత/ హామీదారు) సర్వే నెం.9/ఎఎ, 10/ఎఎ, మొదటి అంతస్తు, ప్రైడ్ ఆర్కేడ్, అల్వాల్, అల్వాల్ హై టెన్షన్ రోడ్, హైదరాబాద్-500015 మరియు ఇం.నెం.1-30-358/3, శ్రీనివాస కాలనీ, కనాజిగూడ, లోతుకుంట, తిరుమలగిరి, నల్ల పోచమ్మ ఆలయం దగ్గర, హైదరాబాద్, తెలంగాణ-500015. డిమాండ్ నోటీసు తేది : 29.04.2025, తేది : 29.04.2025 నాటికి రూ.34,62,830.00 (రూపాయలు ముప్పై నాలుగు లక్షల అరవై రెండు వేల ఎనిమిది వందల ముప్పై మాత్రమే) NPA తేది : 04-06-2024. ఆస్తి వివరణ: షెడ్యూల్-ఎ- ఆస్తి వివరణ : (FFSL కు తనఖా పెట్టిన స్థిరాస్తి యొక్క వివరములు) : తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా, నూతనంగా ఏర్పడిన అల్వాల్ మండలం, రంగారెడ్డి జిల్లా, మల్కాజిగిరి మండలం, అల్వాల్ సర్కిల్, జిహెచ్ఎంసి క్రింద అల్వాల్ గ్రామం వద్ద కానాజిగూడ వద్ద సర్వే నంబర్లు 403 & 404 లలో 200.00 చదరపు గజాలు లేదా 167.2 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ప్లాట్ నెం.4 భాగంలో 1300 చదరపు అడుగుల కట్టుబడి ప్రదేశంతో ఆర్‌సిసి రూఫ్ కలిగి గ్రౌండ్ ఫ్లోర్‌లో నెం.1-30-358/1 (పాత ఇంటి నెం.30-79/3/4 భాగము)తో కలిగిన నివాస గృహము యావదాస్తి. సరిహద్దులు : తూర్పు: పొరుగు వారి గృహము, పడమర : ప్లాట్ నెం.4 భాగము, ఉత్తరం: ప్లాట్ నెం.5, దక్షిణం: 25'-0" వెడల్పు రోడ్డు |
| రుణ ఖాతా నెం. FEDSRYOHL0494840 1) శ్రీ కాటిపల్లి కోటేశ్వర్ రావు తండ్రి కాటిపల్లి చిన్న సైదులు (రుణగ్రహీత & తనఖాదారు) 2) శ్రీమతి కాటిపల్లి శారద భర్త కాటిపల్లి కోటేశ్వర్ రావు (సహ రుణగ్రహీత/ హామీదారు) డోర్ నెం.6-288, 299, నల్గొండ రోడ్, న్యూ రాజీవ్ చౌక్, మిర్యాలగూడ, మిర్యాలగూడ జిల్లా, తెలంగాణ- 508207, డిమాండ్ నోటీసు తేది & మొత్తం 29.04.2025. తేది : 29-04-2025 నాటికి రూ. 21,25,230/- (రూపాయలు ఇరవై ఒక్క లక్షల ఇరవై ఐదు వేల రెండు వందల ముప్పై మాత్రమే) NPA తేది : 06-04-2025. ఆస్తి వివరణ: షెడ్యూల్-ఎ- ఆస్తి వివరణ-(FFSL కు తనఖా పెట్టిన స్థిరాస్తి వివరములు) రిజిస్ట్రార్ నల్గొండ మరియు సబ్ రిజిస్ట్రార్ మిర్యాలగూడ అధికార పరిధి క్రింద తెలంగాణ రాష్ట్రం, నల్గొండ జిల్లా, మిర్యాలగూడ మండలపరిష్యత్, యాద్గార్‌పల్లి గ్రామపంచాయతీ పరిధిలో యాద్గార్‌పల్లి రెవెన్యూ గ్రామం వద్ద సర్వే నెం.474లో 266.66 (266 2/3) చదరపు గజాలు లేదా 222.92 చ.మీ.ల విస్తీర్ణం గల ప్లాట్ నెం.96లో 1757.25 చదరపు అడుగుల విస్తీర్ణంతో గ్రౌండ్ ఫ్లోర్ 1757.25 చ.అ.లతో, ఒకటవ అంతస్తులతో ఆర్‌సిసితో కలిగి మరియు 905.25 చదరపు అడుగులతో ఆర్‌సిసి కలిగి 2వ అంతస్తులతో ఇం.నెం.ఇంకను కేటాయించని నివాస గృహము యావదాస్తి. సరిహద్దులు : ఉత్తరం: ప్లాట్ నం. 95, దక్షిణం: ప్లాట్ నం. 97, తూర్పు: 34 అడుగుల రోడ్డు, పడమర : ప్లాట్ నం. 93. |

కావున పైన తెలిపిన రుణగ్రహీత(లు)లను కోరడమేమనగా, డిమాండ్ నోటీసు(ల)ను పాటించవల్సిందిగా మరియు రుణము తీరే తేదీ వరకు డిమాండ్ చేసిన మొత్తము, వర్తించు వడ్డీ, అదనపు వడ్డీ, బౌన్స్ ఛార్జీలు, ధరలు మరియు వ్యయములతో నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. కానీ రుణగ్రహీత(లు) సెక్యూర్డ్ ఆస్తి(లు)గా స్థిరాస్తి/ ఆస్తులను తనఖా పెట్టి సెక్యూర్డ్ రుణమును రుణగ్రహీత(లు)ల ద్వారా పొందిన రుణ సదుపాయంపై FEDFINA యొక్క సెక్యూర్డ్ క్రెడిటార్ మంజూరు చేసినారని మీరు గమనించగలరు. ఒక వేళ సదరు రుణగ్రహీత(లు) నిర్ణీత సమయంలోగా పూర్తి బకాయి చెల్లించుటలో విఫలమైనచో సదరు చట్టము మరియు రూల్స్ క్రింద పొందుపరిచి బ్యాంక్ వారి హక్కుకు భంగం కలగకుండా సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అన్ని అధికారములను వినియోగించుకొనుచూ FEDFINA వారు అమ్మకం ద్వారా బదిలీ చేయకుండా సెక్యూర్డ్ ఆస్తి(లు)లను స్వాధీనము చేసుకొనెదరు. కానీ సదరు సెక్యూర్డ్ ఆస్తులను అటాచ్ మరియు/ లేదా సీలువేసి అమ్మకము లేదా బదిలీ చేయుటకు FEDFINA వారికి పూర్తి హక్కులు కలవు. అనంతరం సెక్యూర్డ్ ఆస్తి(లు) అమ్మకం తరువాత బ్యాలెన్స్ బకాయిలను వసూలు చేసుకొనుటకు, తనఖా ఆస్తుల విలువలో FEDFINA కు బకాయి వసూళ్లలో సరిపోనిచో విడిగా లీగల్ ప్రొసీడింగ్స్ ద్వారా పొందుటకు హక్కులు కలిగియున్నారు. ఈ నిబంధన ఏదైనా ఇతర చట్టం క్రింద ఫెడ్‌ఫినాకు లభించు అన్ని ఇతర పరిష్కారముల క్రింద అదనముగా వినియోగించుకొనెదరు. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8) యొక్క నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీత(లు)లను కోరడమైనది. మరియు తదుపరి సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద ఫెడ్‌ఫినా వారి వ్రాతపూర్వక ముందస్తు అనుమతి లేకుండగా ఏవైనా సెక్యూర్డ్ ఆస్తులను (other than in the course ordinary of business) అమ్మకము, లీజు లేదా ఇతర విధములైన బదిలీ లేదా సెక్యూర్డ్ ఆస్తి(లు)లతో ఏవైనా లావాదేవీలు జరుపుటకు రుణగ్రహీత(లు)లను నిరోధించుట/ నిషేధించడమైనది. మరియు పైన తెలిపిన వాటిని ఉల్లంఘించినచో సదరు చట్టంలోని సెక్షన్ 29 క్రింద శిక్షార్హులు. డిమాండ్ నోటీసు యొక్క కాపీ ఈ క్రింది సంతకందారు వద్ద లభించును మరియు రుణగ్రహీత(లు) కోరునట్లయితే ఏదైనా పనిదినమున కార్యాలయ పని వేళలలో ఈ క్రింది సంతకందారు నుండి పొందవచ్చును

**తేది : 19.06.2025, ప్రదేశం : తెలంగాణ** సం/- అధీకృత అధికారి, ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్సియల్ సర్వీసెస్ లిమిటెడ్

# అనుమతులు నిల్.. ఇసుక డంపింగ్ ఫుల్




- పట్టించుకోని అధికారులు
- అక్రమ డంపింగ్ వెనుక విష్ణు చక్రం తిప్పింది ఎవరు ?
- అక్రమాలకు పాల్పడ్డ వారిపై చర్యలు ఉండేనా ?

**మంగపేట, జూన్18 (నినాదం న్యూస్) :** ఇసుక డంపింగ్ కు పూర్తి స్థాయిలో అనుమతులు లేవు. స్టాక్ యార్డ్ రిజిస్ట్రేషన్ అవలేదు. అయినా ఇసుక రైజింగ్ కాంట్రాక్టర్లు మాత్రం యధేచ్చగా నిభంధనలకి పాతరేసి తమ ఇసుక తరలింపు కార్యక్రమానికి తెరలేపారు. ప్రభుత్వ ఆదేశాలను బేఖాతరు చేస్తున్నారు. ఇసుక మాఫియా బరితెగింపులకు గోదారమ్మ ఘోషిస్తోంది. భారీ యంత్రాలతో గోదావరి గర్భాన్ని అక్రమార్కులు చీల్చి చెండాడుతున్నారు. అయినా అధికారుల తీరు నిమ్మకు నీరెత్తనట్లు కనబడుతుంది. ఇందుకు సంబంధించి వివరాలు. ములుగు జిల్లా మంగపేట మండలంలోని రమణక్క పేట, గొల్లగూడెం రెవెన్యూ గ్రామాల పరిధిలో ఇసుక రీచ్ ( క్వారీల ) కోసం అధికారులు ఇటీవల పెసా గ్రామసభలు నిర్వహించారు. గోలగూడెం ఇసుక రీచ్ కు సంబంధించి పెసా గ్రామ సభ నిర్వహించే సమయంలో గొల్లగూడెం తమ గ్రామ పంచాయతీ పరిధిలోకి వస్తుందని రాజుపేటకు చెందిన గిరిజనులు సభను అడ్డుకున్నారు. దీంతో మంగపేట ఎంపీడీఓ గొల్లగూడెం పెసా గ్రామ సభను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించి సభ నుండి వెళ్ళిపోయారు. తర్వాత ఏం జరిగిందో తెలియదు కాని గొల్లగూడెం పెసా గ్రామ సభను కూడా నిర్వహించినట్లు అధికారులు పత్రికలకు సమాచారం అందించారు. అయితే రమణక్కపేట, గొల్లగూడెం రెవెన్యూ గ్రామాల పరిధిలో ఇసుక క్వారీల నిర్వాహణ కోసం అన్ని రకాల అనుమతులు ఇప్పటికీ పూర్తి స్థాయిలో రాలేదు. కాని ఆ రెండు ఇసుక క్వారీలకు సంబందించిన రైజింగ్ కాంట్రాక్టర్లు మాత్రం ఎలాంటి అనుమతులు లేకుండానే నిభందనలకు విరుద్ధంగా గోదావరి నుండి టిప్పర్ల ద్వారా రాత్రి వేళల్లో ఇసుకను స్టాక్ యార్డ్ వద్దకు డంపింగ్ చేయడం మొదలు పెట్టారు. ఈ రెండు ఇసుక రీచ్ లకు సంబంధించి ఎస్1, ఎస్4, టీజీఎండీసీ అగ్రిమెంట్ ( ఎం.డీ.ఎల్ ) కాకుండానే, స్టాక్ యాడ్ రిజిస్ట్రేషన్ పూర్తవకుండానే నిబంధనలకు విరుద్ధంగా టన్నుల కొద్దీ అక్రమంగా ఇసుక తరలింపు కార్యక్రమం చేపట్టారు.

**క్రమ డంపింగ్ వెనుక విష్ణు చక్రం తిప్పింది ఎవరు ?**

పర్మిషన్లు పూర్తి స్థాయిలో రాకుండానే ఇసుక అక్రమ డంపింగ్ చేయడంపై పలు విమర్శలు వినవస్తున్నాయి. మండలంలో ఇన్నేండ్లుగా ఇసుక క్వారీలు నిర్వహిస్తున్నా ఏనాడు ఇలా అనుమతులు లేకుండా ,నిభంధనలకు విరుద్ధంగా ఇసుక డంపింగ్ లేదని కొత్తగా ఈ కార్యక్రమం మొదలవడం వెనుక ఓ అధికారి విష్ణు చక్రం తిప్పి ఉండవచ్చని గతంలో ఇక్కడ ఇసుక క్వారీలు నిర్వహించిన కొంతమంది రైజింగ్ కాంట్రాక్టర్లు అనుమానం వ్యక్తంచేస్తున్నారు.

**పట్టించుకోని అధికారులు..**

పూర్తి స్థాయిలో అనుమతులు రాకుండానే రమణక్కపేట, గొల్లగూడెం రెవెన్యూ గ్రామాల పరిధిలో ఇసుక రీచ్ ( క్వారీల ) నుండి రైజింగ్ కాంట్రాక్టర్లు ఇసుకను అక్రమంగా డంపింగ్ చేస్తుంటే పట్టించుకోవాల్సిన అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదనే విమర్శలు వినవస్తున్నాయి. అయితే ఎటువంటి అనుమతులు లేకుండానే పెద్ద ఎత్తున ఇసుక నిల్వ చెయ్యడం అనేక విమర్శలకు తావునిస్తోందనే చెప్పాలి. ఇసుక అక్రమ డంపింగ్ అరికట్టే విషయంలో రెవెన్యూ, మైనింగ్ , విజిలెన్స్ తదితర విభాగాల అధికారుల పాత్ర కీలకం. కాని రమణక్కపేట, గొల్లగూడెం రెవెన్యూ గ్రామాల పరిధిలో ఇసుక రీచ్ ( క్వారీల ) కు సంబంధించి టన్నుల కొద్దీ ఇసుకను అక్రమంగా డంపింగ్ జరుగుతున్నా ఏ అధికారి ఇటువైపు కన్నెత్తి చూడటం లేదు. పర్యవేక్షించే వారు ఎవరూ లేకపోవడంతో రైజింగ్ కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గోదావరి సాక్షిగా ఈ తతంగం జరుతున్నా అధికారులు మౌనం వహిస్తుండటంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా (అక్రమంగా) తవ్వితే చర్యలు ఏమి ఉండవా అంటూ ఈ అక్రమ డంపింగ్ చూశిన వారు అధికారుల తీరుపై మండిపడుతున్నారు. ఉన్నతాధికారులు తీరే అలా ఉంటే తమను అడిగింది ఎవరు అన్నట్లు స్థానిక అధికారులు వ్యవహరిస్తున్నారనే విమర్శలు సైతం వ్యక్తమవుతున్నాయి. ఇసుక రైజింగ్ కాంట్రాక్టర్లకు అధికారుల మధ్య లోపాయికారీ ఒప్పందాలు ఏమైనా జరిగాయా ? అనే అనుమానాలు కూడా కొంత మంది వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అనుమతులు లేకుండానే ఇసుక నిల్వలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలనే డిమాండ్ ప్రజల నుండి వస్తుంది.

సంపాదకీయం

## ఆపరేషన్
# కగార్‌దే పైచేయి!



ఆపరేషన్ కగార్‌కు నిరసనగా ఇందిరాపార్కు వద్ద అఖిల పక్షాలు మహాధర్నా చేపట్టాయి. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్‌ను ఎత్తివేయాలని పలువురు ఈ మహాధర్నాలో డిమాండ్ చేశారు. వెంటనే మావోయిస్టులతో శాంతి చర్చలు ప్రారంభించాలని కోరారు. ఈ ధర్నాలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్, తమ్మినేని వీరభద్రం, నారాయణమూర్తి, ప్రొఫెసర్ హరగోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ ధర్నా జరిగి 24 గంటలు కూడా గడవక ముందే మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగి అగ్రనేతలు ముగ్గురు నేలకొరిగారు. ఈ ఎన్‌కౌంటర్‌తో జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని వెలిశాల ఉలిక్కిపడింది. నాడు విప్లవ ఉద్యమానికి ఊతమిచ్చిన వెలిశాల.. నేడు శోకసంద్రంలో మునిగింది. ఇదే గ్రామానికి చెందిన మావోయిస్ట్ పార్టీ అగ్రనేత గాజర్ల రవి అలియాస్ ఉదయ్, ఆంధ్రప్రదేశ్ లోని అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ లో మృతిచెందారు. నాలుగు దశాబ్దాల క్రితం పీపుల్స్ వార్ ఉద్యమంలోకి వెళ్లిన గాజర్ల రవి అంచెలంచెలుగా ఎదిగారు. దళ సభ్యుడి స్థాయి నుంచి కేంద్ర కమిటీ స్థాయికి ఎదిగారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వంతో మావోయిస్టులు జరిపిన శాంతి చర్చల్లో ప్రతినిధిగా ఉన్నారు. గాజర్ల రవిపై 25 లక్షల రివార్డు ఉంది. మొత్తంగా అగ్రనేతలు అంతా హతమవుతున్నారు. కేంద్రం ఏదైతే కోరుకుంటుందో అదే జరుగుతోంది. నిజానికి పీపుల్స్ వార్ రాకతోనే గ్రామాల్లో పెత్తందారీ వ్యవస్థ అంతరించింది. దొరల సామ్రాజ్యానికి చెక్ పడింది. గడీల పాలన అంతమొందింది. ఊర్లో భూస్వాముల అఘాయిత్యాలు ఆగాయి. రాజకీయ నేతల దూకుడు తగ్గింది. ఏదైనా పనిచేయాలంటే రాజకీయ నాయకులు భయపడేవారు. కానీ ఇప్పుడు రాజకీయ నాయకుల పెత్తనం పెరిగింది. భయమన్నది లేకండా పోయింది. అధికారంలోకి వచ్చి భూములను కబ్జా చేస్తున్నారు. అప్పనంగా అమ్ముకుంటున్నారు. తప్పుడు పనులు చేసే రాజకీయ నాయకులకు, బూకబ్జాదారులకు పీపుల్స్ వార్ హయాంలో భయం ఉండేది. కానీ ఇప్పుడా పరిస్థితి లేకుండా పోయింది. ఎందుకంటే దళాలను చుట్టుముట్టి మట్టుబెడుతున్న కారణం గా మావోలు అంతరించి పోతున్నారు. ముఖ్యంగా మావోలను అంతమొందించాలని కేంద్రం కంకణం కట్టుకుంది. ఈ సమయంలో ఇక చర్చలకు తావు లేదన్న విధంగా కేంద్రం మొండిగా ఉంది. మావోలపైనే ఎందుకనో దూకుడుగా వ్యవహరిస్తోంది. కాశ్మీర్‌లో ఉగ్రవాదుల ఏరివేత కానీ, మణిపూర్‌లో అల్లర్లు అణచివేయడంలో కానీ ఇంత దూకుడు కనిపించడం లేదు. అందుకే ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధంగా కేంద్రం వ్యవహరి స్తోందని మహాధర్నాలు పలువురు నేతలు విమర్శించారు. ఆపరేషన్ కగార్‌లో ఎక్కువ మంది ఆదివాసీలే చనిపోతున్నారని కూడా ఆందోళన వ్యక్తం చేశారు. ఆపరేషన్ కగార్‌ను నిలిపివేసి శాంతియుత చర్చలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్ తమ పార్టీ దృష్టిలో ఆపరేషన్ కార్పొరేట్ కబ్జా అని.. మానవత్వానికి ఇది ఒక మచ్చ అని పలువురు విమర్శించారు. అణచివేయాల్సింది మావోయిస్టులను కాదు.. దోపిడీనని ఈ ధర్నాలో పాల్గొన్న వారు గళమెత్తారు. మావోయిస్టులను చంపడం కాదు.. జల్, జంగిల్, జమీన్ నినాదానికి పరిష్కారం చూపించాలని కోరారు. ఆదివాసీ, పౌర సంఘాలతో భారత రాజ్యాంగం ఆధారంగా చర్చలు జరపాలన్నారు. శాంతి చర్చలు జరపకపోవడం వల్లే ఆది వాసీ ప్రాంతాల్లో అల్లకల్లోలం నెలకొందని చెప్పారు. 'మావోయిస్టులతో చర్చలు జరపాలని మేం అంటే.. మమ్మల్ని మావోయిస్టులు అంటున్నారు. మేం మావోయిస్టులు అయితే మైకులు ఎందుకు పట్టుకుంటాం.. తుపాకులు పట్టుకునే వాళ్లం'అని కూడా అన్నారు. ప్రజాస్వామ్యంలో ఏ సమస్య నైనా చర్చల ద్వారా పరిష్కారం చేసుకోవచ్చని రాజ్యాంగం చెబుతోందని, నక్సలైట్లు చర్చలకు సిద్ధంగా ఉంటే..ప్రభుత్వం చర్చలు జరపాలని కోరారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో మావోయిస్టులతో చర్చలు జరిపారని, మోదీ ప్రభుత్వం మాత్రం మావోలతో చర్చలకు సిద్ధంగా ఉన్నా చంపేస్తోందని విమర్శించారు. మావోయి స్టులను చంపడం తాత్కాలిక ఉపశమన మేనని శాశ్వత పరిష్కారం కాదని గుర్తు చేశారు. శాంతిచర్చలు జరిపితే పరిష్కారం దొరుకుతుందని మోదీ, అమిత్‌షా గ్రహించాలని చెప్పారు. అడవుల్లోని ఖనిజ సంపదను అంబానీ,అదానీలకు దోచిపెట్టేందుకే అమిత్ షా ..నక్సలైట్ రహిత దేశంగా చేస్తామంటున్నారని కూడా విమర్శలు గుప్పించారు. పాకిస్తాన్ తో చర్చలు జరిపిన కేంద్రం.. భరత మాత ముద్దు బిడ్డలైన మావోయిస్టులతో ఎందుకు చర్చలు జరపడం లేదని ప్రశ్నించారు. అన్యాయాన్ని అడిగిన వాడు నక్సలైట్.. అడగని వాడు ఆదివాసీ అనే ఉద్దేశంతో కేంద్రం వ్యవహరిస్తుందని విమర్శించారు. అణిచివేయాల్సింది మావోయిస్టులను కాదు దోపిడీని అని అన్నారు. మావోలతో చర్చలు జరపాలని సూచించారు. ఆదివాసీ సంఘాలతో చర్చలు జరపాలని సూచించారు. భారత రాజ్యాంగం ఆధా రంగా చర్చలు జరపాలి. దేశంలోని సహజ వనరులను ప్రజల అభివృద్ధి కోసమే వాడాలని రాజ్యాంగంలో తెలిపిందన్నారు. చర్చలు జరిపితే ఆదివాసీ ప్రాంతాల్లో అల్లకల్లోలం ఆగుతుందన్నారు. చర్చలు జరగకుంటే మావోయిస్టులకు ఇబ్బంది లేదు... ప్రభుత్వానికి ఇబ్బంది లేదు. కానీ ఆదివాసీ బిడ్డలకు కష్టం వస్తుంది.. వారి హక్కుల భంగం కలుగుతుం దని హెచ్చరించారు. కార్పొరేట్ సంస్థలకు అటవీ సంపదను కట్టబెట్టే కుట్రలో భాగంగానే ఆదివాసీలపై కేంద్రం యుద్ధం చేస్తుందన్నారు. అడవిలోకి కేంద్రం ఎందుకు వెళ్తోంది. ఆపరేషన్ కగార్ ప్రైవేట్ సంస్థల కోసమే అని విమర్శించారు. మొత్తంగా ఇప్పుడు కేంద్రం అనుకున్న విధంగా మావోలు అంతమొందించే ప్రక్రియ తుదిదశకు చేరుకుంది. అయితే దోపిడీ ఉన్నంతకాలం పోరాటం ఉంటుంది. రాజకీయ దోపిడీ ఉంటే తిరుగుబాటు తప్పద ని చరిత్ర రుజువు చేసింది. రాజకీయ దోపిడీని అరికట్టాలి. జబ్బుకు చికిత్స చేయడం కన్నా అసలు జబ్బులే రాకుండా నిరోధించ గలగడం ముఖ్యమని వైద్యశాస్త్రంలో చెబుతారు. అందుకోసం కృషి చేయడం మంచిది. సమాజంలో ఉత్పన్నమయ్యే అశాంతికి, ఇతర సమస్యలకు పరిష్కారం చూపకుండా కేవలం మావోలను అణచివేస్తే సమస్య సమిసి పోదని గుర్తించాలి. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోకుండా, ప్రజలు అసంతృప్తితో చేసే ఆందోళనలపై ప్రభుత్వం తమ బలాన్ని, బలగాలను ప్రయోగించడం వల్ల లాభం లేదు. ఉద్యమాలను, ఆందోళనలను ప్రతిష్ఠగా తీసుకొని ఎంత గొప్పగా వాటిని అణచివేశామో చెప్పుకోవడం సరికాదు. మార్చి 31 వరకు సంపూర్ణంగా నక్సలిజాన్ని నిర్మూలిస్తామని అమిత్ షా పేర్కొన్నారు. మావోయిస్టు పార్టీ ప్రస్తుతం ఎక్కడైతే కేంద్రీకరించి పని చేస్తుందో ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టి వారిని మట్టుపెడుతున్న తీరుతో వారు అంతమొందడం ఖాయం కానీ...ప్రజల్లో గూడుకట్టుకున్న ఆందోళనలను మాత్రం అణచివేయడం సాధ్యం కాదని గుర్తించాలి.

## అక్షరాలకు విలువకడుతున్న
# ప్రైవేటు విద్యా సంస్థలు



దేశంలో నాణ్యమైన చదువు అందరికి కావాలి. కానీ సంపూర్ణ విద్య ఉన్నత వర్గం వారికే చెందుతుంది పేద వారికి దరి చేరడం లేదు. ఎందుకంటే కొత్తగా వచ్చిన ఎస్ ఎస్ సీ, సిబిఎస్ సీ సిలబస్ కార్పొరేట్ పాఠశాలలో మాత్రమే భోదిస్తున్నారు. పేద మధ్యతరగతి తల్లిదండ్రులు వారి పిల్లలను ఉన్నత చదువులకు పంపలేక ప్రభుత్వ పాఠశాలలకు పంపుతున్నారు. ప్రభుత్వ విద్యాలయాలలో సరైన చదువు చెప్పరని భావన ఉంది. దానికి కారణాలు ప్రజలలో లేక పోలేదు సరైన సిబ్బంది, సౌకర్యాలు లేకా వారి చదువులు అంటకు ఎక్కుతాయని అభిప్రాయం. ఎవ్వరము ప్రభుత్వ విద్యా సంస్థల గురించి తక్కువ మాట్లాడటం లేదు. ప్రభుత్వ బడులకు ఒక ప్రత్యేకత ఏమిటంటే ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న వారికే ఎక్కువ శాతం మందికి నోబెల్ బహుమతులు వచ్చాయి. మనము అందరము గర్వపడాలి. ప్రభుత్వ పాఠశాలలో చదివిన అందరూ సక్సెస్ అయ్యారని కాదు ఆర్థిక ఇబ్బందులతో తినడానికి కూడా తిండి లేని వారు ప్రభుత్వ పాఠశాలలో చదివి జీవితాన్ని ఛాలెంజ్ గా తీసుకున్న వారు మాత్రమే నేడు ఉన్నత స్థానాలలో ఉన్నారు. ఎక్కువ శాతం విద్యార్థులు నిర్లక్ష్యముతో అనుకున్న లక్ష్యం చేదించలేక పోయారు. ఎందుకంటే ప్రభుత్వ బడులలో చదివిన విద్యార్థులు అనేక కారణాలతో అవకాశాలు అందిపుచ్చుకోలేక పోయారు. అందుకే ఈనాడు ప్రతి ఒక తల్లిదండ్రులు ఆర్థిక భారం అయినా సరే తమ పిల్లలకు కార్పొరేట్ విద్యను అందించాలని స్థాయికి మించి కార్పొరేట్ పాఠశాలలో చదివిస్తున్నారు. ఎందుకంటే చదువు ముఖ్యం పిల్లలు ఉద్యోగాల పరంగా మంచి హోదాలో స్థిరపడాలని ప్రైవేటు లలో జాయిన్ చేస్తున్నారు. దీన్ని అలుసుగా తీసుకుని ప్రైవేటు యాజమాన్యాలు అధిక ఫీజులు వసూల్ చేస్తున్నారు. కొన్ని పాఠశాలలో తల్లిదండ్రులు ఇంటర్వ్యూ పాస్ అయితేనే అడ్మిషన్ ఇస్తున్నారు. టైంకి ఫీజు కట్టలేని తల్లిదండ్రులను ప్రైవేటు విద్య సంస్థల యాజమాన్యాలు వేదిస్తున్నారు. వీటన్నింటిని చూస్తూ ప్రభుత్వాలు కూడా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నాయి. ప్రైవేటు స్కూల్ లలో పేద విద్యార్థులకు ఇరవై అయిదు శాతం రాయితీ ఇవ్వాలని ఉన్న ఆ నిబంధనను గాలికి వదిలేసి అక్షరాలకు విలువ కడుతున్నారు. దేశంలో అందరికి సంపూర్ణ విద్య అందాలని నినాదాలు ఇస్తున్న అది ఆచరణకు సాధ్యం కావడం లేదు. నేడు మన దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడి అగ్రగామిగా నిలబడాలంటే ప్రతి ఒక కార్పోరేట్ పాఠశాలలో ఉన్న ఇరవై అయిదు శాతం సీట్లకు ఒక పోటీ పరీక్ష నిర్వహించి దానిలో ప్రతిభ కనబరిచన నిరు పేద విద్యార్థులకు సీట్లు అమలు చేస్తే అయినా మట్టిలో మాణిక్యాల పేద విద్యార్థుల ప్రతిభ బయటకి వచ్చి దేశ అభివృద్ధికి ఉపయోగ పడుతుంది. ఇప్పటికైనా ప్రైవేటు విద్యా సంస్థలు ముందుకు వచ్చి పేద మధ్యతరగతి విద్యార్థులకు కొంతైనా లాభం చేకూరుస్తాయని ఆశిద్దాం. నిత్యము ప్రిట్టు, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాలో అక్కడక్కడ పిల్లలు స్కూల్ ఫీజు కట్టలేదని వారిని బంధించడం, స్కూల్ లోకి అనుమతించకపోవడం, క్లాస్ రూంలో ఫీజు కట్టలేదని అడగటం వంటి సంఘటనలు చూశాము. ఇలాంటివి మళ్ళీ పునారవృతం కాకుండా ప్రైవేటు విద్యా సంస్థలు జాగ్రత్త పడాలి అలా ప్రవర్తించిన స్కూల్ లపై కఠినమైన చర్యలు తీసుకోవాలి. ప్రైవేటు స్కూల్స్ అన్ని అలాగే ఉన్నాయని కాదు ఉన్న వాటిపైన కఠిన చర్యలు తీసుకోవాలి. స్కూల్ బస్సులలో కూడా పిల్లలను పరిమితికి మించి ఎక్కించరాదు. స్కూల్ బస్సుల ఫిట్నెస్ చెక్ చేయాలి, స్కూల్ బుక్స్, యూనిఫాం లు స్పోర్ట్స్ ఫీజులని పిల్లల తల్లిదండ్రులను ఇబ్బందులు పెట్టరాదు. అధిక ఫీజులు వసూలు చేసిన మెరుగైన సౌకర్యాలు కల్పించలేక పోతున్నారు. ర్యాకుంల పేరిట గాడి తప్పిన విద్యా వ్యవస్థను సరి చేయవలసిన భాధ్యత ప్రభుత్వాల పైన ఉందని గమనించాలి. నాణ్యమైన విద్య అన్ని వర్గాల వారికి అందే విధంగా చూస్తూ విద్యా విధానంలో సమూలంగా మార్పుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విశేషమైన కృషి చేయాలి. ప్రైవేటు విద్యా సంస్థల నిరంతర పర్యవేక్షణ కోసం ఒక కమిటీ ఉండాలి. పిల్లలకు బట్టి చదువుల కన్నా శాస్త్రీయ విద్యా విధానమే మేలుగా భావించి ముందుకు పోవాలి. విద్యార్థులకు ముఖ్యంగా మానసిక వికాసం తప్పని సరిగా గుర్తిస్తూ ఆటలు, యోగా, నృత్యం వంటివి నిర్వహిస్తూ ముందుకు పోవాలి. విద్య వ్యవస్థను వ్యాపార కేంద్రాలుగా చూడకుండా నాణ్యమైన విద్యను పిల్లలకు అందిస్తే భవిష్యత్తు తరాలకు అక్షర జ్ఞానం అందించిన వాళ్ళము అవుతాము.

– మిద్దె సురేష్, కవి, వ్యాసకర్త,
9701209355

# జగమెరిగిన కళాకారుడు వేణుమాధవ్

**జూన్ 19...**
**నేరెళ్ల వేణుమాధవ్ వర్ధంతి**



భారత దేశంలో మిమిక్రీ కళకు ఆయన ఆద్యుడు. ఎంతోమంది ప్రముఖుల వందలాదిగా గొంతుల ను సునాయాసంగా, యథాతథంగా అనుకరించే వారు. భారత్‌లో అనుకరించి, నవ్వించే కళగా మాత్రమే ఉన్న మిమిక్రీని ఐక్యరాజ్య సమితి ప్రధా న కార్యాలయంలో ప్రదర్శించే స్థాయికి తీసుకెళ్లిన గొప్ప కళాకారుడు. రాష్ట్రపతులు, ప్రధానుల నుం డి సామాన్యుల వరకూ దేశంలో ఆయన అపూర్వ, అపురూప కళను అభినందించని వారుండ రంటే అతిశయోక్తి కాదు. ఇప్పుడు గుర్తు పట్టారనుకుం టా. ఆయనే వందలాది గొంతుకల వేణు మాధవు డు. ధ్వన్యనుకరణ సామ్రాట్ అనే బిరుదును పొం దిన, తెలంగాణ గర్వించ దగ్గ ప్రపంచ ప్రఖ్యాత మిమిక్రీ కళాకారుడు నేరెళ్ళ వేణుమాధవ్ ( డిసెంబరు 28, 1932 – జూన్ 19, 2018) చిన్నప్పుడు ఉర్దూ మాధ్యమంలో చదువుకున్నారు. అయినా ఆయన అమెరికా, బ్రిటన్ ఇంగ్లీష్ ఉచ్చా రణలతో కూడా గొప్ప ప్రదర్శనలు ఇచ్చారు. ఆయన సొంతంగా ఈ కళను సాధన చేశారు. స్వీయ పరిశీలన, స్వయం అధ్యయనంతో తనను తాను మెరుగు పరచు కుంటూ అత్యున్నత స్థాయి ని అందుకున్న ప్రతిభాశాలి. చిన్నతనంలో చిలక మర్తి లక్ష్మీ నరసింహం రాసిన ప్రహసనాల్లో నటిం చి తన ప్రతిభను చాటుకున్నా అప్పటి ప్రముఖ నటులు చిత్తూరు నాగయ్య, వేమూరు గగ్గయ్య, మాధవపెద్ది వెంకట్రామయ్య తదితరుల సినిమాల ప్రభావంతో మిమిక్రీ కళపై మొగ్గు చూపారు. 1947 నుంచి ఈయన మిమిక్రీ ప్రదర్శనలు ఇవ్వ డం ప్రారంభించారు. తెలుగు లోనే కాక ఇతర భాషల్లో కూడా ప్రదర్శనలు ఇచ్చారు. ఐక్యరాజ్య సమితిలో కూడా ప్రదర్శన ఇచ్చారు. 1953లో ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించారు. కేంద్ర ప్రభు త్వం ఆయనకు పద్మశ్రీ పురస్కారాన్నిచ్చి గౌరవిం చింది..కవిసామ్రాట్ విశ్వనాథ సత్య నారాయణ, జ్ఞాన పీఠ అవార్డు గ్రహీత సినారె మొదలైన ప్రము ఖులు తమ రచనలను ఆయనకు అంకిత మివ్వ డం ఆయన గొప్ప తనాన్ని స్పష్టం చేస్తుంది. ఆంధ్ర విశ్వ విద్యాలయం నుంచి కళా ప్రపూర్ణ, జె.ఎన్.టి. యు, కాకతీయ విశ్వ విద్యాలయాల నుంచి గౌరవ డాక్టరేట్లు అందుకు న్నారు. తిరుపతిలో ఆయనకు గజా రోహణం, పౌర సన్మానం జరిగా యి. ఆయన స్వయంగా నేరెళ్ళ వేణుమాధవ్ సాంస్కృతిక సంస్థను స్థాపించి ప్రతియేటా ఒక కళాకారు డిని సన్మానించారు. హనుమకొం డలో ఆయన పేరు మీదుగా డా. నేరెళ్ళ వేణుమాధవ్ కళా ప్రాంగణం నిర్మిం చారు. నేరెళ్ళ వేణుమాధవ్ వరంగల్ పట్టణంలోని మట్టెవాడలో శ్రీహరి, శ్రీలక్ష్మి దంప తులకు 1932 డిసెంబరు 28న జన్మించారు. పండితుడైన తండ్రి, వరంగల్ పట్టణానికి వచ్చే ప్రముఖులందరికీ తన ఇంట్లోనే ఆతిథ్యం ఇస్తుండ గా, అలా వచ్చిన వారిలో చెళ్లపిళ్ల వేంకట శాస్త్రి, వావిలికొలను సుబ్బారావు, వడ్డాది సుబ్బా రాయుడు, రాయప్రోలు సుబ్బారావు, శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి, కాశీ కృష్ణాచార్యులు, యర్రమిల్లి జగ్గన్న శాస్త్రి వంటి గొప్పవారి సాహితీ గోష్ఠుల ప్రభావం వేణుమాధవ్ మీద పడింది. సినిమాలం టే ఎంతో ఇష్టం. చిత్తూరు నాగయ్య నటించిన గృహలక్ష్మి, వందేమాతరం, దేవత, స్వర్గసీమ, పోతన, వేమన సినిమాలు చూసి, నాగయ్య కూడా ధ్వన్యనుకరణ చేయగలవారు కావడంతో ఆయన పై అభిమానంతో కేవలం స్వయం పరిశీలనతోనే ఆ రంగంలో ప్రవేశించారు. అలాగే వేమూరి గగ్గయ్య, మాధవపెద్ది వెంకట్రామయ్య నటించిన సినిమాలు చూసి, ఇంటికి రాగానే ఆ సినిమాల్లోని పాటలను, పద్యాలను యథాతథంగా అనుకరించి చూపేవారు. అలా మొదలయ్యింది ఆయన మిమి క్రీ ప్రస్థానం. 1950లో మెట్రిక్యులేషన్, 1952 లో వరంగల్ ఆర్ట్స్ అండ్ సైన్సు కాలేజీలో చేరా రు. నాటి ప్రిన్సిపాల్ బారు వెంకట రామనర్సు, ఇతర లెక్చరర్లు వారించినా వినకుండా, గుడ్ కాండక్టు కింద వేణుమాధవ్ కు ఆ రోజుల్లో అరవై రూపాయల స్కాలర్ షిప్ (బర్సరీ) మంజూరు చే శారు. ఆడబ్బుతో పలు ఇంగ్లీషు సినిమాల్ని చూసి వాటిల్లోని ఆర్టిస్టుల గొంతులు, ముఖ్యమైన సన్నివేశాలు బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ నోట్స్‌తో సహా వినిపిస్తే, రామనర్సు పర మానంద భరితులై "యూ విల్ బి కం ఎ గ్రేట్ ఆర్టిస్ట్ ఇన్ ద వరల్డ్" అని, అయితే నీవు నా రెండవ కుమారుడవు అని మనసారా ఆశీ ర్వదించారు. ఆ దీవెనలే ఆయన ను 'విశ్వ విఖ్యాత ధ్వన్యనుకరణ సామ్రాట్'గా ఎదిగేలా చేసాయి. 1953లో ప్రభుత్వ పాఠశాల (జి సి ఎస్ స్కూలు హనుమకొండ) లో ఉపాధ్యాయులుగా ప్రవేశించి, ధర్మ సాగరం, హనుమకొండ లోని ప్రాక్టీసింగ్ స్కూలు, మట్వాడ ఉన్నత పాఠశాల, జనగామ, శంభునిపేట పాఠశా లల్లో పని చేశారు. అనంతర కాలంలో ప్రైవేటుగా బీ.ఏ. బీ.కాం పాసయ్యారు. తొలి ప్రదర్శన 1947లో ఇచ్చారు. మలి ప్రదర్శన 1953లో రా జమండ్రిలో జరిగిన థియేటర్స్ ఫెడరేషన్ కాన్ఫరె న్స్‌లో బలరాజ సహానీ అధ్యక్షతన, గరికపాటి రా జారావు, దాడి గోవింద రాజులు, స్థానం నరసిం హారావు, చాగంటి సన్యాసి రాజు తదితర ప్రము ఖుల సమక్షంలో ఇచ్చారు. ఆయన ప్రదర్శనలు చూసిన పలువురు రాజకీయ ప్రముఖుల్లో దివం గత రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్, దివంగత ప్రధానులు ఇందిరా గాంధీ, పీవీ నరసింహారావు లాంటి ఎంతోమంది ఉన్నారు. ఆస్ట్రేలియా, ఫిజీ దీవులు–1965, సింగపూర్, మలేషియా–1968, పశ్చిమ జర్మనీ, ఇంగ్లండ్, ఫ్రాన్స్, అమెరికా, కెనె డా, లెబనాన్–1971, ఐక్యరాజ్య సమితిలో ప్రద ర్శన –1971, సింగపూర్, మలేషియా –1975, అమెరికా, కెనెడా –1976, దక్షిణాఫ్రికా, మారిష స్, సీషెల్స్ – 1976, సింగపూర్, మలేషియా – 1977, అమెరికా, కెనెడా – 1982, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ –1987, మారిషస్ –1990 తదితర దేశాలలో పర్యటించి ప్రదర్శనలు ఇచ్చా రు. వేణుమాధవ్ నిర్వహించిన పదవుల్లో ఎం. ఎల్.సీ (1972–78), ఎఫ్.డీ.సీ డైరెక్టర్ (1976 –77), సంగీత నాటక అకాడమీ సభ్యుడు (1974 –78), సౌత్ జోన్ కల్చరల్ కమిటీ, తంజావూరు సభ్యుడు, దూరదర్శన్ ప్రోగ్రాం అడ్వయిజరీ కమి టీ సభ్యుడు (1993–94), టెలికాం అడ్వయిజరీ కమిటీ సభ్యుడు (1993–96), రైల్వే జోనల్ యూజర్స్ కమిటీ సభ్యుడు (1993–96), ఎ.పి.లెజిస్లేటివ్ లైబ్రరీ కమిటీ సభ్యుడు (1972–75), రవీంద్ర భారతి కమిటీ సభ్యుడు (1974–78), ప్రభుత్వ అకాడమిక్ రివ్యూ కమిటీ సభ్యుడు (1975–76) తదితర పదవులు నిర్వహించారు. ధ్వన్యనుకరణ సామ్రాట్, మిమిక్రీ సామ్రాట్, చుపే రుస్తుం ధ్వన్యను కరణ చక్రవర్తి, కళా సరస్వతి, స్వర్ కే రాజా, ధ్వన్యను కరణ ప్రవీణ, ధ్వన్యను కరణ కళానిధి, మిమిక్రీ రత్న, విశ్వ విఖ్యాత ధ్వన్య ను కరణ సార్వభౌమ, మున్నగు బిరుదులు వరిం చాయి. 1977 ఆంధ్రా విశ్వ విద్యాలయం నుండి కళా ప్రపూర్ణ బిరుదు, 1982 రాజాలక్ష్మి ఫౌండేష న్ అవార్డు, 1987 జవహర్ లాల్ నెహ్రూ టెక్నాల జీ విశ్వ విద్యాలయం, 1992 కాకతీయ విశ్వ విద్యాలయం నుండి గౌరవ డాక్టరేటు1997 కన కాభిషేకం, 1998 ఎన్టీఆర్ ఆత్మగౌరవ పురస్కా రం, 2001 పద్మశ్రీ, 2005 తెలుగు విశ్వ విద్యాల యం నుండి సాంస్కృతిక రంగంలో విశిష్ట పురస్కా రం, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ పురస్కారాలు – 2018లో భాగంగా జూన్ 2న తెలంగాణ అవతర ణ దినోత్సవం సందర్భంగా పురస్కారం అందజే య బడింది. తిరుపతి పట్టణంలో గజారోహణం, పౌర సన్మానం జరిగాయి. పద్మశ్రీ నేరెళ్ల వేణు మాధవ్ 2018, జూన్ 19వ తేదీ తమ 85వ యే ట కన్నుమూశారు. హనుమకొండ పట్టణంలో ని ర్మింపబడ్డ 'డా.నేరెళ్ళ వేణుమాధవ్ గారి కళాప్రాం గణం 'సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలకు చక్కని వేదికగా ఉపయోగ పడుతున్నది. నేరెళ్ళ వేణుమాధవ్ కల్చరల్ ట్రస్ట్'ను స్థాపించి ప్రతియే టా తన పుట్టిన రోజైన డిసెంబర్ 28న ప్రముఖ కళాకారులను పదివేల రూపాయల పురస్కారంతో సత్కరిస్తున్నారు. 2017లో నేరెళ్ల వేణుమాధవ్ పేరుతో పోస్టల్ శాఖ ప్రత్యేక కవర్‌ను విడుదల చేసింది. ఆయన పుట్టిన రోజైన డిసెంబర్ 28వ తేదీని తెలుగు రాష్ట్రాల్లో 'మిమిక్రీ డే'గా జరుపు కుంటారు.

– రామకిష్టయ్య సంగనభట్ల,
9440595494

## 'సికిల్ సెల్ అనీమియా'ను
# ముందస్తుగా గుర్తిద్దాం!

**(19 జూన్ "ప్రపంచ సికిల్ సెల్ అవగాహన దినం" సందర్భంగా)**



తల్లితండ్రుల నుంచి సంక్రమించే జన్యులోప రుగ్మతగా "సికిల్ సెల్ రక్తహీనత" ప్రమాద కరంగా మారుతోంది. శరీర కణజాలానికి ప్రాణవాయువు, ఆక్సీజన్‌ను అందించే రక్తం లోని ఎర్ర రక్త కణాలతో కూడిన హిమోగ్లో బిన్ ఉపకరిస్తుంది. ఆక్సీజన్‌ను సరఫరా చేస్తు న్న ఎర్రరక్త కణాలు గుండ్రంగా, మృదువుగా, ఫ్లెగ్జిబుల్‌గా ఉంటూ రక్తనాళాల గుండా సుల భంగా ప్రవహిస్తూ, మన ఆరోగ్యానికి పునాదు లు వేస్తున్నాయి. సికిల్ సెల్ రుగ్మత బారిన పడిన వ్యక్తుల ఎర్ర రక్త కణాలు దృఢంగా, గట్టిగా, అంటుకునే గుణంతో, సి–ఆకారంలో కొడవలి లేదా సికిల్ ఆకారంలో ఉంటాయి. ఆ సికిల్ కణాలు రక్తనాళాల్లో సులభంగా ప్రవహిం చకుండా, త్వరగా చనిపోతూ ఉంటాయి. ఇలాం టి సికిల్ సెల్ రుగ్మత ఉన్న వారిలో దీర్ఘకాలిక రక్తహీనత, నొప్పులు, అవయవాలకు హాని, ఇతర తీవ్రమైన అనారోగ్యాలను కలిగిస్తుంది. దీనినే సికిల్ సెల్ రుగ్మతగా పిలవడం జరుగుతోంది.

**ప్రపంచ సికిల్ సెల్ అవగాహన దినం–2025:**

సికిల్ సెల్ రక్త రుగ్మత పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడం, ముందస్తు పరీక్షలతో గుర్తించడం, వ్యాధిగ్రస్తుల పట్ల జాగ్రత్తలు తీసుకోవడం, రోగుల కుటుంబాల్లో ఆత్మ విశ్వాసం పెంచడం లాంటి కార్యక్రమాలను నిర్వహించడానికి ఐరాస ఆమోదంతో ప్రతి ఏట 19 జూన్ రోజున "ప్రపం చ సికిల్ సెల్ అవగాహన దినం (వరల్డ్ సికిల్ సెల్ అవేర్‌నెస్ డే)" పాటించడం ఆనవాయితీగా మారింది. 2025 ప్రపంచ సికిల్ సెల్ అవగాహ న దినం ఇతివృత్తంగా "స్వీయ అనుకూల వాదం తో పౌర సమాజాన్ని శక్తివంతం చేయడం" అనబ డే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు.

**భారత్‌లో సికిల్ సెల్ భారం:**

భారత గిరిజన తెగల్లో అత్యధికంగా కనిపిస్తున్న సికిల్ సెల్ వ్యాధి ప్రమాదకరంగా మారుతోంది. 2011 వివరాల ప్రకారం 8.6 శాతం గిరిజన జనాభా లేదా 67.8 మిలియన్ల అభాగ్యులు సికిల్ సెల్ రుగ్మత బారిన పడ్డట్లు స్పష్టం అవుతున్నది. భారతదేశంలో యంపీ, ఛత్తీస్‌ఘడ్, ఝార?ండ్, ఒడిసా, గుజరాత్, మహారాష్ట్ర లాంటి 17 రాష్ట్రాలు/యూటీల్లో అధికంగా కనిపిస్తున్న సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులు కనిపిస్తున్నారు. వ్యాధి తీవ్రతను గుర్తించిన భారత ప్రభుత్వం "జాతీయ సికిల్ సెల్ రక్తహీనత నిర్మూలన మిషన్"ను తీసుకొని 2047 నాటికి ఈ వ్యాధిని నిర్మూలిం చడానికి పథక రచన చేసి అమలు పరుస్తున్నారు. ఈ మిషన్‌లో భాగంగా 2026 నాటికి 7 కోట్ల గిరిజనులకు నిర్ధారణ పరీక్షలు నిర్వహించడానికి కృషి జరుగుతోంది.


**సికిల్ సెల్ వ్యాధికి కారణాలు:**

జన్యువుల్లో మ్యుటేషన్ లేదా ఒకదానితో మరొకటి మార్పు చెందడం వల్ల హిమోగ్లోబిన్ ఉత్పత్తిలో లోపం జరుగుతుంది. తల్లితండ్రులు ఇద్దరిలో ఇలాంటి జన్యు లోపాలు ఉన్నట్లు అయితే వారి సంతానానికి కూడా సికిల్ సెల్ రుగ్మత సంక్రమి స్తుంది. తల్లితండ్రుల్లో ఒక్కరికి మాత్రమే జన్యు లోపం ఉన్నట్లైతే పిల్లల్లో జన్యు లోపాలు కనిపిం చినప్పటికీ రోగ లక్షణాలు మాత్రం కనిపించకపో వచ్చని తెలుసుకోవాలి. సికిల్ సెల్ వ్యాధులు (హీమోగ్లోబిన్–ఎస్ఎస్, ఎస్ఐ, ఎస్ బీటా–తలసే మియా లాంటివి) పలు రకాలుగా ఉంటాయని, వీటిని త్వరగా గుర్తించడం వల్ల వ్యక్తుల జీవితాల్లో ఆరోగ్యాలను పెంచవచ్చని, ఆరోగ్య సురక్ష గొడుగు పట్టవచ్చని తెలుసుకోవాలి.

–డా: బుర్ర మధుసూదన్‌రెడ్డి, 9949700037

# జమ్మూ కాశ్మీర్‌లో మూడో జోక్యం సహించం

**ట్రంప్‌కు స్పష్టం చేసిన ప్రధాని మోడీ**
**భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ వెల్లడి**



**న్యూఢిల్లీ, జూన్ 18 (నినాదం) :** జమ్మూ కాశ్మీర్ అంశంపై పాకిస్థాన్‌తో జరిపే చర్చల్లో మూడో పక్షం మధ్యవర్తిత్వం అవసరం లేదని.. అలా జరగాలని తాము కోరుకోవడం లేదని భారత్ కుండ బద్దలు కొట్టింది. ఈ విషయాన్ని యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఈ మేరకు భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ బుధవారం న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. జీ 7 సదస్సులో పాల్గొనేందుకు ప్రధాని మోదీ కెనడా వెళ్లారు. ఈ పర్యటనలో భాగంగా యూఎస్ అధ్యక్షుడు ట్రంప్‌కు జమ్మూ కశ్మీర్ అంశంపై ఫోన్ ద్వారా ప్రధాని మోదీ స్పష్టం చేశారని ఆయన వివరించారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో కాల్పుల విరమణ ఒప్పందాన్ని తొలుత తెరపైకి పాకిస్థాన్ తీసుకు వచ్చిందని ఈ సందర్భంగా ట్రంప్‌కు ప్రధాని మోదీ గుర్తు చేసినట్లు వివరించారు. మంగళవారం రాత్రి ప్రధాని మోదీతో ట్రంప్ ఫోన్‌ల్లో మాట్లాడారని చెప్పారు. ఆ క్రమంలో ఆపరేషన్ సిందూర్‌పై ట్రంప్ వివరాలు అడిగినప్పుడు.. అందుకు సంబంధించిన అంశాలను ఆయనకు ప్రధాని మోదీ సోదాహరణగా వివరించారని పేర్కొన్నారు. క్రమంలో జమ్మూ కశ్మీర్ విషయంలో మూడో పక్షం మధ్యవర్తిత్వాన్ని అంగీకరించే ప్రసక్తే లేదని ట్రంప్‌కు మోదీ స్పష్టం చేశారన్నారు. తద్వారా భారత్, పాకిస్థాన్ మధ్య పలు దఫాలుగా చర్చలు జరిపి.. ఇరుదేశాల మధ్య యుద్ధాన్ని తానే నిలువరించా నంటూ ట్రంప్ చేస్తున్న ప్రకటనలకు ప్రధాని మోదీ బలమైన సమాధానం ఇచ్చినట్లు అయిందని విక్రమ్ మిస్రీ వివరించారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం ప్రధాని మోదీ తొలిసారి జాతిని ఉద్దేశించి మాట్లాడుతూ.. పాకిస్థాన్‌లో చర్చలు జరిపే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. పాక్ అక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలను నాశనం చేసి.. ఆ ప్రాంతాన్ని భారత్‌కు తిరిగి ఇవ్వాలని ఆయన స్పష్టం చేసిన విషయం విదితమే. ఏప్రిల్ 22వ తేదీ జమ్మూ కశ్మీర్ అనంతనాగ్ జిల్లాలోని పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది అమాయకులు మరణించారు. ఈ ఘటనకు తామే బాధ్యులమంటూ ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా అనుబంధ సంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్‌పై భారత్ తీవ్ర ఆంక్షలు విధించింది. అదే తరహాలో పాకిస్థాన్ సైతం భారత్‌కు వ్యతిరేకంగా కీలక నిర్ణయాలు తీసుకుంది. దీంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఆ క్రమంలో పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలను ఆపరేషన్ సిందూర్ పేరిట భారత్ సైన్యం దాడులు నిర్వహించి.. ధ్వంసం చేసింది. ఈ దాడుల్లో 100 మందికిపైగా ఉగ్రవాదులు మరణించారు. అనంతరం పాక్ సైతం భారత్ భూభాగంలోని క్షిపణులు, డ్రోనులతో దాడులకు దిగింది. వీటిని భారత్ అడ్డుకున్న సంగతి తెలిసిందే.

# ఇక ఫాస్టాగ్ పాస్‌లు..

**3వేల పాస్‌తో 200 ట్రిప్పులు ఫ్రీ**
**కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రకటన**



**న్యూఢిల్లీ, జూన్ 18 :** ఫాస్టాగ్ యూజర్లకు కేంద్రం గుడ్ న్యూస్ చెప్పింది. కేవలం రూ. 3వేలు రీచార్జ్‌తో ఫాస్టాగ్ వార్షిక పాస్ అందుబాటులోకి తెస్తున్నట్లు ప్రకటించింది. ఈ పాస్ తీసుకుంటే 200 ట్రిప్పుల వరకు ప్రయాణించే అవకాశం ఉన్నట్లు ఈ మేరకు కేంద్ర మంత్రి గడ్కరీ ఒక ప్రకటన విడుదల చేశారు. ఏడాదికి రూ. 3వేలు రీచార్జ్ చేసుకుని దేశంలో ఎక్కడైనా తిరిగే అవకాశం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఆగష్టు 15 నుంచి ఈ విధానాన్ని అమలులోకి తీసుకువస్తున్నట్లు గడ్కరీ ప్రకటించారు. ఇక ఈ పాస్ దేశవ్యాప్తంగా ఏ రహదారిపైన ప్రయాణించినా చెల్లుబాటు అవుతుంది. దేశంలో జాతీయ రహదారులపై నిర్బంధ రహిత ప్రయాణాన్ని లక్ష్యంగా పెట్టుకుని, ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌ను ప్రవేశపెడుతున్నట్లు కేంద్ర మంత్రి ప్రకటించారు. వాణిజ్యేతర, వ్యక్తిగత వాహనాలకు ఈ అవకాశం కల్పిస్తున్నట్లు ఎక్స్‌లో పేర్కొన్నారు. ఫాస్ట్‌ట్యాగ్ అనేది ఒక చిన్న ఎలక్ట్రానిక్ టోల్ కలెక్షన్ సిస్టమ్. ఇది రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ సాంకేతికతను ఉపయోగించి వాహనాల టోల్ రుసుములను ఆటోమేటిక్‌గా చెల్లించడానికి వీలు కల్పిస్తుంది. దీనిని వాహనం విండ్‌స్క్రీన్‌పై అటాచ్ చేసుకుంటారు. టోల్ ప్లాజాల వద్ద ఎక్కువ సేపు ఆగకుండా టోల్ చెల్లించడానికి అనుమతిస్తుంది. అయితే, ఈ ఇయర్ పాస్‌తో టోల్ ప్లాజాల వద్ద వేచి ఉండే సమయం తగ్గిపోతుంది. దీంతో ప్రయాణం మరింత సులభతరం అవుతుంది. అంతేకాకుండా ఆర్థికంగా కూడా ప్రయోజనకరంగా ఉంటుంది.

# పోలీసు ఆంక్షలు జగన్ బేఖాతర్

- పల్నాడు పర్యటనలో అపశృతి
- కాన్వాయ్ ఢీకొని ఒకరు... సొమ్మసిల్లి మరొకరు మృతి
- జగన్ తీరుపై సర్వత్రా విమర్శలు



**పల్నాడు, జూన్ 18(నినాదం న్యూస్):** మాజీ సీఎం, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జిల్లా పర్యటనలో అపశృతి చోటు చేసుకుంది. జగన్ పర్యటనలో అపశృతి చోటు చేసుకుని ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. ఇప్పటికే జగన్ కాన్వాయ్ ఢీకొని ఓ వృద్ధుడు మృతి చెందగా.. ఇప్పుడు మరో వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. సత్తెనపల్లి గడియారం స్తంభం వద్ద ఆ పార్టీకి చెందిన కార్యకర్త సొమ్మసిల్లి పడిపోయాడు. వెంటనే ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే అతడు మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడు సత్తెనపల్లి కి చెందిన జయవర్ధన్ రెడ్డిగా గుర్తించారు. జయవర్ధన్ రెడ్డి సత్తెనపల్లిలో ఆటోమొబైల్ షాపును నిర్వహిస్తున్నాడు. అయితే క్లాక్ టవర్ వద్ద జగన్ రెడ్డి రాకతో ఒత్తిడి పెరిగింది. ఈ సమయంలో అక్కడే ఉన్న జయవర్ధన్ ఊపిరి ఆడక కిందపోయాడు. జగన్ కాన్వాయ్ వెళ్లాక వ్యక్తి పడిపోయి ఉండటాన్ని గుర్తించి తోటి కార్యకర్తలు అతడిని ఆస్పత్రికి తరలించేలోపే మృతి చెందాడని ఆస్పత్రి వర్గాలు చెప్పాయి. కాగా.. బుధవారం ఉదయం ఏటూకూరులో సింగయ్య అనే వృద్ధుడిని వైఎస్ జగన్ ప్రయాణిస్తున్న కాన్వాయ్ ఢీకొట్టింది. దీంతో అతడు మృతిచెందాడు. సత్తెనపల్లి మండలం రెంటపాళ్లకు భారీ కాన్వాయ్‌తో జగన్ బయలుదేరగా.. ఏటుకూరు బైపాస్ వద్ద నడుచుకుంటూ వెళ్తున్న వృద్ధుడు సింగయ్యను జగన్ కాన్వాయ్‌లోని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వృద్ధుడు తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే స్థానికులు అతడిని 108 వాహనంలో ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ సింగయ్య మృతి చెందాడు. అయితే వృద్ధుడిని ఢీకొన్న తర్వాత కూడా జగన్, వైసీపీ నేతలు పట్టించుకోకుండా వెళ్లిపోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. నిబంధనలకు విరుద్ధంగా వందలాది వాహనాలతో బలప్రదర్శన చేస్తూ జగన్ రెంటపాళ్ల వస్తుండగా.. ఇప్పటికి ఇద్దరు వ్యక్తులు మరణించారు. జగన్ తాడేపల్లి నుంచి సత్తెనపల్లి చేరుకుని రెంటపాళ్లకు వెళ్లకముందే ఇద్దరు చనిపోయిన ఘటనపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. జగన్ పర్యటనలో వంద మందికి మాత్రమే అనుమతి ఇస్తామని పోలీసులు చెప్పినప్పటికీ వందలాది వాహనాలతో, వేలాది మంది కార్యకర్తలతో తరలివచ్చి చావులకు కారణం అవడంపై సత్తెనపల్లితో పాటు పల్నాడు జిల్లాకు చెందిన ప్రజలు జగన్‌పై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

SMFG India Credit
SMFG ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ కార్యాలయం: 10వ అంతస్తు, ఆఫీస్ నం. 101,102 & 103, 2 నార్త్ అవెన్యూ, మేకర్ మాక్సిటీ, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (ఈస్ట్), ముంబై - 400051
దాక్యుమెంట్ కనుబడుటలేదు
"మేము, SMFG ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్ వారు DD/MM/YYYన, మా సిబ్బంది పేర్కొన్న తేదీలలో క్రింద పేర్కొన్న రసీదు పుస్తకాలను పోగొట్టుకున్నారని సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేస్తున్నాము.
రసీదు నెం.

| బుక్ నెం. | నుండి | వరకు | తేదీ |
|---|---|---|---|
| R83459 | 2086451 | 2086475 | 13-Dec-21 |
| R132272 | 3306776 | 3306800 | 6-Sep-22 |
| R98560 | 2463976 | 2464000 | 5-Mar-22 |
| R87911 | 2197751 | 2197775 | 17-Nov-21 |
| R95928 | 2398176 | 2398200 | 26-Feb-22 |
| R95924 | 2398076 | 2398100 | 24-Dec-21 |
| R89848 | 2246176 | 2246200 | 9-Nov-21 |
| R97292 | 2432276 | 2432300 | 26-Feb-22 |
| R64008 | 1600176 | 1600200 | 26-Jun-20 |
| R69926 | 1748126 | 1748150 | 16-Dec-20 |
| R94185 | 2354601 | 2354625 | 5-Jan-23 |
| R95902 | 2397526 | 2397550 | 13-Dec-22 |
| R62805 | 1570101 | 1570125 | 13-Dec-22 |
| R91192 | 2279776 | 2279800 | 22-Oct-21 |
| R88918 | 2222926 | 2222950 | 27-Sep-21 |
| R94559 | 2363951 | 2363975 | 28-Jan-22 |
| R130476 | 3261876 | 3261900 | 12-Aug-22 |
| R114742 | 2868526 | 2868550 | 2-Jun-22 |

సదరు రిసీప్టర్ రసీదు పుస్తకం కనుగొనబడితే, దానిని వెంటనే క్రింద పేర్కొన్న చిరునామాకు తిరిగి పంపాలని మేము కోరుతున్నాము. పోగొట్టుకున్న రసీదు(లు)ను దుర్వినియోగం చేయవద్దని ప్రజలను ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాము మరియు పోగొట్టుకున్న రసీదు(లు)తో సంబంధం ఉన్న ఏదైనా అనధికార ఉపయోగం లేదా మోసపూరిత కార్యకలాపాలకు SMFG ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్ బాధ్యత వహించదు. కనుగొన్నచో క్రింది చిరునామాకు అప్పగించగలరు.
SMFG ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్ (గ్రామ్ శక్తి), నెం.7వ అంతస్తు, 703 & 704, ఆదిత్య ట్రేడ్ సెంటర్, అమీర్‌పేట్, హైదరాబాద్-500038
ప్రదేశం: హైదరాబాద్
తేదీ: 19-06-2025
సం/- అధీకృత అధికారి
SMFG ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్

## జగన్ పర్యటనలో మాజీ మంత్రి అంబటి హల్‌చల్

- బారికేడ్లు విసిరి.. పోలీసులపై దురుసు ప్రవర్తన
- అంబటిని ఘాటుగా హెచ్చరించిన పోలీసులు



**పల్నాడు, జూన్ 18(నినాదం న్యూస్):** మాజీ సీఎం జగన్ పల్నాడు పర్యటనలో.. మాజీ మంత్రి అంబటి రాంబాబు రెచ్చిపోయారు. రోడ్డుపై అడ్డంగా ఉన్న బారికేడ్‌లను విసిరిపడేశారు. అంతేకాకుండా, అడ్డుకోబోయిన పోలీసులపై కూడా దౌర్జన్యంగా ప్రవర్తించారు. దీంతో డీఎస్పీ నాగేశ్వరరావు ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తే తాట తీస్తామని హెచ్చరించారు. పిచ్చి వేశాలు వేస్తే అరెస్ట్ చేస్తామన్నారు. బారికేడ్‌లు తొలగింపుపై మండిపడిన డీఎస్పీ అంబటిపై చర్యలు తీసుకుంటామన్నారు.వైసీపీ అధినేత జగన్ పల్నాడు పర్యటనలో ఆందోళనకర పరిస్థితులు కనిపించాయి. సత్తెన్నపల్లి పట్నంలో ఓ సీఐపై వైసీపీ మూకలు దౌర్జన్యం చేశారు. అంతేకాకుండా, ఆర్టీసీ బస్సుపై దాడి చేశారు. పల్నాడు, గుంటూరు జిల్లా సరిహద్దులో పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్ల వద్ద మాజీ మంత్రి అంబటి హల్‌చల్ చేశారు. బారికేడ్లను ఎత్తివేసి వీరంగం సృష్టించారు. నిబంధనలకు విరుద్ధంగా అంబటి ర్యాలీ చేయగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో రెచ్చిపోయిన అంబటి బారికేడ్లను రోడ్డుపై నుంచి తోసిపడేశారు. మాజీ మంత్రి, అతని సోదరుడు మురళి కలిసి రోడ్డుపై అడ్డంగా పెట్టి ఉన్న బారికేడ్‌లు విసిరిపడేశారు. వీరిని అడ్డుకోబోయిన పోలీసులపై అంబటి రాంబాబు దౌర్జన్యంగా ప్రవర్తించారు. పోలీసులతో వాగ్వాదానికి దిగారు. అంతేకాకుండా ఏకంగా పోలీసులకే అంబటి సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. ఆపై అంబటి సోదరులు బారికేడ్‌లు తొలగించి వైసీపీ కార్యకర్తలను ముందుకు పంపించారు. కాగా.. జగన్ రెడ్డి పల్నాడు పర్యటన మొత్తం అరాచకాలు, దౌర్జన్యాలతో ముందుకు సాగుతోంది. సత్తెన్నపల్లి పట్నంలో ఓ సీఐపై వైసీపీ మూకలు దౌర్జన్యం చేసి అతడిని నెట్టివేయగా.. మరోవైపు ఆర్టీసీ బస్సుపై జెండా కర్రలతో దాడి చేశారు. పల్నాడు, గుంటూరు జిల్లా సరిహద్దులో పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్ల వద్ద మాజీ మంత్రి హల్‌చల్ చేశారు. బారికేడ్లను తోసివేసి.. ఆంక్షలు విధించిన పోలీసులపై దౌర్జన్యం చేస్తూ వైసీపీ కేడర్‌ను సత్తెనపల్లి వైపు వెళ్లేలా వీరంగం సృష్టించారు. నిబంధనలకు విరుద్ధంగా అంబటి భారీ ర్యాలీగా రావడంతో పోలీసులు అడ్డుకున్నారు. దీంతో రెచ్చిపోయిన అంబటి.. పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లను రోడ్డుపై నుంచి తోసిపడేశారు. జగన్ పల్నాడులోకి ప్రవేశించాక.. ఆయనతో పాటు వచ్చిన కార్యకర్తలు, కేడర్ వాహనాలను పల్నాడు వద్ద బార్డర్‌లో బారికేడ్లు పెట్టి నిలిపివేశారు. అదే రోడ్డులో వస్తున్న అంబటి రాంబాబు, అతని సోదరుడు అంబటి మురళి.. పోలీసులతో వాగ్వాదానికి దిగారు. వారిద్దరినీ పంపిస్తామని పోలీసులు చెప్పినప్పటికీ బారికేడ్లను స్థానిక నేతలతో కలిసి సోదరులు ఇద్దరు బారికేడ్లను లాగిపడేస్తూ పోలీసులతో దురుసుగా ప్రవర్తించారు. నర్సరావుపేట డీఎస్పీ నాగేశ్వరరావుకు పోలీసుల అంతు తేలుస్తాం అంటూ వార్నింగ్ ఇచ్చారు. కొద్ది రోజుల క్రితం వైసీపీ చేపట్టిన వెన్నుపోటు దినోత్సవంలో కూడా పట్టాభిపురం సీఐపై కూడా అంబటి రాంబాబు ఇదే విధంగా దురుసుగా ప్రవర్తించిన విషయం తెలిసిందే. పోలీసుల పట్ల అంబటి రాంబాబు ప్రవర్తిస్తున్న తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

## మద్యం కేసులో కీలక పరిణామం

- చెవిరెడ్డి పేరును ఎఫ్ఐఆర్‌లో చేర్చిన పోలీసులు
- చెవిరెడ్డి కుమారుడు మోహిత్ రెడ్డిని ఏ39గా నమోదు



**అమరావతి, జూన్ 18 (నినాదం న్యూస్):** ఏపీ మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో ఏ38గా మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పేరును పోలీసులు ఎఫ్ఐఆర్‌లో చేర్చారు. ఇప్పుడు తాజాగా చెవిరెడ్డి కుమారుడు మోహిత్ రెడ్డిని ఏ39గా చేర్చుతూ బుధవారం కోర్టుకు మెమో పంపారు. మోహిత్ రెడ్డితో పాటు మరో మాజీ ఎంపీని కూడా నిందితుడిగా చేర్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్ నుంచి తీసుకువచ్చిన డబ్బును చెవిరెడ్డి అందుకున్నట్టు సిట్ వద్ద ఆధారాలు ఉన్నాయి. మద్యం కమిషన్లను ఎన్నికల్లో అభ్యర్థులకు పంపిణీ చేశారని ఇప్పటికే సిట్ నిర్ధారించింది. ఈ డబ్బు అందుకున్న చెవిరెడ్డి ఆ మొత్తాన్ని కొంతమందికి పంపిణీ చేసినట్టు సిట్ వద్ద సమాచారం ఉంది. ఇందులో కొంత చంద్రగిరి నుంచి పోటీ చేసిన తన కుమారుడు మోహిత్ రెడ్డికి ఇచ్చినట్టు సిట్ గుర్తించింది. మరి కొంత డబ్బును గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన మరో మాజీ ఎంపీకు ఇచ్చినట్టు సిట్ వద్ద ఆధారాలు ఉన్నాయి. ఆ మాజీ ఎంపీని కూడా సాయంత్రంలోపు ఎఫ్ఐఆర్‌లో చేర్చే అవకాశం ఉంది. కాగా.. ఈ కేసులో ఇప్పటికే మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి, ఆయన సన్నిహితుడు వెంకటేష్ నాయుడును బెంగళూరులో సిట్ అధికారులు అరెస్ట్ చేశారు.వారిద్దరినీ విజయవాడ తీసుకువచ్చిన అధికారులు.. సిట్ కార్యాలయంలో ప్రశ్నిస్తున్నారు. బెంగళూరు నుంచి ప్రయాణం చేసి రావడంతో కొద్దిసేపు విశ్రాంతి ఇచ్చిన అనంతరం చెవిరెడ్డిపై అధికారులు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. మరోవైపు చెవిరెడ్డి రెండో కుమారుడు విజయవాడలోని సిట్ కార్యాలయానికి వచ్చారు. న్యాయవాదులతో కలిసి సిట్ ఆఫీస్‌కు వచ్చారు హర్షిత్ రెడ్డి. అయితే న్యాయవాదులను మాత్రమే లోనికి వెళ్లేందుకు అనుమతి ఇచ్చిన సిట్.. హర్షిత్ రెడ్డికి మాత్రం అనుమతి నిరాకరించారు. కాగా.. మద్యం కుంభకోణం కేసులో ఇప్పటి వరకు ఏడుగురిని సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. కేసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, సజ్జల శ్రీధర్ రెడ్డి, దిలీప్, చాణుక్య, ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్పలను సిట్ అరెస్ట్ చేసి.. కస్టడీలోకి తీసుకుని విచారించింది కూడా. వారి నుంచి వచ్చిన సమాచారం మేరకు మిథున్ రెడ్డి పాత్ర కూడా చాలా ప్రముఖంగా ఉన్నట్లు నిర్ధారించారు. అయితే ఆయన హైకోర్టులో ముందస్తుగా బెయిల్ పిటీషన్ వేయడంతో వాదనలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో రూ.5 కోట్లు మిథున్ రెడ్డి ఖాతాలో జమచేసినట్లు సిట్ అధికారులు గుర్తించి ఆ వివరాలను హైకోర్టుకు సమర్పించారు. ఈ పరిణామాల నేపథ్యంలో అనూహ్యంగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పేరు తెరపైకి వచ్చింది.

కేసిరెడ్డితో మాజీ ఎమ్మెల్యే పలు దఫాలుగా సమావేశం అవడంతో పాటు ఎన్నికల ముందు కేసిరెడ్డి నుంచి కొన్ని కోట్లు తీసుకున్నట్లు సిట్ గుర్తించింది. ఒంగోలు ఎంపీగా పోటీ చేసిన సమయంలో, అతడి కుమారుడు ఎమ్మెల్యేగా పోటీ చేసిన సమయంలో, మాజీ ఎంపీకి కూడా డబ్బులు పంపిణీ చేయడంలో చెవిరెడ్డి పాత్ర ఉన్నట్లు సిట్ అధికారులు నిర్ధారించారు. మొత్తం విచారణ జరిపిన అనంతరం ఆధారాలు సేకరించిన సిట్.. చెవిరెడ్డి, ఆయన సన్నిహితుడు వెంకటేష్ నాయుడిని అరెస్ట్ విజయవాడకు తీసుకువచ్చి కార్యాలయంలో విచారణ చేస్తున్నారు.

## ఫాస్టాగ్ పాస్‌ల ఆలోచన భేష్

- గడ్కరీ ప్రకటనను స్వాగతించిన పవన్‌కళ్యాణ్



**అమరావతి, జూన్ 18(నినాదం న్యూస్):** ఫాస్టాగ్ పాస్‌ల ఆలోచనను ఎపి డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ స్వాగతించారు. ఇదో మంచి ముందడుగని అన్నారు. జాతీయ రహదారులపై ప్రయాణించే వాహన దారులకు ఉపశమనం కలిగించేలా ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌ల వ్యవస్థను ప్రవేశపెట్టనున్నట్లు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించడంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. భారత రహదారి మౌలిక సదుపాయాల ప్రస్థానంలో దీన్నో గేమ్ ఛేంజర్‌గా ఆయన అభివర్ణించారు. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. ఈ నిర్ణయంతో ఫాస్టాగ్ వార్షిక పాస్ తీసుకురావాలన్న ప్రయాణికుల దీర్ఘకాలిక డిమాండ్‌కు పరిష్కారం లభించినట్లవుతుందని పేర్కొన్నారు. టోల్ చెల్లింపులను సరళీకృతం చేస్తూ.. ప్రయాణ ఖర్చులను గణనీయంగా తగ్గించడం ద్వారా ప్రైవేటు వాహన యజమానులకు ఉపశమనం కలిగించేలా ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌లను అమలులోకి తీసుకొస్తున్నందుకు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రూ.3వేల వార్షిక పాస్‌తో వాహనదారులకు ఆర్థిక ఉపశమనం కలగడం మాత్రమే కాదు.. దేశ వ్యాప్తంగా సున్నితమైన, వేగవంతమైన, వివాద రహిత హైవే ప్రయాణం సాకారమవుతుందన్నారు. దీని ద్వారా టోల్ ఎ÷-లాజాల సమీపంలో నివసిస్తూ రెగ్యులర్‌గా ప్రయాణించే వారికి ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. వారికి సమయంతో పాటు భారం కూడా తగ్గుతుంద న్నారు. ఈ నిర్ణయం నితిన్ గడ్కరీకి మోదీ సారథ్యంలోని ప్రజా పాలన పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌లను ఆగస్టు 15 నుంచి అందుబాటులోకి తీసుకురానున్నట్లు కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించిన విషయం తెలిసిందే. రూ.3 వేలు చెల్లించి ఈ పాస్ తీసుకోవాల్సి ఉంటుందని ఆయన 'ఎక్స్'లో చేసిన పోస్టును పవన్ రీట్వీట్ చేస్తూ పైవిధంగా స్పందించారు. అయితే కార్లు, జీపులు, వ్యాన్లు వంటి నాన్-కమర్షియల్ వాహనాలకు వర్తించేలా కేంద్రం ప్రకటించిన ఈ పాస్‌కు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియరాలేదు. పలు నిబంధనలు ఉండే అవకాశముంది.

## నా ఫోన్ ట్యాపింగ్ నిజం

- విచారణకు ఎక్కడికైనా వస్తా
- మీడియాతో పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల



**విశాఖపట్టణం, జూన్ 18 (నినాదం న్యూస్):** తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ జరిగిందనేది పచ్చి నిజమని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. తన ఫోన్‌తో పాటు భర్త, దగ్గర వాళ్ల ఫోన్లను ట్యాప్ చేశారని ఆరోపించారు. విశాఖపట్నం విమానాశ్రయం వద్ద మీడియాతో మాట్లాడుతూ ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు.'ఫోన్ ట్యాప్ జరిగినట్లు స్వయంగా వైవీ సుబ్బారెడ్డి నిర్ధరించారు. ఆనాడు ట్యాపింగ్ జరిగిన నా ఆడియో ఒకటి నాకే వినిపించారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో విచారణకు ఎక్కడికి రమ్మన్నా వస్తా. తెలుగు రాష్ట్రాల సీఎంలు రేవంత్‌రెడ్డి, చంద్రబాబు ఫోన్ ట్యాపింగ్ విషయంలో విచారణ వేగవంతం చేయాలి. ఆనాడు జగన్, కేసీఆర్ మధ్య ఉన్న సంబంధం చూసి రక్త సంబంధం కూడా చిన్నబోయింది. ఫోన్ ట్యాపింగ్.. తెలంగాణలో నన్ను రాజకీయంగా, ఆర్థికంగా అణగదొక్కేందుకు ఆ ఇద్దరు కలిసి వేసిన స్కెచ్. కేసీఆర్ కోసం జగన్ నన్ను తొక్కి పెట్టాలని చూశారు. ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు తెలిస్తే మీరు ఏం చేశారు అని నన్ను అడగొచ్చు. ఆనాడు ఉన్న పరిస్థితులు వేరు. అప్పుడు జగన్, కేసీఆర్ చేసినవి అరాచకాలు. వీరి అరాచకాలతో పోలిస్తే ఫోన్ ట్యాపింగ్ చిన్నది. నేను జగన్‌కు తోడబుట్టిన చె÷-లెల్ని. ఆ విషయం మరిచి నేను ఆర్థికంగా, రాజకీయంగా ఎదగకూడదు అని కుట్ర చేశారు. నా భవిష్యత్తును పాతిపెట్టాలని ఎన్నో చేశారు. నాకు మద్దతు పలికిన వాళ్లను బెదిరించారు. రాజకీయంగా నా వాళ్లు రానివ్వకుండా చేశారు. నేను తెలంగాణలో పార్టీ పెట్టడంలో జగన్‌కు ఏ సంబంధం లేదు. కేసీఆర్ కోసం నన్ను తొక్కి పెట్టాలని చూశారు. నా చుట్టూ పరిస్థితులను కష్టతరం చేశారు. నా ప్రతి పోరాటానికి అడ్డుపడ్డారు.' అని షర్మిల అన్నారు.

## కమ్మ వాళ్ళు మా పార్టీలో ఉంటే నీకేమైనా అభ్యంతరమా..

- జగన్ ఫైర్



**అమరావతి, జూన్ 18 (నినాదం న్యూస్):** రెంటపాళ్ల పర్యటనలో మాజీ సీఎం జగన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏం పాపం చేశారని నాగమల్లేశ్వరరావును చంపారని మండిపడ్డారు. కమ్మవాళ్లు వైసీపీలో ఉంటే మీకేమైనా అభ్యంతరమా? అని ప్రశ్నించారు. నీకు ఊడిగం చేయడానికి కమ్మవాళ్లు పుట్టారు అనుకుంటున్నావా అని ప్రశ్నించారు. కమ్మవాళ్లు చంద్రబాబుకు వ్యతిరేకంగా మాట్లాడితే వెంటాడి, హింసించి జైల్లో పెడుతున్నాడని మండిపడ్డారు. తప్పుడు కేసులు సృష్టించి వాళ్లను ఆత్మహత్య చేసుకునేలా చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ నేత కమ్మసామాజిక వర్గానికి చెందిన వల్లభనేని వంశీని అక్రమ కేసులతో వేధిస్తున్నారని అన్నారు. ఒక కేసులో బెయిల్ వచ్చేసరికి మరో కేసు పెట్టి వేధిస్తున్నారని మండిపడ్డారు. ఆయనను జైలులో పెట్టి రెండు నెలలు దాటిపోయిందని అన్నారు. ఏం పాపం చేశారని వంశీ, కొడాలి నానిపై కేసులు పెట్టారని ప్రశ్నించారు. కమ్మ సామాజికవర్గానికి చెందిన కొడాలిని కూడా వేధిస్తున్నారని అన్నారు. మీరు మీతో పాటు కొన్ని ఛానళ్లు రాష్ట్రాన్ని దోచుకోవడం.. దోచుకున్న దాన్ని పంచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పులను ఎత్తి చూపితే వెంటాడి చంపుతావా అంటూ మండిపడ్డారు.

## రప్పా రప్పా నరుకుతాం..

- జగన్ పర్యటనలో వివాదాస్పద ఫ్లకార్డులు



**పల్నాడు, జూన్ 18(నినాదం న్యూస్):** మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి పల్నాడులోని రెంటపాళ్ల గ్రామంలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా భారీగా అభిమానులు, కార్యకర్తలు అక్కడకు చేరుకున్నారు. కాగా జగన్ పర్యటనలో కొందరు వివాదాస్పద ఫ్లకార్డులను ప్రదర్శించారు. పుష్ప సినిమా డైలాగులను ఫ్లకార్డులపై ప్రదర్శించారు. జగన్ వస్తాడు..అంతుచూస్తాడు అంటూ ఫ్లకార్డులు ప్రదర్శించారు. అంతేకాకుండా గంగమ్మతల్లి జాతరలో వేట తలలు నరికినట్టు నరుకుతం ఒక్కొక్కడిని అంటూ జగన్ ఫోటోలతో ఉన్న ఫ్లకార్డులు ప్రదర్శించారు. ప్రస్తుతం అవి సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీంతో మంత్రి నారా లోకేష్ సైతం ఫ్లకార్డులపై ఎక్స్ పోస్టులో స్పందించారు. యథా అధినేత..తథా నాయకులు, కార్యకర్తలు అని పేర్కొన్నారు. వైసీపీ సైకోలను తయారు చేసే ఫ్యాక్టరీగా మారిందని అభిప్రాయపడ్డారు. ప్రజలు ప్రతిపక్షంలో కూర్చోబెట్టినా వైసీపీ పద్ధతి మారలేదన్నారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసేలా వ్యవహరించడం దారుణం అని ప్రజాపాలనలో ఇలాంటి చర్యలను ఉపేక్షించబోమని హెచ్చరించారు.

## 17మంది ఖైదీలకు విముక్తి

- సత్ప్రవర్తన మీద విడుదల చేస్తూ ఆదేశాలు



**అమరావతి, జూన్ 18(నినాదం న్యూస్):** రాష్ట్ర వ్యాప్తంగా పలు జైళ్లలో యావజ్జీవ కారాగార శిక్ష అనుభవిస్తోన్న 17 మంది సత్ప్రవర్తన కలిగిన ఖైదీలను విడుదల చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం.. జైళ్లశాఖ ఎంపిక చేసిన 17 మంది సత్ప్రవర్తన కలిగిన ఖైదీల జాబితా రూపొందించగా దాన్ని హోం శాఖ పరిశీలన అనంతరం మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. 2025 ఫిబ్రవరి 1 వరకు నిర్ణీత కాలంలో శిక్ష అనుభవిస్తోన్న ఖైదీలను విడుదల చేయాలని నిర్ణయించారు. జీవిత ఖైదీల మిగిలిన శిక్షను షరతులకు లోబడి రద్దు చేస్తున్నట్లు ప్రభుత్వం ఆదేశాల్లో తెలిపింది. ఖైదీల ముందస్తు విడుదలకు రూ.50 వేల వ్యక్తిగత బాండ్ సమర్పించాలని షరతు విధించింది. విడుదలైన తర్వాత ఖైదీలు శిక్ష పూర్తయ్యే వరకు పోలీస్ స్టేషన్‌లో హాజరు కావాలని ఆదేశాల్లో స్పష్టం చేసింది. 3 నెలలకు ఒకసారి ప్రొబేషన్ అధికారి ముందు హాజరు కావాలని నిర్దేశించింది. విడుదలైన ఖైదీలు ఏదైనా నేరానికి పాల్పడితే తిరిగి అరెస్టు చేయాలని ప్రభుత్వం ఆదేశాల్లో స్పష్టం చేసింది.

## టీటీడీకి హైదరాబాద్ వాసి భారీ విరాళం



**తిరుమల, జూన్ 18(నినాదం న్యూస్):** తిరుమల తిరుపతి దేవస్థానికి మరో భారీ విరాళం అందింది. హైదరాబాద్‌కు చెందిన శ్రీనివాస్ అనిదుర్ద్ రూ. 10 లక్షల విరాళం ప్రకటించారు. ఈ మేరకు ఆయన తరపున విరాళం అందజేశారు. టీటీడీ ఈవో వెంకయ్య చౌదరిని రఘువేంద్ర అనే వ్యక్తి కలిసి రూ. 10 లక్షల డీడీ చెక్కును అందజేశారు. కాగా తిరుమల శ్రీవారి ప్రతినిత్యం భారీగా విరాళాలు అందుతున్నాయి. భక్తులు మొక్కులు తీర్చుకుని నగదు, బంగారం, డాలర్ల రూపంలో వెంకటేశ్వరస్వామికి విరాళాలు అందజేస్తున్నారు. ఈ మేరకు భక్తుల కానుకుల రూపంలో టీటీడీకి నిత్యం రూ. 2.5 కోట్ల నుంచి రూ.3.5 కోట్ల మేరకు ఆదాయం వస్తోంది.

## నాగమల్లేశ్వరరావు విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీ సీఎం జగన్

**పల్నాడు, జూన్ 18(నినాదం న్యూస్):** మాజీ సీఎం జగన్ పల్నాడులోని రెంటపాళ్ల గ్రామంలో ఆత్మహత్య చేసుకున్న వైసీపీ కార్యకర్త నాగమల్లేశ్వర రావు విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం నాగమల్లేశ్వర రావు కుటుంబాన్ని పరామర్శించి మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఎలాంటి దారుణ పరిస్థితులు ఉన్నాయో చెప్పడానికి కోర్లకుంట నాగమల్లేశ్వరరావు కుటుంబానికి జరిగిన అన్యాయమే నిదర్శనం అని అన్నారు. ఏపీలో సంక్షేమం, అభివృద్ధి ఏవీ లేవని కేవలం రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని వ్యాఖ్యానించారు. ఎన్నికల ఫలితాల వేళ తమకు అనుకూలమైన పోలీసులను నియమించుకున్నారని ఆరోపించారు. కూటమిని గెలిపించుకునేందుకు అన్యాయాలు చేశారని, ఆ విషయం ఈ ప్రాంతం వాళ్లందరికీ తెలుసని చెప్పారు. నాగమల్లేశ్వరరావు రెంటపాళ్ల ఉపసర్పంచ్ కాగా అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ రోజున జనసేన, టీడీపీ నేతల తప్పుడు ఆరోపణలతో పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్లారని అన్నారు. అక్కడ పోలీసులు ఆయనను ఘోరంగా అవమానించారని తెలిపారు. ఊరి విడిచి వెళ్లకుంటే రౌడీ షీట్ తెరుస్తామని సీఐ వార్నింగ్ ఇచ్చారని ఆరోపించారు. పోలీసుల వేధింపుల వల్లే ఆయన ఆత్మహత్య చేసుకున్నారని అన్నారు. వాళ్ల ఇంటిపై దాడి చేసినా పోలీసులు కేసు నమోదు చేయలేదని చెప్పారు. ఆయన కుటుంబం ఇంకా బాధలోనే ఉందని, చంద్రబాబు వీరి కుటుంబానికి ఏమని సమాధానం చెబుతారని ప్రశ్నించారు.


## రేణిగుంట విమానాశ్రయానికి శ్రీ వేంకటేశ్వర విమానాశ్రయంగా పేరుకు సిఫార్స్



**తిరుమల, జూన్ 18(నినాదం న్యూస్):** తిరుపతిలోని రేణిగుంట విమానాశ్రయానికి శ్రీవేంకటేశ్వర అంతర్జాతీయ విమానాశ్రయంగా పేరుగా మార్చాలని టీటీడీ పాలకవర్గం కేంద్ర విమానయానశాఖకు సిఫార్సు చేయనున్నట్లు టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు వెల్లడించారు. టీటీడీ ధర్మ కర్తల మండలిలో తీసుకున్న నిర్ణయాలను వివరించారు. తిరుమలకు ఐకానిక్‌గా విమానాశ్రయానికి ఆధ్యాత్మిక శోభను తీసుకొచ్చేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇటీవల కర్ణాటక సీఎం, డిప్యూటీ సీఎంలను కలిసిన సందర్భంగా వారి అభ్యర్థన మేరకు బెంగుళూరులోని ప్రధాన ప్రాంతంలో శ్రీవారి ఆలయం నిర్మించాలని నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. ఇందుకు కావాల్సిన 47 ఎకరాల స్థలాన్ని కర్ణాటక ప్రభుత్వం కేటాయించగానే ఆలయం నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్‌డీ కుమార స్వామి కేంద్ర ప్రభుత్వం నుంచి టీటీడీకి 100 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించేందుకు ముందుకు రావడంతో త్వరలోనే బస్సులను తిరుమలకు తీసుకొస్తామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తిరుపతిలో ఏర్పాటు చేయనున్న సీఎస్ఐఆర్ ల్యాబ్‌కు లీజు పద్ధతిలో టీటీడీ స్థలాన్ని కేటాయించానున్నామని తెలిపారు. న్యూఢిల్లీలోని ప్రతిష్టాత్మక టీటీడీ కళాశాలను ఆధునీకరించనున్నట్లు పేర్కొన్నారు. టీటీడీలోని లెక్చరర్ పోస్టుల భర్తీని నిలిపివేయాలని ఏపీపీఎస్సీకి సిఫార్సు చేయన్నుట్లు వివరించారు. ఇప్పటికే పని చేస్తున్న 200 మంది కాంట్రాక్ట్ లెక్చరర్ల సమస్యను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

## సంతకాలు పెట్టాలని ఒత్తిడిచేశారు..

- చెవిరెడ్డి సంచలన వ్యాఖ్యలు



**అమరావతి, జూన్ 18 (నినాదం న్యూస్):** లిక్కర్ కేసులో వైసీపీ మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. అరెస్ట్ తరవాత ఆరోగ్య పరీక్షల కోసం ఆస్పత్రికి తీసుకువెళ్లగా అక్కడ మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాక్యలు చేశారు. నోటీసులు ఇవ్వకుండానే తనను అరెస్ట్ చేశారని మండిపడ్డారు. ఎప్పుడు పిలిచినా విచారణకు వస్తానని చెప్పినట్టు తెలిపారు. విచారణకు సహకరిస్తానని చెప్పినా బలవంతంగా అరెస్ట్ చేశారని అన్నారు. ఎఫ్ఐఆర్ లేకుండా లుకౌట్ నోటీసులు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. వాళ్లు చెప్పినట్టు సంతకాలు పెట్టాలని ఒత్తిడి చేశారన్నారు. అక్రమ కేసులపై పోరాటం చేస్తానని మండిపడ్డారు. ఇదిలా ఉంటే వైసీపీ హయాంలో వేల కోట్ల మద్యం కుంభకోణం జరిగినట్టు ఆరోపణలు ఉన్నాయి. డిస్టిలరీలు, మద్యం సరఫరా కంపెనీల నుండి వేల కోట్లు దోచేశారనే ఆరోపణలు ఉండగా అందులో కొంతడబ్బును వైసీపీ ఎన్నికల ప్రచారం కోసం ఖర్చు చేసిందని సిట్ గుర్తించింది. ఈ వ్యవహారంలో చెవిరెడ్డి పాత్ర ప్రధానంగా ఉందని పోలీసులు ఆయనకు లుక్ అవుట్ నోటీసులు జారీ చేసి అదుపులోకి తసీకున్నారు.

# కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు

- బడి ఈడు పిల్లల్ని పాఠశాలకు పంపించాలి
- సనాతన ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ సుధారాణి
- ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బ్యాగుల పంపిణీ



**సత్తుపల్లి, జూన్ 18(నినాదం న్యూస్) :** కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, చదువు ఒక్కటే కాకుండా క్రీడల్లోనూ విద్యార్థులు రాణించాలని సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, సనాతన ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ కొనకళ్ల సుధారాణి అన్నారు.సత్తుపల్లి మండలంలోని కొమ్ముగూడెం మండల పరిషత్ పాఠశాలలో 41 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరినీ తల్లిదండ్రులు పాఠశాలకు పంపించాలన్నారు. విద్యతోనే వికాసం కలుగుతుందని, ఈ విషయాన్ని పిల్లల తల్లిదండ్రులు గుర్తెరగాలి అన్నారు. అనంతరం ఆమె పిల్లలతో చిన్న చిన్న ఆరోగ్య సలహాలు చెప్తూ చదువు విలువ గురించి, పర్యావరణ పరిరక్షణకై మొక్కలు వేయాలని చెప్పి పాఠశాల ఆవరణలో పిల్లలతో కలిసి మొక్క నాటారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ మధు, యం. ఇ.ఓ శ్రీ ఎన్ రాజేశ్వరరావు పాల్గొన్నారు.

# చీఫ్ సెక్రటరిని కలిసిన టీఎన్జీవో నాయకులు



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్18 (నినాదం న్యూస్) :** ఇటీవల రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన రామకృష్ణారావును టీఎన్జీవోలు మర్యాదపూర్వకంగా కలిసారు. రాష్ట్ర సచివాలయంలో బుధవారం తెలంగాణ టీఎన్జీవో అధ్యక్షతన రాష్ట్ర ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజిబ్ హుస్సెన్, నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్, ఇతర కార్యవర్గ సభ్యులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఉద్యోగుల సమస్యలపై నిర్ణయించిన దాని ప్రకారంగా ఆర్థికేతర అంశాల అమలు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ కొరకు పునర్వ్యవస్థీకరణ కమిటీను వెంటనే వేయాలని, ఆర్థిక అంశాల అమల్లో భాగంగా ప్రతినెల 700 కోట్ల పెండింగ్ బిల్లులు ఉద్యోగుల ఖాతాలో జమ చేస్తామని తెలిపిన విషయాన్ని గుర్తు చేస్తూ అట్టి ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని తెలిపారు. సానుకూలంగా స్పందించిన చీఫ్ సెక్రటరి సమస్యలన్నింటి అతి త్వరలో పరిష్కరిస్తామని తెలిపినందుకు టీఎన్జీవో రాష్ట్ర శాఖ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. సీఎస్ ను కలిసిన వారిలో టీఎన్జీవో రాష్ట్ర సహాధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, హైదరాబాద్ సిటీ అధ్యక్షులు శ్రీకాంత్, కేంద్ర కార్యవర్గ సభ్యులు కొండల్ రెడ్డి, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపీపై దాడి కుట్రలో భాగమే

- విలేకరుల సమావేశంలో జిల్లా ఆర్ఎంపీ, పీఎంపీల నాయకుల వెల్లడి




**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 18 (నినాదం న్యూస్) :** తమ డిమాండ్ల సాధన కోసం చేపట్టిన ర్యాలీలో జరిగిన దాడి సంఘటన కుట్రలో భాగమేనని ఆర్.ఎం.పి, పి.ఎం.పి ల నాయకులు ఆరోపించారు. బుధవారం నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 16వ తేదీన శాంతియుతంగా నిర్వహిస్తున్నా ర్యాలీలో జరిగిన సంఘటన తమకు ఆందోళన కలిగించింది అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా 429 జీవో ప్రకారం గ్రామీణ వైద్యులకు శిక్షణ కల్పించి వైద్యులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాలలో ఆర్ఎంపీ పి ఏం పిలపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తమలోని ఐక్యతను చూసి ఒర్వలేని కొందరు శాంతియుతంగా చేస్తున్నా ర్యాలీని భగ్నం చేసేందుకు కుట్రపూరితంగా కొందరు నాయకులు మహిళను రెచ్చగొట్టి తమ పైకి ఉసిగొల్పారని ఆరోపించారు. డిచ్ పల్లి మండల కేంద్రంలో ఆర్ఎంపీ వైద్యుడుగా కొనసాగుతున్న అశోక్ పై మహిళ దాడి చేయడం హేయమైన చర్యని తాము ఈ సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. తామంతా డాక్టర్ అశోక్ కు మద్దతుగా జిల్లా సీపీకి ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. ఈ విలేకరుల సమావేశంలో బోధన్ ఆర్ఎంపీ, పిఎంపిల అధ్యక్షులు రాజా గోపాల్ చారి, ఆర్మూర్ శ్రీనివాస్, చందు, సాయిలు, ఖలీల్,అజార్, మోస్రా గంగారెడ్డి, బొడ్డుల మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్‌లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ

- ఆనందం వ్యక్తం చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు
- కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ జువ్వాడి నర్సింగరావు



**మల్లాపూర్, జూన్ 18 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి ఇటీవల ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో కలిసి ప్రొసిడింగ్ పత్రాలను అందజేశారు. మల్లాపూర్ మండల కేంద్రంలోని లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి బుధవారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు భూమి పూజ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేయడం ఆనందంగా ఉందని, ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు అందుకున్న లబ్ధిదారులు ఎన్నో ఏండ్లుగా ఎదురు చూస్తున్న వారి కళ నెరవేరుతుండంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు ఏలాల జలపతి రెడ్డి, ఏఎంసి చైర్మన్ అంతడుపుల పుష్పలత నర్సయ్య, పుండ్ర శ్రీనివాస్, పోతు శేఖర్, కోటగిరి ఆనంద్, నూతిపెల్లి రాజం, కొత్త దాంరాజ్ పల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బద్దం సుధాకర్, నిగ రవి, ఉత్కం హన్మంతు, మాజీ సర్పంచ్ గజ్జి గంగా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మనో సంకల్పంతో అంగవైకల్యాన్ని జయించాలి

- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్







**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 18 (నినాదం న్యూస్) :** స్నేహ సొసైటీ ఆధ్వర్యంలో న్యూ అంబేద్కర్ భవన్ లో నిర్వహించిన వికలాంగుల బడి బాట కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా అర్బన్ శాసన సభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు వికలాంగుల బడి బాట కార్యక్రమంతో అంగవైకల్యం ఉన్న విద్యార్థులలో, తల్లితండ్రులలో మనో శక్తి పెంపొందించే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న స్నేహ సొసైటీ వారిని అభినందించారు. శరీరానికి ఉన్న అంగవైకల్యాన్ని మనో సంకల్పంతో జయించి విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగలన్నారు. విద్య ఒక్కటే విద్యార్థుల జీవితాలను తీర్చి దిద్దుతుందని వెల్లడించారు. విద్యతో పాటు వివిధ రంగాలలో ఉన్నత శిఖరాలను సాధించిన సుధా చంద్రన్, లూయి బ్రెయిల్ వంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో మాట్లాడి అంగవైకల్యం ఉన్న విద్యార్థులకు సదరం క్యాంపు ఏర్పాటు చేసి వారికీ సర్టిఫికెట్ అందేల చూస్తానని దాని ద్వారా దివ్యాంగులు ప్రభుత్వ పథకాలు, రాయితీల ప్రయోజనాలను పొందవచ్చు అని అన్నారు. ప్రభుత్వం నుండి, తన సొంత ట్రస్ట్ ద్వారా ఎల్లప్పుడూ సహాయసహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ చైర్మన్ సిద్దయ, ప్రిన్సిపల్ జోతి ,సీడీపీఓ సౌందర్య,స్నేహ సొసైటీ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ వీరేషం,ల్ పీసీ చైర్మన్ బాబా గౌడ్ , వైస్ చైర్మన్ జీవన్ రావు, ఆర్ ఎం ఓ డాక్టర్ హుమేర బేగం,తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరులో బీఆర్ఎస్ పార్టీ ఆందోళన

- అడ్డుకున్న పోలీసులు



**మణుగూరు, జూన్18 (నినాదం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో టిఆర్ఎస్ పార్టీ బుధవారం ఆందోళనకు దిగింది. పార్టీ కార్యాలయం నుంచి పార్టీ జెండాలు చేతభూని కార్యకర్తలు ర్యాలీగా స్థానిక తహసిల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. టిఆర్ఎస్ పార్టీకి ర్యాలీ చేసి ఆందోళన చేసే అనుమతి లేదంటూ స్థానిక పోలీసులు అడ్డుకున్నారు. కొంతసేపు బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలకు పోలీసులకు మధ్య వాగివాదం జరిగింది. ఆ తర్వాత టిఆర్ఎస్ పార్టీ నాయకులు శాంతియుతంగా నిరసన తెలియజేసి స్థానిక తహసిల్దార్ కి మెమొరండా సమర్పిస్తామని చెప్పడంతో పోలీసులు శాంతించారు. తాసిల్దార్ కార్యాలయం ముందు జెండాలు చేత భూమి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మాట్లాడుతూ..... కాంగ్రెస్ ప్రభుత్వము ఎన్నికల్లో మోసపూరిత వాగ్దానాలు ఇచ్చి ప్రజలను నిట్ట నిలువునా ముంచిందని వారు ఆరోపించారు. ఆచరణలో సాధ్యం కానీ హామీలు ఇచ్చి ప్రజల చేత ఓట్లు వేయించుకొని ప్రజల నెత్తిన చెడగోపం పెట్టిందని వారు ఆరోపించారు. ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం మోసం చేస్తుందని వారు ఆరోపించారు. రైతులకు భరోసా అంటూ ఎకరానికి 16,000 ఇస్తామని తీరా చూసే సరికల్లా 12000 ఎకరానికి ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేతులెత్తేసిందని వారు ఆరోపించారు. ఇచ్చిన 6 గ్యారంటీలలో రెండు మూడు మాత్రమే అమలు చేసి మిగతా హామీలను గాలికి వదిలేసిందని వారు ఆరోపించారు. వృద్ధాప్య పెన్షన్లు రైతు బీమా అమలు చేయకుండా ఇప్పటికీ బూటక మాటలను చెబుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని వారు ఆరోపించారు. కెసిఆర్ ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను తుంగలోకి తొక్కి సాధ్యం కానీ హామీలను ఇచ్చి కాంగ్రెస్ పార్టీ కుడితిలో పడ్డాయి ఎలుకలలాగా కొట్టుకుంటుందని వారు ఆరోపించారు. కాళేశ్వరం బూచి చూపి ప్రతిపక్ష నేతలపై తప్పుడు కేసులు బనాయించి ప్రతిపక్ష నేతలను ఇబ్బంది పాలు చేస్తుందని వారు ఆరోపించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం నిజస్వరూపం తెలుసుకుని ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తులో పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



**ఖమ్మం,జూన్ 17(నినాదం న్యూస్):** 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఖమ్మం నగరంలో వివిధ కళాశాలలో స్కూల్సో పేలియన్ గ్రౌండ్ పటేల్ స్టేడియం గురుదక్షిణ ఫౌండేషన్ సెంటర్లలో జూన్ 21 న సర్దార్ పటేల్ స్టేడియంలోజరగబోవు అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమానికి సన్నద్ధమవుతున్న యోగ సాధకులు వద్దకు ఈరోజు ఖమ్మం యోగ ధ్యాన సమాఖ్య కన్వీనర్ వంజాకు లక్ష్మి నారాయణరావు అడ్వకేట్ కో కన్వీనర్ కాసిన ఆనంద ప్రసాద్ నిర్వాహకులు కోదండ రావు శర్మ రమేశ్ ఝాన్సీ లక్ష్మి సురేష్ రామిశెట్టి కృష్ణమూర్తి వెంకన్న సంధ్యా సమత శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన అర్బన్ ఎమ్మెల్యే



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 18 (నినాదం న్యూస్) :** జిల్లా కలెక్టర్ గా నూతన బాధ్యతలు చేపట్టిన టి. వినయ్ కృష్ణ రెడ్డిని నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ బుధవారం కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా స్థితిగతులపై చర్చిస్తూ ఇందూర్ నగరం అభివృద్ధిపైన ప్రత్యేక దృష్టి సరించాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేసినట్లు ఎమ్మెల్యే తెలియజేసారు. జిల్లా అభివృద్ధి కార్యక్రమాలకు పార్టీలకు అతీతంగా తన సహాయసహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఎమ్మెల్యే తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మినారాయణ, ప్రభాకర్, ఆనంద్, పవన్ ముందడ, మరవర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సారధి నగర్ అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో అక్షరాభ్యాసం

- పాల్గొన్న కార్పొరేటర్ తోట రామారావు గోవిందమ్మ



**ఖమ్మం, జూన్17 (నినాదం న్యూస్) :** విద్యా సంవత్సరం ప్రారంభంలో భాగంగా ఖమ్మం నగర పరిధిలోని 48 వ డివిజన్ సారధి నగర్ ప్రాంతంలోని అంగన్వాడి కేంద్రాల పరిధిలో అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బుధవారం ముఖ్యఅతిథిగా గౌరవ 48వ డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్లే స్కూల్ మాదిరిగా ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు విద్యాభ్యాసాన్ని ఆట, పాటలతో నేర్పుతూ ప్రభుత్వం అందిస్తున్న మంచి పౌష్టికాహారం అందిస్తూ! పిల్లల మనోవిజ్ఞానానికి నాంది పలుకుతున్నారని,తల్లిదండ్రులకు పిల్లల పట్ల దిశా నిర్దేశం చేస్తూఈ కేంద్రాలు పిల్లల పట్ల విద్యా దేవాలయాలుగా నడపబడుతున్నాయని అన్నారు.ఈ విద్యా దేవాలయాల నిర్వహణలో మా పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని తెలియజేశారు. అనంతరం పిల్లలకు అక్షరాభ్యాసానికి నాంది పలికారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కేంద్రాల టీచర్స్ సుధా, భార్గవి,ప్రేమ, రమా, ఆయాలు, పిల్లల తల్లిదండ్రులు, మాజీ కార్పొరేటర్ తోట రామారావు, ఎక్స్ కౌన్సిల్ సభ్యులు వంగాల వెంకట్, డివిజన్ అధ్యక్షుడు చేతి కృష్ణ మైనారిటీ నాయకులు బాబా డివిజన్ బాధ్యులు కిషన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు

# అడ్మిషన్లు, తరగతులపై దృష్టి సారించండి

- ప్రిన్సిపల్‌ల సమావేశంలో జిల్లా ఇంటర్ విద్యాధికారి



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 18 (నినాదం న్యూస్) :** ఇంటర్మీడియట్ నూతన విద్య సంవత్సరం (2025-26) ప్రారంభమైనందున రాష్ట్ర ఇంటర్ బోర్డు కమిషనర్ ఆదేశం మేరకు ముందుగా మొదటి సంవత్సరం అడ్మిషన్లపై దృష్టి సారించడంతో పాటు రెండవ సంవత్సరం విద్యార్థుల తరగతులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ ప్రిన్సిపాల్ లను ఆదేశించారు. బుధవారం జిల్లా ఇంటర్ విద్య అధికారి కార్యాలయంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ లు పాల్గొన్నారు. సమావేశంలో జిల్లా ఇంటర్ విద్య అధికారి మాట్లాడుతూ గత సప్లమెంటరీ పరీక్షలలో సాధించిన ఫలితాల ను కళాశాల వారీగా సమీక్షించారు. అలాగే ప్రతి విద్యా సంవత్సరం కంటే ఈసారి కమిషనర్ ఆదేశం మేరకు అడ్మిషన్ల సంఖ్య 25శాతం పెంచాలని ఆదేశించారు. విద్యా సంవత్సరం ప్రారంభం నుండే రెండవ సంవత్సరం విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి తరగతులను క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. కళాశాల అధ్యాపకుల సమయపాలన, హాజరు, పనితీరుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా ఇంటర్ విద్యా అధికారి ప్రిన్సిపాల్ లను ఆదేశించారు. కళాశాలలో అవసరమైన మరమ్మతులు , పాఠ్యపుస్తకాల పంపిణీ, ప్రయోగశాల ల నిర్వహణ కు సంబంధించి పూర్తి వివరాలతో తెలియజేయాలని సూచించారు. ఫలితాలు తక్కువగా సాధించిన కళాశాలలో ప్రిన్సిపల్ లు మొదటి నుండి ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేందుకు కృషి చేయాలని ఆదేశించారు. అలాగే ఐ.ఎఫ్.ఎం.ఎస్ ఉద్యోగుల సంబంధించి కార్యాలయ నిర్వహణ వ్యవహారాలపై ఇంటర్ బోర్డు ఆదేశాల మేరకు పనిచేయాలని సూచించారు.

# మల్లాపూర్ బీజేవైఎం మండల అధ్యక్షునిగా పందిరి నాగరాజు



**మల్లాపూర్, జూన్ 18 (నినాదం న్యూస్):** మల్లాపూర్ మండల బీజేవైఎం అధ్యక్షునిగా మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పందిరి నాగరాజు మాట్లాడుతూ నిరుద్యోగ యువత కోసం పాలు మార్లు అప్పటి తెరాస ప్రభుత్వం పై ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పోరాటాలు చేసి జైలుకు వెళ్లి కేసులను కూడా ఎదుర్కొని ఇప్పటి నిరుద్యోగ యువత కోసం విద్యార్థిని విద్యార్థుల కోసం ప్రభుత్వంపై పోరాటం చేస్తున్న తీరును చూసి మూడవ సారి కూడా మల్లాపూర్ బీజేవైఎం మండల అధ్యక్షునిగా నియమించిన రాష్ట్ర నాయకత్వానికి నా నియామకానికి సహకరించిన నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ కు, జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి, మండల ఇంచార్జ్ వడ్డెపెల్లి శ్రీనుకు, మండల అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

## ముల్కనూర్ సొసైటీ ఎన్నికలు ఏకగ్రీవం

- చైర్మన్‌గా కొనసాగనున్న ప్రవీణ్ రెడ్డి





**భీమదేవరపల్లి జూన్ 18 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుక నూరు లోని కోఆపరేటివ్ సొసైటీ ఎన్నికలు ఏకగ్రీ వం అయ్యాయి. ల ఐదు డైరెక్టర్ స్థానాలకు ఎన్ని కల నోటిఫికేషన్ వెలువడగా 11 మంది నామినే షన్లు వేశారు. నామినేషన్ల అనంతరం బుధవారం రోజు నామినేషన్ల ఉపసంహరణ జరగగా ఈ 11 మందిలో ఆరుగురు వారి నామినేషన్లను ఉపసం హరించుకుని ఐదుగురి ఎన్నికను ఏకగ్రీవం చేసినట్టు ఎన్నికల అధికారి కోదండరాములు తెలిపారు. చైర్మన్గా ప్రవీణ్ రెడ్డి తన స్థానాన్ని యధావిధిగా నిలుపుకోగలిగాడు.

# మాదక ద్రవ్యాలను గ్రామాలకు రాకుండా అడ్డుకోండి

- డ్రగ్స్ నిర్మూలనా పోరు యాత్రలో జేఏసీ నాయకుల పిలుపు



**హుస్నాబాద్/భీమదేవరపల్లి జూన్ 18 (నినాదం న్యూస్) :** హుస్నాబాద్ మండలం లోని బంజేరుపల్లి, పందిళ్ల, కుచనపల్లి, పొట్లపల్లి, మడద, రాములపల్లి గ్రామాలలో "హుస్నాబాద్ జే ఏ సి మరియు మహిళా సంఘాలు "ఆధ్వర్యంలో జరిగే "డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్ర"కు పార్టీలకు అతీతంగా కార్యకర్తలు,నాయకులు,యువతి, యువకులు, విద్యార్థులు ,మహిళలు, కార్మికులు, రైతులు,ఉపాధ్యాయ, ఉద్యోగ వర్గాలు, బుద్ధిజీవులు, ప్రజాసంఘాలు, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు, సమాజ హితం కోరే ప్రతి ఒక్కరు మద్దతుగా నిలిచారని, అనేక త్యాగాలు చేసిన గొప్ప, గొప్ప చారిత్రక మహనీయుల కు పురుడు పోసిన నేల మనది. జ్ఞానసమాజాన్ని నిర్మించాలని, ఆరోగ్య సమాజాని కై ప్రతి ఒక్కరూ పాటుపడాలని అందుకోసం నిజమైన చారిత్రక మహనీయుల చరిత్ర ను అధ్యయనం చేయాలని రాబోయే తరాలకు మన నడవడిక, ఆచరణ స్ఫూర్తి దాయకంగా ఉండాలని పోరు యాత్ర లో వక్తలు తెలిపారు. సాంకేతికంగా ఎంతో ప్రగతి సాధించిన ఆత్మస్థైర్యం, నైతిక త లో వెనుకబడినమని,స్వల్ప కాలంలో డబ్బులు సంపాదించాలని, క్షణిక ఆవేశాలతో, క్షణిక సుఖాల కోసం డ్రగ్స్, బెట్టింగ్ లోన్స్, ఆన్ లైన్ గేమ్స్ కు యువత అలవాటై తమ విలువైన జీవితాలను చిన్నాభిన్నం చేసుకుంటున్నారని,సామాజికంగా ఆర్థికం గా క్రుంగిపోతున్నారని, అనారోగ్యం, అప్పులు, అవమానాలు భరించలేక ఆత్మహత్య లు చేసుకొని కుటుంబాలకు తీరని అన్యాయం చేస్తున్నారని,ఈ విషాద సంఘటనలు గ్రామాలలో, పట్టణాలలో రోజు చూస్తున్నామని, యువత తమ ఉజ్వల భవిష్యత్ కోసం డ్రగ్స్, బెట్టింగ్ లోన్స్, ఆన్ లైన్ గేమ్స్ కు దూరంగా ఉండాలని, మీ మిత్రులను కూడ దూరం గా ఉంచడానికి వారిని చైతన్యం చేయాలని, అందుకోసం డ్రగ్స్ ను మన హుస్నాబాద్ నియోజకవర్గం నుండి తరిమివేయాలని పోరు యాత్ర పిలుపు నిచ్చింది. మన హుస్నాబాద్ నియోజకవర్గాన్ని డ్రగ్స్ రహిత నియోజకవర్గం గా, ఆత్మ హత్యలు లేని నియోజకవర్గం గా మార్చటానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఇప్పుడు మగ పిల్లల పై కూడ ద్రుష్టి సారించాలని,యువత క్రమశిక్షణ తో విద్యను అభ్యసించి ఉన్నత మైన స్థానం లో స్థిర పడి సమాజ అభివృద్ధి కి పాటుపడాలని పోరు యాత్ర పిలుపు నిచ్చింది. ఈ యాత్రలో హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ కవ్వ లక్ష్మారెడ్డి, హుస్నాబాద్ నియోజకవర్గ కోఆర్డినేటరులు మేకల వీరన్న యాదవ్,డ్యాగల సారయ్య, తెలంగాణ అంబేద్కర్ సంఘము రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, ఏపీఎం అంబాల భిక్షపతి, సి. సి లు రవీందర్, అశోక్, జేఏసీమహిళా నాయకురాలు కోడూరి శ్రీదేవి, మాజీ కౌన్సిలర్ దండి లక్ష్మి, జేఏసీ నాయకులు,పెట్టెం కుమారస్వామి, తాళ్లపల్లి ప్రభాకర్, తాళ్లపల్లి జగన్, తాళ్లపల్లి ఆశీర్వాదం, పందిళ్ల మాజీ ఎంపీటీసీ జయ, బీసీ ఐక్య వేదిక నాయకులు మార్క అనిల్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి పరకాల సతీష్, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

• సమీక్షా సమావేశంలో కలెక్టర్ దివాకర టి.ఎస్



**ములుగు (ప్రతినిధి, (నినాదం):** ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేసుకునేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గృహ నిర్మాణ సంస్థ, ఇంజనీరింగ్ అధికారులు, 10 మండలాల అధికారులు, ఏ పి ఎం లు, పంచాయితీ సెక్రటరీల తో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులపై అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల సంపత్ రావు తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు ఎలా జరుగుతున్నాయని గ్రామాల వారిగా సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, మొదటి విడతలో చేపట్టిన ఇండ్లను అన్ని గ్రౌండ్ అయ్యేలా చూడాలని, నిర్మాణ పనులలో వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ యాప్ లో నమోదు చేస్తూ లబ్ధిదారులకు ప్రభుత్వ సహాయం వెంటనే అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. నిర్మాణ దశలను బట్టి దశల వారీగా లబ్ధిదారులకు వారి ఖాతాలోనే నేరుగా డబ్బులను జమ చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇండ్ల నిర్మాణాలకు విడతల వారిగా 5 లక్షల రూపాయలను అందిస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పేరుతో ఇసుక అక్రమ రవాణా నిర్మూలించేందుకు టోకెన్ పద్ధతిని ప్రవేశపెట్టాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితాతో టోకెన్ల జారీ విధానంపై ప్రణాళిక రూపొందించాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు మ్యాపింగ్ చేయాలని సూచించారు. లబ్ధిదారుని గృహ నిర్మాణ అవసరాన్ని బట్టి టోకెన్లు జారీ చేయాలని తెలిపారు. గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శి, ఏఈలు ఇసుక టోకెన్లు జారీని చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ సంస్థ, ఇంజనీరింగ్ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, మండల అధికారులు, ఏ పి ఎం లు, సి సి లు, పంచాయతీ కార్యదర్శిలు, తదితరులు పాల్గొన్నారు.

## జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమం



**కోదాడ, జూన్ 18 (నినాదం న్యూస్):** హంగు ఆర్భాటాలు లేకుండా జన్మదిన వేడుకలను పురస్కరించుకొని దివ్యాంగుల, అనాథ పిల్లల నడుమ గడిపేపల్లి మండల కేంద్రంలోని పరెడ్డిగూడెం కు చెందిన లక్ష్మయ్య జానయ్య నాగమణి దంపతుల కుమార్తె తన్మయి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు . కోదాడ పట్టణంలోని శరగం రాధాకృష్ణ ఆశ్రమంలో బుధవారం దివ్యాంగులకు,అనాథలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి తన దాతృత్వం చాటుకున్నారు. అన్ని దానాల్లో కన్న అన్నదానం చాలా గొప్పదని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు కూడా పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని వేల రూపాయలు ఖర్చుపెట్టి వృథా చేసే కన్నా అనాథ ఆశ్రమంలో ఉన్నటువంటి అనాథలకు ఒక పూట భోజనం ఏర్పాటు చేస్తే అది మహా పుణ్యం అని తన్మయి తల్లిదండ్రులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు రాములు, సైదమ్మ, నాగయ్య, ఉమా ,రాజు, ఉష, వర్షిత్, లిషిత తదితరులు అనాథాశ్రమం ఇంచార్జ్ నర్మద, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జంతు సంరక్షణకు ప్రతిఒక్కరూ కృషిచేయాలి

• అదనపు ఇన్చార్జి కలెక్టర్ అమిత్ నారాయణ్



**నల్లగొండ ప్రతినిధి, జూన్18 (నినాదం న్యూస్):** సంరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలోనిర్వహించిన "జంతువుల పై క్రూరత్వ నివారణ" జిల్లా స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ జంతు సంరక్షణకు జంతు హింస నివారణ కమిటీ ద్వారా సొసైటీలను ఏర్పాటు చేయాలని, మున్సిపాలిటీలలోని స్లాటర్ హౌస్ లను నిరంతరం తనిఖీ చేయాలని, ముఖ్యంగా జంతువుల రవాణా సమయంలో అనుమతి ఉందో లేదో తనిఖీచేయాలని, జంతువులకు హాని కలిగించే విధంగా ఎవరు ప్రవర్తించకూడదని ,ఒకవేళ ఎవరైనా ప్రవర్తిస్తే రాజ్యాంగ ప్రకారం శిక్షార్హులని తెలిపారు. గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో కుక్కల సంతతిని తగ్గించేందుకు ఆడ కుక్కలకు టీకాలు వేయాలని, జంతువులకు కావాల్సిన ఆహారం ,మంచినీటి సదుపాయాలు ఏర్పాటు చేయాలని ,గోశాల నిర్వాహకులు జంతువుల సంరక్షణ బాధ్యతలను చేపట్టాలని, పక్షులకు తాగునీటిని ఏర్పాటు చేయాలని, వాటి ఆవాసాలైన వృక్షాలను ఎట్టి పరిస్థితులలో నరకవద్దని, అలాగే పెంపుడు జంతువులకు క్రమం తప్పకుండా రోగనిరోధక టీకాలు ఇప్పించాలని, వీధి కుక్కలను చంపకూడదని ,ఇతర ప్రాంతాలకు తరలించాలని, జంతు హింస చట్టరీత్యా నేరమని చెప్పారు. అడిషనల్ ఎస్పీ రమేష్, జిల్లా పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జి వి రమేష్ ,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఇతర అధికారులు మాట్లాడుతూ జంతు సంరక్షణకై తీసుకోవాల్సిన చర్యలను తెలియజేశారు.

# మహిళా సంఘాల తోడ్పాటుతో గ్రామాభివృద్ధి



**చింతపల్లి, జూన్ 18 (నినాదం న్యూస్):** గ్రామాల్లో ఉన్న మహిళా సంఘాలు సంఘటితంగా తోడ్పాటు అందించినట్లయితే గ్రామాభివృద్ధి సునాయాసంగా జరుగుతుందని డిఆర్డిఏ పిడి శేఖర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో బుధవారం జరిగిన మహిళా సంఘాల లీడర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వము మహిళలకు పెద్దపీట వేసిందని అన్నారు. గ్రామాలలో ఉన్న మహిళా సంఘాలు సంఘటితంగా ఏర్పడి గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. గ్రామాలలో పారిశుధ్య పరిరక్షణ కోసం ఇంకుడు గుంతలు, మరుగుదొడ్ల నిర్మాణం కోసం సంఘ సభ్యులు కృషి చేయాలన్నారు. కార్యాలయాల్లో నిర్వహిస్తున్న సమావేశాలకు ప్రతి ఒక్కరు విధిగా హాజరు కావాలని ఆయన సూచించారు. సమావేశాలకు హాజరైనప్పుడే ప్రభుత్వ పథకాలు గ్రామాల సమస్యలు పట్ల అవగాహన పెరుగుతుందన్న విషయాన్ని గమనించాలని ఆయన అన్నారు. మహిళా వికలాంగులకు వ్యాపారం చేసుకోవడానికి రెడ్డి ల్యాబ్స్ సంస్థ 25వేల రూపాయల వరకు పెట్టుబడి అందిస్తుందని ఆయన తెలిపారు. వ్యాపారం చేయాలని అభిలాష కలిగిన సంఘాల సభ్యులు ఈనెల 20వ తేదీన దేవరకొండలో జరగనున్న సమావేశానికి హాజరుకావాలని ఆయన తెలిపారు. మహిళల కోసం ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఏపిఎం విజయలక్ష్మి, సీఆర్పీలు గుండ్లపల్లి పూలమ్మ, ఏ. వజ్రమ్మ, సి సి. లు వెంకటరమణ, శ్రీ రాములు, రాజశేఖర్ విజయ, వెంకటయ్య, కార్యాలయ సిబ్బంది హైమావతి, వనజ పాల్గొన్నారు.

# రామవిలాస్ బజార్ రోడ్డు విస్తరణకు యోగం

• పోలీస్ బందోబస్తుల మధ్య రోడ్డు విస్తరణ పనులు చేపట్టిన మున్సిపాలిటీ అధికారులు



**డోర్నకల్/మరిపెడ జూన్ 18(నినాదం న్యూస్):** మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని రామ విలాస్ బజార్ జ్యువలరీ షాపులతో నిత్యం కష్టమర్లతో రద్దీగా ఉంటుంది.దానితో పాటుగా ప్రభుత్వ మోడల్ స్కూల్ విద్యార్థులకు,చిరు వ్యాపారుల,వాహనాల రాకపోకలకు నిత్యం ఇబ్బందిగా మారింది.గత రెండు సంవత్సరాల క్రితమే మరిపెడ మున్సిపాలిటీ అధికారులు రోడ్డు విస్తరణ పనులు చేపట్టిన కొందరు మాత్రమే మున్సిపాలిటీ అధికారులకు సహకరించారు.మరికొందరు సహకరించపోగా డ్రైనేజ్ కాలవలలో నుండి మురికి నీరు రోడ్డుపై పారుతూ తీవ్ర దుర్వాసనను వెదజల్లుతుంది.మున్సిపాలిటీ అధికారులు నోటీసులు జారీచేసిన కాలనీవాసులు పట్టించు కోకపోవడంతో పోలీసుల బందోబస్తు సహాయంతో మున్సిపల్ కమిషనర్ నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బందితో కలిసి రోడ్డు విస్తరణకు అవసరమైన అంతవరకు ఇళ్లను కూల్చడం జరిగింది.రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తిచేసి, డ్రైనేజ్ వాటర్ రోడ్డుపై రాకుండా తగిన డ్రైనేజ్ కాలువలు ఏర్పాటు చేస్తామని మున్సిపాలిటీ అధికారులు అన్నారు.కాలనీవాసులు మున్సిపాలిటీ అధికారులకు సహకరించాలని కోరారు.ఈ కూల్చివేత కార్యక్రమంలో సిఐ రాజ్ కుమార్ గౌడ్,ఎస్సై లు సతీష్, సంతోష్,నాగేష్,పోలీస్ సిబ్బంది, మున్సిపాలిటీ అధికారులు,ఫైరింజన్ సిబ్బంది ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

• జిల్లా వైద్యాధికారి పుట్టా శ్రీనివాస్



**నల్లగొండ ప్రతినిధి, జూన్18 (నినాదం న్యూస్):** అక్క రానున్న సీజన్లో సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్టా శ్రీనివాస్ ఆదేశించారు బుధవారం వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో DMHO ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు,ఎమ్.ఎల్. హెచ్. పి. లకు, సూపర్వైజర్లకు సమీక్షా సమావేశం జరిగినది.ఈ సమావేశంలో ప్రస్తుతం ప్రజలకు నీటి ద్వారా మరియు దోమల ద్వారా వచ్చే వ్యాధుల గురించి తెలియజేస్తూ వాటి నివారణ కోసం చేయవలసిన కార్యక్రమాల గురించి వివరించడం జరిగినది. ముఖ్యంగా "స్టాప్ డయేరియా క్యాంపెయిన్" కార్యక్రమం గురించి వివరించడం జరిగినది. ఇందులో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు మరియు జింక్ మాత్రలు అవసరం ఉన్నవాళ్లు సరిగ్గా వాడేటట్లు అవగాహన పెంచాలని సూచించారు. అదేవిధంగా మాతా శిశు సంరక్షణ సేవలలో భాగంగా ప్రతి గర్భవతిని మూడు నెలల లోపే గుర్తించి వారికి సరియైన సేవలు సూచనలు చేయాలని సూచించారు. సరిగ్గా పని చేయని వారిని తీవ్రంగా మందలించారు. ఈ నెలాఖరులోపు కచ్చితంగా నూటికి నూరు శాతం సేవలు అందించాలని జిల్లాకు మంచి పేరు తేవాలని కోరారు. అదేవిధంగా కనగల్, పెద్దవోర పీ.ఎచ్.సి. లలో మంచిగా సేవలందించినందుకు వైద్యాధికారులను మెచ్చుకున్నారు. ఈనెల 21 నాడు జరగబోయే అంతర్జాతీయ యోగా దినోత్సవం గురించి తెలుపుతూ ప్రతి సబ్ సెంటర్లో ఆరోగ్య కేంద్రాలలో ఉదయం ఏడున్నర వరకు యోగ డే నిర్వహించాలని సూచించారు. ఇందులో ప్రజలను ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం వహించేటట్లు చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి , డాక్టర్ రవి , డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి డాక్టర్ అరుంధతి డాక్టర్ కృష్ణ కుమారి డాక్టర్ తిరుపతి రావు డెమో విష్ణు డిపిఓ వైద్యాధికారులు సూపర్వైజర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించండి

• కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ విజ్ఞప్తి



**వనపర్తి ప్రతినిధి, జూన్ 18 (నినాదం న్యూస్):** ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను చేర్పించాలని జెడ్పిహెచ్ఎస్ హరిజనవాడ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ విజ్ఞప్తి చేశారు. బుధవారం వనపర్తి పట్టణంలోని హరిజనవాడ, ఇందిరా కాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా 1వ తరగతిలో 20 మంది విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ విద్యా సంవత్సరం బడిబాటలో నూతనంగా 33 మంది విద్యార్థులు అన్ని తరగతుల్లో అడ్మిషన్లు తీసుకోవడం జరిగిందని చెప్పారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల గురించి వివరించారు. ఆహ్లాదకర వాతావరణంలో అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్యోతి, ఏఏపిసి చైర్మన్ బాలమని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.రంగస్వామి, ఉపాధ్యాయులు నవనీత, వెంకటేశ్వర్లు, హుస్సేన్, వసంత, అంగన్వాడీ టీచర్ జ్యోతి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య





• ఎంఈఓ పురన్ దాస్

**చేవెళ్ల, జూన్ 18(నినాదం న్యూస్):** విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని ఎంఈఓ పురన్ దాస్ పేర్కొన్నారు. బుధవారం చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో దామరగిద్ద గ్రామంలో ఎంపీ యుపిఎస్ పాఠశాలలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా, గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ వెంకటేశం గుప్తా,ఉపాధ్యాయులు సమక్షంలో మొక్కల పెంపక ప్రాధాన్యాన్ని విద్యార్థులకు వివరించి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటరు.అనంతరం ఎకోసాన్స్ ఫౌండేషన్, కన్వేజీనియస్ వారి సహకారంతో ఏర్పాటవుతున్న తరగతి గదుల డిజిటలీకరణ పనులు విద్యార్థుల మూత్రశాలలు మరుగుదొడ్ల ఆధునీకరణ పనులను పరిశీలిచారు. గ్రామ సరిహద్దు లో ఆర్గానో సంస్థ నిర్మిస్తున్న విల్లాల నిర్మాణ ప్రాంతానికి వెళ్లి అక్కడ పనిచేస్తున్న వారి పిల్లలను (అవుట్ ఆఫ్ స్కూల్ చిల్డ్రన్) బడిలో చేర్పించుటకు వారి తల్లిదండ్రులతో, ఆర్గానో సంస్థ సైట్ ఇంజనీర్ తో మాట్లాడడం కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే, విద్యార్థులను చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలల లోనే నాణ్యమైన విద్య అందుతుందని,అన్నారు. ప్రైవేటు పాఠశాలలో కంటే ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఎంతో చురుకుగా ఆరోగ్యంగా, వుంటూ మంచి మార్కులు సాధిస్తున్నారని,ఉపాధ్యాయుల పై నమ్మకంతో ప్రైవేటు స్కూలు నుండి తమ పిల్లల్ని తీసి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తున్న తల్లిదండ్రులను ప్రశంసించారు. ఇప్పటివరకు 11 గురు విద్యార్థులు ప్రైవేటు స్కూల్ నుండి గ్రామ ప్రభుత్వ బడిలో చేరిన అంశాన్ని ప్రస్తావిస్తూ పాఠశాల ఉపాధ్యాయులను అభినందించారు.తన సమక్షంలో గ్రామస్తుడు శంకర్ తమ ముగ్గురు పిల్లలను ప్రైవేటు నుండి తీసి ప్రభుత్వ బడిలో చేర్పించినందుకు అతన్ని అభినందించారు. మాజీ సర్పంచ్ వెంకటేశం గుప్తా మాట్లాడుతూ పాఠశాల వసతులు నిర్వహణ పై సంతృప్తి వ్యక్తపరుస్తూ పాఠశాల ఆవరణలో షెడ్ వేస్తే బాగుంటుందని దీనికై తనవంతు కృషి చేస్తానని అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. పాఠశాల ఉపాధ్యాయుల పనితీరును మెచ్చుకొని తనదైన శైలిలో అభినందించారు.ఇట్టి బడిబాట కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఎల్ సంగీత, ఉపాధ్యాయులు కె బాలాజీ, ఆంజనేయులు, కిరణ్ కుమార్, వసంత, సుమజా, గ్రామస్తులు తదితరలు పాల్గొన్నారు.

# అడిషనల్ ఎస్పీని కలిసిన ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ హెడ్ క్యాటర్స్ లో నూతనంగా అడిషనల్ ఎస్పీగా పదవి బాధ్యతలు స్వీకరించిన ఇస్లావత్ నరేష్ నాయక్‌ను ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు కలిశారు. బుధవారం హెడ్ క్వార్టర్స్‌లో ఆయనను మర్యాద పూర్వకంగా కలిసిన పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీర సమ్మయ్య నాయక్, ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు అజ్మీర తిరుపతి నాయక్, అయూబ్, సప్పే హరినాథ్, ఆరెపల్లి రాజేష్, ప్రశాంత్, ప్రేమ్ దేవ్ తదితరులు పాల్గొన్నారు.

# నిలువు దోపిడీ చేస్తున్న నారాయణ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

• బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్




**వనపర్తి ప్రతినిధి,జూన్ 18 (నినాదం న్యూస్):** చదువుల పేరుతో అమాయక ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్న నారాయణ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని నారాయణ పాఠశాలను బిసి పొలిటికల్ జేఏసీ నాయకులతో కలిసి సందర్శించారు.లక్షలు వసూలు చేస్తున్న ఫీజుల గురించి విద్యార్థుల తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలోనే పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్, టై బెల్టులు అమ్ముతున్నారని తెలిసి స్టోర్ రూమును సందర్శించగా... వాస్తవంగానే స్టోర్ రూములో స్కూల్ యూనిఫామ్, టై, బెల్టులు ఉండటాన్ని గుర్తించి జిల్లా విద్యాశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా వ్యవస్థను పటిష్టం చేసి, పేద మధ్యతరగతి విద్యార్థులకు చదువును అక్కున చేర్చడం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుంటే, మరో పక్క నారాయణ లాంటి కార్పొరేట్ విద్యాసంస్థలు పేద ప్రజలకు విద్యను దూరం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.నర్సరీ నుంచి పదవ తరగతి వరకు లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నారని, పుస్తకాలు, యూనిఫాంల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులను నిలువు దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు. పాఠశాలలో విద్యాహక్కు చట్టానికి వ్యతిరేకంగా పుస్తకాలు, విద్యార్థుల యూనిఫాం, టై, బెల్టులు అమ్ముతున్నారని, సమాచారం విద్యాశాఖ అధికారులకు తెలిపినా ఎంతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న విద్యాశాఖ అధికారులు నారాయణ పాఠశాల నుంచి ఎంత ముడుపులు తీసుకున్నారని ఆయన సూటిగా ప్రశ్నించారు.నిజాయితీ నిబద్ధత కలిగిన అధికారులకు బిసి పొలిటికల్ జేఏసీ ఎప్పటికీ అండగా ఉంటుందని, అదేవిధంగా అవినీతి అధికారుల భరతం పట్టేందుకు కూడా ఏమాత్రం వెనకాడబోమని హెచ్చరించారు. తక్షణమే నారాయణ పాఠశాలను సీజ్ చేయాలని, లేదంటే రాష్ట్రస్థాయిలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. రాచాల ఆగ్రహంతో ఎట్టకేలకు స్కూల్ యూనిఫాం నిలువ ఉంచిన గదిని విద్యాశాఖ అధికారులు సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పాండురంగ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, మదనాపూర్ మండల అధ్యక్షుడు మహేందర్ నాయుడు, ఆర్టిఐ విభాగం ఉపాధ్యక్షులు గుర్రం రాఘవేందర్, ఆత్మకూరు మండల ప్రధాన కార్యదర్శి అక్కల మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ఉద్యోగ ఆధారిత నైపుణ్య శిక్షణకు 142 దరఖాస్తులు



**కొడంగల్, జూన్,13 (నినాదం న్యూస్):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొడంగల్ లో బుధవారం జరిగిన ఉద్యోగ ఆధారిత నైపుణ్య శిక్షణ కార్యక్రమం విజయవంతమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. బి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి బాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ మరియు ఇన్స్యూరెన్స్ కంపెనీలతోపాటు వివిధ లాజిస్టిక్స్ కంపెనీలు హాజరైనట్లు ఆయన తెలిపారు. ఈ కార్య క్రమానికి ఎస్.బి.ఐ. లైఫ్ ఇన్సూరెన్స్, ఇ.డి.బి, ఇండస్ మరియు లాజిస్టిక్స్ రంగానికి చెందిన ఆమ్దాని వంటి కంపెనీలు హాజరైనాయి. యంగ్ ఇండియా స్కిల్స్ విశ్వవిద్యాలయం మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొడంగల్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి 142 మంది అభ్యర్థులు హాజరైనట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యంగ్ ఇండియా స్కిల్స్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్ లర్ వి.ఎల్. వి.ఎస్. ఎస్ సుబ్బారావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జె. సుధాకర్, బి.ఎఫ్. ఎస్. ఐ. సి.ఓ.ఓ సౌమ్యా రంజన్, బి.ఎఫ్ ఎస్ ఐ ట్రైనర్ శ్రీనాథ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రఫియా ఖానం, ఐ క్యూ.ఎ.సి కో ఆర్డినేటర్ టి. రాంబాబు. ప్లేస్ మెంట్ ఆఫీసర్ ఆర్. శ్రీనివాస్, కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది,పాల్గొన్నారు.

# బాధితులకు ఎల్‌ఓసీలు అందించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, జూన్ 18 (నినాదం న్యూస్):** వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వనపర్తి నియోజక వర్గంలోని పలువురు బాధితులకు ఎల్ఓసిలు అందజేశారు.కుటుంబ ఆర్థిక ఇబ్బందులతో వైద్యం చేయించు కోలేకపోతున్నామని, తమకు ప్రభుత్వ పరంగా ఎల్ఓసిని మంజూరు చేయించి తమ వైద్యానికి సహకరిం చాలని బాధితులు ఎమ్మెల్యేను కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే వారికి ప్రభుత్వం తరపున ఎల్ఓసి లను మంజూరు చేయించారు. మంజూరైన ఎల్ఓసి లను బుధవారం హైదరాబాదులోని తన కార్యాలయంలో ఎమ్మెల్యే బాధితులకు అందజేశారు. వనపర్తి పట్టణంలోని 5వ వార్డు వస్యతాండకు చెందిన నిఖిలకు రూ.2లక్షల 50 వేల విలువగల ఎల్వోసినీ అందజేశారు. పెబ్బేరు మండలం తిప్పాయపల్లి గ్రామానికి చెందిన రాచూరి బాలకృష్ణకు రూ.2లక్షల 50 వేల విలువగల ఎల్ఓసిని అందజేశారు. ఖిల్లా ఘనపురం తండాకు చెందిన ఇస్లావత్ లాలి కి రూ.75 వేల విలువగల ఎల్ వో సినీ అందజేశారు. ఎల్ఓసి లను అందుకున్న బాధితులు తమకు తమ వైద్యానికి పూర్తిస్థాయిలో సహకరించిన ఎమ్మెల్యే కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# మేడ్చల్ నూతన కలెక్టర్‌గా మనుచౌదరి



**మేడ్చల్ మల్కాజిగిరి, జూన్18(నినాదం న్యూస్):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్‌గా మను చౌదరి పదవి బాధ్యలు చేపట్టిన సందర్భంగా ఉద్యోగ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు వారిని స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు బి. రవి ప్రకాష్. కార్యదర్శి భరత్ కుమార్, జిల్లా కోశాధికారి శేషసాయి గిరికాంత్ తో పాటు తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ జిల్లా కార్యవర్గ సభ్యులు అశ్విని, అత్తారి, నాగరాజు, వినయ్‌కాంత్, కలెక్టరేట్ యూనిట్ అధ్యక్షులు కార్తీక్ కార్యదర్శి కిషోర్, ఉపాఅధ్యక్షులు: లక్ష్మయ్య, కోశాధికారి: లింగాల అక్షయ్ కుమార్, పబ్లిసిటీ సెక్రటరీ: ఉమా కాంత్, జాయింట్ సెక్రటరీ: చంద్రకాంత్, ఆర్గనైజింగ్ సెక్రటరీ: లక్ష్మి ప్రసన్న, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



**నాచారం, జూన్ 18 (నినాదం న్యూస్):** మీర్పేట్ - హెచ్‌బి కాలనీ డివిజన్ లోని నరసింహనగర్ కాలనీలో 7.50 లక్షల అంచనా వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డిలు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో అవసరమైన సహకారం అందిస్తూ ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని, ఉప్పల్ నియోజకవర్గం యొక్క అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేస్తానని తెలిపారు. కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తామని డివిజన్ అభివృద్ధి విషయంలో సహకారం అందిస్తున్న ఎమ్మెల్యేకి డివిజన్ నాయకులకు కార్పొరేటర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ ఏఈ వేణుగోపాల్, కాలనీ అధ్యక్షులు అరుణ్, రంగు ప్రసాద్, భానురి రాకేష్, విక్రమ్, వేణు గౌడ్, రామానుజం, మనీష్, శ్యామ్, ఐలవేని రాజు, వాసుచారి, నరసింహ గౌడ్, సాయి గౌడ్, సతీష్, వెంకటేష్ మరియు బీఆర్ఎస్ నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ కాలనీ అభివృద్ధికి సంపూర్ణ సహకారం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- సిసి రోడ్లు, యూజీడి పనులకు శంకుస్థాపన



**జిన్నారం/పటాన్ చెరు జూన్ 18 (నినాదం న్యూస్):** ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తూ అనునిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసే పాత్రికేయుల సంక్షేమానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని పోచారం జీఎంఆర్ మోడల్ జర్నలిస్ట్ కాలనీ లో 50 లక్షల రూపాయల మున్సిపల్ నిధులతో చేపట్టనున్న సిసి రోడ్లు, యూజీడి నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పటాన్ చెరు నియోజకవర్గంలో దశాబ్దాలుగా పనిచేస్తున్న జర్నలిస్టుల కోసం రెండు సంవత్సరాల క్రితం వందమంది జర్నలిస్టులకు ఇంటి స్థలాలు అందజేయడం జరిగిందని తెలిపారు. ఆయా కాలనీల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులోనూ మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. జర్నలిస్టులకు ఇళ్లస్థలాలతో పాటు 60 లక్షల రూపాయల సొంత నిధులతో ఆరోగ్య భీమాను సైతం అందించడం జరిగిందని గుర్తు చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తమ దృష్టికి తీసుకుని వచ్చి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి, డిఈ సత్యనారాయణ, ఏఈ మౌనిక, సీనియర్ నాయకులు అంతిరెడ్డి, బండి శంకర్, జంగారెడ్డి, రామచందర్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## జలమండలి అధికారులతో కార్పొరేటర్ సమీక్ష

**నాచారం, జూన్ 18 (నినాదం న్యూస్):** మల్లాపూర్ డివిజన్ వార్డ్ కార్యాలయంలో జల మండలి అధికారులు డిజిఎం సతీష్, మేనేజర్ సిరాజుద్దీన్ లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించిన కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి. డివిజన్ పరిధిలో సుభాష్ నగర్, బాబా నగర్, నెహ్రూ నగర్, అశోక్ నగర్, మర్రి గూడా, బాబానగర్ (నాచారం) ఓల్డ్ మల్లాపూర్ లలో మంజూరైన భూగర్భ డ్రైనేజి పనులు త్వరగా మొదలు పెట్టేవిధంగా త్వరితగతిన చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ నరేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



# ఇంటి నిర్మాణాలకు అనుమతి ఇవ్వాలి

- జవహర్‌నగర్ బిజెపి అధ్యక్షుడు కమల్



**జవహర్‌నగర్, జూన్ 18 (నినాదం న్యూస్):** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఇండ్ల నిర్మాణాలకు అనుమతులు ఇస్తూ శాశ్వత పరిష్కారం చూపండి అంటూ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాజీ నగర్ చౌరస్తాలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పేదల ఇల్లు కూల్చివేతలకు నిరసనగా బుధవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి పార్టీ అధ్యక్షుడు కమల్ అధ్యక్షతన పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కమల్ మాట్లాడుతూ జవహర్ నగర్ లో పేద ప్రజలేఎక్కువగా నివసిస్తున్నారని రెక్కాడితే గాని డొక్కాడని బతుకులు వారివని భారతదేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వలస వచ్చి దాదాపు 35 సంవత్సరాల క్రితం కూలి నాలి చేసుకుని జీవనం సాగించే నిరుపేదలు ప్రభుత్వ స్థలంలో పూరి గుడిసెల నిర్మించుకొని నివసిస్తున్నారని క్రమంలో అప్పుడు కూడా ప్రభుత్వ అధికారులు ఇబ్బందులు పెడితే భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకత్వం పేదలకు అండగా ఉండి జవహర్ నగర్ లోని వివిధ బస్తీలను కాపాడి నిలబెట్టాలని తెలిపారు. గత కొద్ది రోజులుగా మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వివిధ కారణాలతో పేదల ఇళ్లపై అధికారులు నిక్కచ్చిగా వ్యవహరిస్తున్నారని జవహర్ నగర్ ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పడి 20 సంవత్సరాలు, ఆ తర్వాత ఐదు సంవత్సరాల పైగా మున్సిపల్ కార్పొరేషన్‌గా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇంటి టాక్స్ కరెంట్ బిల్లులు నీటి బిల్లులు కడుతూ నివసిస్తున్నారు అని తెలిపారు. దాదాపుగా మున్సిపల్ కార్పొరేషన్లో 100కు పైగా బస్తీలుగా ఏర్పడి దాదాపు 3 లక్షల వరకు జనాభా ఉన్న జవహర్ నగర్ లోని ప్రజలు ఇంకా అభద్రతాభావం లోనే ఉన్నారని తెలిపారు. ఇప్పటికైనా ఇంటి నిర్మాణాలు అనుమతులు ఇస్తూ శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిరుపేదలకు అండగా ఉంటూ పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ బిజెపి నాయకులు మహేందర్ యాదవ్, సంతోష్ గుప్తా, దొంతమలు రాంబాబు, రంగుల శంకర్ నేత, ముత్యం సుజాత, మరాటి బాబు, అశోక్ గౌడ్, వేల్పుల సన్నీ ,ముచ్చర్ల యాదగిరి, మహేష్ గౌడ్, శ్రవణ్ కుమార్, గంప రాజశేఖర్, శేఖర్, ఓరుగంటి లత, లక్ష్మీరెడ్డి ,రాజు నాయక్, రాహుల్ సింగ్, రామకృష్ణ ,శివశంకర్, పుల్లూరి అనిల్, మచ్చ అశోక్, తదితర బిజెపి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరప్రదాయని..

- మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్

**జవహర్‌నగర్, జూన్ 18 (నినాదం న్యూస్):** ముఖ్యమంత్రి సహాయనిది పేద మధ్యతరగతి కుటుంబాలకు వరప్రదాయని లాంటిదని మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తోటకూర వజ్రెష్ యాదవ్ అన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ తో కలిసి జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ వాసి కాసోజు సోమాచారి కి రూ. 60000 రూపాయల చెక్కును ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాట్ల వినయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దయాకరాచారి, కాసోజు యాకచారి, తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు వరం సీఎంఆర్ఎఫ్



- ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, జూన్ 18 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సూరారం 129వ డివిజన్ పరిధిలోని టీఎస్ఐఐసీ కాలనీకి చెందిన రామచందర్ తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతుండగా, మెరుగైన వైద్య చికిత్స కోసం వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే శ్రీ కె.పి.వివేకానంద్ ను సంప్రదించారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్ )ద్వారా రూ.2 లక్షల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయించగా, స్థానిక కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ ఎల్.ఓ.సి. చెక్కును లబ్దిదారుడు రామచందర్ కుటుంబానికి చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవసరమైన, అర్హులైన ప్రతీ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలనే లక్ష్యంతో సి.ఎం.ఆర్.ఎఫ్. పథకం అమలవుతోందన్నారు. నిత్యం ప్రజల పక్షాన నిలబడి పేదప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే నాయకుడు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అని, అర్హులైన ప్రతీ ఒక్క నిరుపేద సీఎంఆర్ఎఫ్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎండీ సిద్దిక్, నాయకులు చెక్కా సురేష్, హెచ్.ఎ.ఎల్. బషీర్ పాల్గొన్నారు.

## నూతన పాఠశాల భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**జిన్నారం /పటాన్‌చెరు, జూన్ 18 (నినాదం న్యూస్):** కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నారని.. ఇందుకు అనుగుణంగా ప్రతి పాఠశాలలో మౌలిక వసతులతో పాటు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. జిన్నారం మండలం వావిలాల గ్రామంలో 40 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత దశాబ్ది కాలంలో ప్రభుత్వ విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు వచ్చాయని తెలిపారు. కేజీ నుండి పీజీ వరకు రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వ విద్యాసంస్థల్లోనే. అన్ని రకాల వసతులతో విద్యను ఉచితంగా ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. విద్యతోపాటు క్రీడారంగంలో రాణించే క్రీడాకారులకు సైతం సంపూర్ణ సహకారం అందిస్తూ వారి అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నామని తెలిపారు. విద్యతో ప్రపంచాన్ని జయించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, రాజు గౌడ్, సీనియర్ నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ



**అల్వాల్, జూన్ 18 (నినాదం న్యూస్):** ఏఆర్ఎస్ సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు నోట్ బుక్స్. టిఫిన్ బాక్సులు. పెన్నులు. పెన్సిల్లు బిజెపి ఓబీసీ మోర్చా ప్రచార కార్యదర్శి, మోయి సుజాత చేతుల మీదుగా పంపిణీ చేశారు. మోయి సుజాత మాట్లాడుతూ తన చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేయడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ప్రసన్న, ప్రదీప్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి

- బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



**కుత్బుల్లాపూర్, జూన్ 18 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ను నియోజకవర్గానికి చెందిన పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు మర్యాదపూర్వకంగా కలిశారు. వారు సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కె.పి వివేకానంద దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అదేవిధంగా ఈనెల 28వ తేదీన దుండిగల్ గ్రామంలో మిద్దమైసమ్మ మహిళా సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించబోయే శ్రీ మిద్దమైసమ్మ దేవాలయ కుమ్మర్ల బోనాల జాతర మహోత్సవ కార్యక్రమ పోస్టర్ ను ఆలయ సంఘం ప్రెసిడెంట్ కుమ్మరి లక్ష్మి ఆధ్వర్యంలో పోస్టర్ ను ఆవిష్కరించారు.

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

- కీలుకాని లక్ష్మణ్



**కుత్బుల్లాపూర్, జూన్ 18 (నినాదం న్యూస్):** కేంద్రం లోనీ బిజేపీ ప్రభుత్వం దొడ్డి దారిన తెచ్చిన లేబర్ కోడులను తిప్పి కొట్టేందుకు జులై 9న తేదీన జరుగు సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలని సీఐటియు కుత్బుల్లాపూర్ మండల అధ్యక్ష కార్యదర్శులు కీలుకాని లక్ష్మణ్, ఈ దేవదానం లు పిలుపు నిచ్చారు.బుధవారం ఉదయం సిఐటియు షాపూర్ నగర్ కార్యాలయంలో జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంత లోడింగ్ అన్లోడింగ్ హమాలీ యూనియన్ కార్మికులతో కలిసి సమ్మె కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత బ్రిటిష్ కాలం లో పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడులను తేవడం వల్ల కార్మిక హక్కులను హరించి వేస్తున్నారని అన్నారు. ఈ రోజు దేశం లో ఎగుమతి, దిగుమతి చేస్తున్న హమాలీ కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా రేట్లు పెంచాలని, హమాలీ కార్మికులకు ఆరోగ్య బీమా, పని భద్రత , ప్రమాద బీమా పథకాలను వర్తింప చేయాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నల్ల చట్టాల వల్ల 29 కార్మిక చట్టాలను పార్లమెంటు సాక్షిగా కార్మికులు కోల్పోయారనీ,1991 లో తెచ్చిన నూతన ఆర్థిక పారిశ్రామిక విధానాల వల్ల ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ నేడు బీజేపీ ప్రభుత్వం పూర్తిగా కార్పొరేట్ శక్తులకు ఆదాని, అంబానీలకు ప్రభుత్వ రంగాన్ని గంపగుత్తగా అమ్మేస్తున్నారని విమర్శించారు. కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా నల్ల చట్టాలు తెచ్చి కార్మికుల శ్రమని దోపిడి చేసే చట్టాలకు వ్యతిరేకంగా జులై 9వ తేదీన దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో 10 కేంద్ర కార్మిక సంఘాల, ఉద్యోగ సంఘాలు, అసోసియేషన్లు పాల్గొంటున్నాయి.ఈ సందర్భంగా ప్రతీ ఉద్యోగ, కార్మికులు, స్కీమ్ వర్కర్లు అసంగిటిత రంగ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంత హమాలీ సంఘం నాయకులు కే శీను, కరుణాకర్ మల్లారెడ్డి, పాషా, నర్సింలు, యాదవరెడ్డి, సాధులు, కనకయ్య, శ్రీశైలం, వీరేష్, తిమ్మప్ప, దుర్గా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# భూసమస్యల దరఖాస్తులను త్వరగా పరిష్కరించండి

- సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్



**కొడంగల్, జూన్,18 (నినాదం న్యూస్):** గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులో భూసమస్యల పై రైతులు అందించిన దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలని తాండూరు సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ అన్నారు. బుధవారం కొడంగల్ తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశం లో ఆయన మాట్లాడుతూ మండలంలోని 18 గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సు లపై ఆరా తీశారు. భూసమస్యల పై వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా న్యాయపరమైన పరిష్కారం అందించాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ విజయ్ కుమార్,డిప్యూటీ తహసీల్దార్ అనిత పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్‌లో చేరికలు



**కొడంగల్, జూన్ 18 (నినాదం న్యూస్):** బిఆర్ ఎస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గ వర్కింగ్ ప్రసిడెంట్ మడిగె శ్రీనివాస్ ఆధ్వర్యంలో కుదురుమళ్ళ గ్రామంలో అధికార కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నంనరేందర్ రెడ్డి గులాబీ కండువాలు కప్పి బిఆర్ ఎస్ లోకి ఆహ్వానించారు. ఇదే గ్రామంలో గత పదిరోజుల కిందటనే కాంగ్రెస్ ను వీడి బిఆర్ ఎస్ లో చేరారు. ఇలా కొద్ది రోజుల వ్యవధిలోనే కాంగ్రెస్ కు ప్రజలు దూరమవుతుండడం వల్ల బిఆర్ ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం మొదలవుతుంది.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ ఎస్ పార్టీ అధిక సంఖ్యలో సీట్లు గెలుచుకుంటుందనీ బిఆర్ ఎస్ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. బిఆర్ ఎస్ లో చేరిన వారిలో వడ్ల బ్రహ్మం, సున్నపు చిన్న బాలకృష్ణ, ఎరుకలి రామప్ప, సవారీ గోవిందు, రాంపురం దస్తప్ప, పోగుల బుగ్గప్ప, జూలేపల్లి శామప్ప, పెద్ద లక్ష్మణ్ రాయప్ప, తోపాటు 50 మంది గులాబీ తీర్థం పుచ్చుకున్నారు.ఈకార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులు పి.శ్రీనివాస్, నరసింహ రెడ్డి, గడ్డమీది వెంకటప్ప, శివరాజా, ఇమ్రాన్, వెంకట్ రాములు, కొత్త గోపాల్, సున్నపు వెంకటేష్, బొజ్జప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంజీవ్‌కుమార్ జన్మదిన వేడుకలు



**అల్వాల్, జూన్ 18 (నినాదం న్యూస్):** కాంగ్రెస్ కంటెస్టెంట్ కార్పొరేటర్ వెంకటాపురం డివిజన్ అభ్యర్థి డి ఎస్ సంజీవ్ కుమార్ జన్మదిన వేడుకలు ముత్యాలమ్మ గుడి ప్రాంగణంలో కార్యకర్తల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పాల్గొని ఆశీర్వాదాలు అందజేశారు. కలకాలం సుఖశాంతులతో ప్రజల మధ్య ఉండి సేవలు అందించాలని ఆయన కోరారు కార్యకర్తలకు లంచ్ ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమంలో అల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నిమ్మ అశోక్ రెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, సీనియర్ నాయకుడు చంద్రశేఖర్, భాస్కర్ ,కిట్టు, రఘు, శివ వీనస్ మేరీ, పద్మ, నిర్మల, శకుంతల నాయుడు, సరోజ, గాయత్రి, శశికళ ,తదితరులు పాల్గొన్నారు.

## సురేష్ సేవా సమితి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మర్రి జన్మదిన వేడుకలు



**అల్వాల్, జూన్ 18 (నినాదం న్యూస్):** నార్ల సురేష్ సేవ సమితి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలుమచ్చ బొల్లారంలోని ఏం ఫర్ సేవ అనాథాశ్రమంలో నిర్వహించుకోవడం జరిగింది.సురేష్ సేవా సమితి సభ్యులు బిఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. తదనంతరం పిల్లలతో కలిసి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో సురేష్ సేవా సమితి సభ్యులు బిఆర్ఎస్ నాయకులు అధికసంఖ్యలో పాల్గొన్నారు

## బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకుందాం

- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, జూన్ 18 (నినాదం న్యూస్):** తెలంగాణలో విశేషమైన ఆధ్యాత్మిక ఉత్సవంగా బోనాల పండుగను ప్రతి ఏటా ప్రజలు భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహిస్తున్నారని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ తెలిపారు. ఈ ఉత్సవాల నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం అమ్మవారి ఆలయాలకు నిధులు మంజూరు చేస్తోందని ఆయన పేర్కొన్నారు.అర్హత (రిజిస్ట్రేషన్) కలిగిన ఆలయ కమిటీలకు నిధుల కోసం దరఖాస్తులను ఈ నెల 25వ తేదీలోగా చింతల్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో స్వీకరిస్తున్నామని వివరించారు.

## అక్షరభ్యాసం కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్




**కుత్బుల్లాపూర్, జూన్ 18 (నినాదం న్యూస్):** జగద్గిరిగుట్ట డివిజన్ రింగుబస్తీ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన బడిబాట అక్షర అభ్యాసం కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులతో అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నూతనంగా పాఠశాలలో చేరిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించాలన్నారు. పాఠశాలలో మౌలిక వసతుల కల్పన కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కమల, ఉపాధ్యాయులు రేఖ, సుష్మ, జితేందర్, షణ్ముఖ నాయకులు పాపయ్య గౌడ్, మల్లారెడ్డి, సిహెచ్ మహేందర్ రెడ్డి, హనుమంతు, యాదగిరి, వెంకటేష్, బసవేశ్వర్, సంపత్ రెడ్డి, సిద్ధులు, శాంతి, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## నాచారం డివిజన్ బీజేపీ నూతన కమిటీ ఏర్పాటు

**నాచారం, జూన్ 18 (నినాదం న్యూస్) :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మరియు జిల్లా నాయకత్వం ఆదేశాల మేరకు నాచారం డివిజన్ బీజేపీ పూర్తి స్థాయి కమిటీని డివిజన్ అధ్యక్షులు నవీన్ కుమార్ ప్రకటించారు. అధ్యక్షులు కొమ్మగల్ల నవీన్ కుమార్, ఉపాధ్యక్షులు వెంకట్ నాయక్ నేనావత్, వీర ప్రతాప్ రెడ్డి, సాయి గౌడ్, జ్యోతి రెడ్డి ప్రధాన కార్యదర్శులు పాదం వెంకటేష్, మెట్టు ఉదయ్ కిరణ్ రెడ్డి కార్యదర్శులు ఆనంద్ గుప్తా, రమేష్ కుమార్, నవీన్ రెడ్డి, లావణ్య, కోశాధికారి రాఘవేంద్ర రెడ్డి కీసర, ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ శేఖర్ గుప్తా గాదె, సాదినేని బాలరాజ్, వెంకటేశ్వర్లు దర్శనాల, శ్రీనివాస్ యాదవ్, శేఖర్ నరాల, కృష్ణ గౌడ్, వెంకటేశ్వర్లు ఉప్పర, బంక శేఖర్ రెడ్డి, రజియా బేగం, అరుణకుమారి, ఎల్లేష్ నియామకాలతో నాచారం డివిజన్ లో బీజేపీ కార్యాచరణ మరింత శక్తివంతంగా సాగుతుందని నాయకత్వం ఆశాభావం వ్యక్తం చేసింది. పార్టీ కార్యకర్తల సమిష్టి ప్రయత్నంతో ప్రజల అభ్యున్నతి కోసం కృషి కొనసాగుతుందన్నారు.

## అక్షరాభ్యాసంలో పాల్గొన్న ఎంఈఓ



**అల్వాల్, జూన్ 18 (నినాదం న్యూస్):** మచ్చ బొల్లారం ప్రాథమిక పాఠశాల నందు అక్షరాభ్యాస కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ మురళి కృష్ణమాచారి పాల్గొని చిన్నారి చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించి అక్షరాలు దిద్దించారు. ఒకటవ తరగతిలో చేరిన 30 మంది విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని జయశ్రీ, ఉపాధ్యాయులు రిమ్బ, జయంతి, బలరాం ఉష ప్రసాద్ రావు కైలాసపతి ఉపాధ్యాయులు ఉపాధ్యాయుని వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రైతులు తీసుకున్న
# రుణాలను చెల్లించాలి

### -నాబార్డ్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు



**చేవెళ్ల జూన్ 18(నినాదం న్యూస్):-** రైతులు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలని నాబార్డ్ డీసీఓ సుధాకర్, డీడీఎం హర్ష, డీసీసీబీ ఎఫ్ఎల్సీ లక్ష్మీకాంత్, డీసీఓ అధికారి నాగేశ్వర్ అన్నారు. చేవెళ్ల సహకార సంఘం కార్యాలయంలో సొసైటీ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి అధ్యక్షతన బుధవారం నాబార్డ్ ఆధ్వర్యం లో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సొసైటీలో రుణాలు పొందిన రైతులు సకాలంలో చెల్లించి సొసైటీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. సకాలంలో రుణాలు చెల్లించి ఉత్తమ ఖాతా దారులుగా ఎంపికైన అత్తెల్లి మధుసూదన్ రెడ్డి, అర్ధ గిరీష్ రెడ్డి, మెడికల్ షాప్ ఆనంద్ లను సన్మానించి ఉత్తమ ఖాతాదారు అవార్డు అందించారు, తదుపరి కార్యక్రమం సొసైటీ కార్యాలయంలో చెట్లు నాటారు,ఈ కార్యక్రమంలో బ్రాంచి మేనేజర్ బాలకృష్ణ, కార్యదర్శి వెంకటయ్య, డైరెక్టర్స్ పైడ్ల మధు సూదన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, శ్యాలమయ్య, నర్సింలు, రాములు, సొసైటీ సిబ్బంది, రైతులు, ఖాతాదారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పదవికి అనర్హుడు కౌశిక్ రెడ్డి

- పదవి అడ్డుపెట్టుకొని అరాచకాలు చేస్తున్న ఎమ్మెల్యే
- బీఆర్ఎస్ నేతలు ఫ్రస్టేషన్‌కు గురవుతున్నారు
- స్కాం లు బిఆర్ఎస్ చేస్తే,స్కీం లు కాంగ్రెస్ అమలు చేస్తుంది..
- ప్రజా సంక్షేమమే మా ప్రభుత్వ విధానం
- మీడియాతో హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్







**.జమ్మికుంట, జూన్ 18 (నినాదం న్యూస్):** గెలిచిన 15 నెలల్లో హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అనేక బెదిరింపులు,అరాచకాలు,అక్రమాలు చేసి నియోజకవర్గం పరువు తీస్తున్నాడనీ హుజు రాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ తీవ్ర స్థాయిలో కౌశిక్ రెడ్డిపై మండిపడ్డారు.బుధవారం రోజున జమ్మికుంట పట్టణంలోని కొత్తపల్లిలో గల శ్రీభక్తఆంజనేయ స్వామి 33వ వార్షికోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలి కారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ తప్పు చేసాడు కాబట్టే కౌశిక్ రెడ్డి భయపడి ముందస్తు బెయిల్ కు పోయాడని గతంలో సన్నిహితంగా ఉన్న గ్రానైట్ వ్యాపారి కుటుంబ సభ్యులు ఏకంగా ఎమ్మెల్యేపై కేసు పెట్టడం అంటే కౌశిక్ రెడ్డి ఏ విధంగా అరాచకం చేశాడో అర్థం అవుతుందని అన్నారు.ఎన్నికల్లో గెలిపించికపోతే చస్త అని సెంటిమెంట్ తో గెలిచి ఇప్పుడు కేసు కొట్టివేయమని కోర్టుకు ఎక్కారని,న్యాయస్థానాలు ఎన్నిసార్లు మొట్టికాయలు వేసిన కౌశిక్ రెడ్డికి బుద్ధిరావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు.ఇలాంటివి ఇప్పటికైనా మానుకోవాలని అన్నారు...

**కౌశిక్ రెడ్డి పిచ్చి బీఆర్ఎస్ నాయకులకు పట్టింది..**

బీఆర్ఎస్ నాయకురాలు కవిత చెప్పినట్లుగా పార్టీలో దయ్యాలు ఉన్నాయని ఆ దయ్యంలో కౌశిక్ రెడ్డి మొదటి వరసలో ఉంటారని,కౌశిక్ రెడ్డి పిచ్చి బీఆర్ఎస్ నాయకులకు పట్టిందనీ అందుకనే ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు.కేటీఆర్ ఇంతకుముందు కొంచెం పద్ధతిగా మాట్లాడేవారని ఇప్పుడు కౌశిక్ రెడ్డి వెనక ఉండడం వల్ల ఆ పిచ్చి కేటీఆర్ కు పట్టినట్లుందని అని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి పై ఇంకోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోబోమనీ హెచ్చరించారు.ప్రజా సంక్షేమమే మా ప్రభుత్వ విధానమని,గడిచిన పదిహేను నెలల్లో మా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టామని గత బీఆర్ ఎస్ ప్రభుత్వ హయంలో కాళేశ్వరం అవినీతి,ఫోన్ ట్యాపింగ్,కార్ రేసింగ్లో అవినీతి,గొర్ల స్కాంలాంటి అవినీతిలో కూరుకుపోయారని అన్నారు.

**.దళారులను నమ్మకండి,అర్హులందరికీ దళిత బంధు అందజేస్తాం...**

దళిత బంధు విషయంలో లబ్ధిదారులెవరు దళారులను నమ్మి మోసపోవద్దని,గతంలో ఓట్ల కోసం మిమ్మల్ని వాడుకున్నారని ఓట్లు లేకపోయినా నా హుజురాబాద్ ప్రజల దళితుల కోసం ప్రభుత్వంతో మాట్లాడి దళితబంధు నిధుల విడుదలకు కృషి చేశామని అన్నారు.స్వచ్ఛందంగా అధికారులకు మీ పత్రాలు సమర్పించి నిధులు పొందాలని అన్నారు.

# రేకుర్తి భూకబ్జాలకు ఎమ్మెల్యే గంగుల నైతిక బాధ్యత వహించాలి

- రేకుర్తి రెవెన్యూలో మొత్తం సర్వే నెంబర్లు 230ఉండగా 231, 232,233 దొంగ సర్వే నంబర్లను సృష్టించిన భూమాఫియా
- ఎమ్మెల్యే గంగుల అనుచరుడు నందెల్లి మహిపాల్, అతడి గ్యాంగ్ పై షీట్లు తెరవాలి
- భూకబ్జాకు పాల్పడిన వారిని తక్షణమే అరెస్టు చేసి..పీడీ యాక్ట్ పెట్టాలి
- సీపీకి..తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అఖిల్ పాషా విజ్ఞప్తి



**.కరీంనగర్, జూన్ 18(నినాదం న్యూస్)** గత పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో కరీంనగర్ పట్టణంలో, శివారు ప్రాంతమైన సీతారాంపూర్, రేకుర్తిలో జరిగిన భూ కబ్జాలకు అప్పుడు మంత్రిగా ఉన్న ప్రస్తుత కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని తీన్మార్ మల్లన్న టీం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అఖిల్ పాషా డిమాండ్ చేశారు. బుధవారం కరీంనగర్ శివారు 18వ డివిజన్ రేకుర్తి కాళోజీ నగర్ ప్రాంతంలో కబ్జాకు గురైన సర్వేనెంబర్ 227లోని భూమిని, తన టీం, స్థానికులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అఖిల్ పాషా మీడియాతో మాట్లాడారు. గంగుల కమలాకర్ మంత్రిగా ఉన్న హయాంలో శివారు ప్రాంతమైన రేకుర్తి అభివృద్ధి చెందుతున్న దృష్ట్యా ఇక్కడి భూములకు విలువ పెరిగిపోవడంతో ఈ భూములపై కన్నేసిన మంత్రి ప్రధాన అనుచరుడు నందెల్లి మహిపాల్ తో పాటు అతడి గ్యాంగ్ కలిసి ఏకంగా రేకుర్తి రెవెన్యూ పరిధిలో 1955 ఖాస్రా పహాని నుండి నేటి వరకు కూడా మొత్తం 230 సర్వే నెంబర్లు మాత్రమే ఉండగా ఈ భూకబ్జా కోర్లు అప్పటి మంత్రి అండదండలతో రెచ్చిపోయి ఏకంగా రెవెన్యూ శాఖ తప్పుడు తోవ పట్టిస్తు 231, 232, 233 సర్వే నెంబర్లను సృష్టించి అందులో దొంగ దస్తావేజులు తయారు చేయించి, 227వ సర్వే నెంబర్ లో షేఖాన్ కుటుంబ సభ్యులకు చెందిన విలువైన భూములను అడ్డదారిలో కబ్జా చేయడానికి ప్రయత్నించారని ఆరోపించారు. ఈ అంశంపై భూమి యజమాని షేక్ అబూబకర్ ఖాలీద్ రెవెన్యూ అధికారులను సంప్రదించి, సదరు బిఆర్ఎస్ పార్టీ నాయకుడు నందేలి మహిపాల్ దస్తావేజు నకిలీదని గుర్తించి కొత్తపల్లి పోలీసులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయగా దస్తావేజులను పరిశీలించి నందెల్లి మహిపాల్, బండిపల్లి సురేందర్, బండారి మారుతితో పాటు, మరో ముగ్గురిపై 269/2025 ద్వారా కేసు నమోదు చేశారని చెప్పారు. టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలు, భూ కబ్జాలు ఒక్కొక్కటిగా బయటికి వచ్చి నందలి మహిపాల్ పై ఎన్నో కబ్జాల కేసులు ఇప్పటికే నమోదయ్యాయని, కబ్జాలు చేస్తే ప్రభుత్వం వీరిపై షీట్లు ఎందుకు తెరవడం లేదని ప్రశ్నించారు. భూ కబ్జాలకు పాల్పడిన వీరందరిపై తక్షణమే పీడియాక్ట్ నమోదు చేయాలని జిల్లా పోలీసు కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు. మహిపాల్ పై ఎన్నో కేసులు నమోదై సిపి అభిషేక్ మహంతి ఉన్నప్పుడు జైలుకు కూడా వెళ్లి రావడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రం లో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో నుంచి పోయినప్పటికి ఇంకా బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ కార్పొరేటర్లు, కిందిస్థాయి నాయకులు మాత్రం ఇంకా తామే అధికారంలో ఉన్నట్లు భ్రమలో ఉంటూ, భూకబ్జాలకు పాల్పడుతుండటం వారిపై నేటికి ఇంకా కేసులు నమోదవుతున్నా, వారి జీవన విధానంలో మార్పు రాకపోవడం సిగ్గుచేట అన్నారు. భూ కబ్జాలకు పాల్పడుతున్న ఎంతటి వ్యక్తులైన వదలకుండా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్న పోలీసుల పాత్ర అభినంద నీయమన్నారు. బిఆర్ఎస్ పార్టీ హయాంలో పోలీసులను సైతం మచ్చిగ చేసుకుని అధికార దర్పాన్ని ప్రదర్శిస్తూ భూకబ్జాలకు యథేచ్ఛగా పాల్పడిన బిఆర్ఎస్ పార్టీ నాయకులకు అడ్డు అదుపు లేకుండా పోయిందని విమర్శించారు. ఎండాకాలం పోయాక వానాకాలం వస్తుందని బిఆర్ఎస్ పార్టీ నాయకులకు తెలియదేమోనని ఎద్దేవా చేశారు. పేదలపై జులుం చేసే వారిపై, భూకబ్జాలకు పాల్పడే బీఆర్ఎస్ పార్టీ నాయకులపై ప్రజలు తిరగబడి జవాబు చెప్పాలని పిలుపునిచ్చారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో
# పిల్లలకు అక్షరాభ్యాసం



**.కరీంనగర్, జూన్ 18 (నినాదం న్యూస్):** నగరంలోని ధోబీవాడ మడేల్ ఈశ్వర స్వామి దేవాలయం లో 50 వ డివిజన్ పరిధిలోని గల అంగన్వాడీ కేంద్రం సమీకృత బాలల అభివృద్ధి సేవల పథకం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహిం చారు. అంగన్వాడీ లో కొత్తగా చేర్చు కునే పలువురు పిల్లలకు సాంప్రదా యబద్ధంగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపివో సబిత స్వయంగా అక్షరాలు దిద్దించి అక్షరాభ్యాసం చేయించారు. ప్రాజెక్ట్ సిడిపివో తో పాటు సూపర్‌వైజర్ విజయ, అంగన్వాడీ ఉపాధ్యాయురాలు పద్మావతి, ఆయా చంద్రకళ లు కూడా పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వ హించారు. కొత్తగా బడికి వచ్చే పిల్లలకు అక్షరా భ్యాసం చేయించడం మంచి సాంప్రదాయంగా కొనసాగుతుందని, ఆ సాంప్రదాయాన్ని కొనసాగిం చడం ఆనందంగా ఉందని ప్రాజెక్ట్ సిడిపివో అన్నారు. ఈ కార్యక్రమానికి పిల్లలకు కావలసిన పలకలు, బలపాలు గణ యూత్ క్లబ్ అధ్యక్షులు, సామాజిక కార్యకర్త, బీఆరెస్ నాయకులు దుద్దెల ప్రశాంత్ కుమార్ సమకూర్చగా,కొత్తకొండ లింగమూర్తి, జగన్, రాజు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వార్డులో సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

**మేడ్చల్ మల్కాజిగిరి, జూన్18,(నినాదం న్యూస్):** కంటోన్మెంట్ నియోజకవర్గం మూడవ వార్డు కు కాలనీల వాసులు బుధవారం ఎమ్మెల్యే శ్రీగణేష్ ను ఆయన నివాసంలో కలిసారు. తాగునీరు, డ్రైనేజీ, సిసి రోడ్ల సమస్యలు ఎదుర్కొంటున్నామని వాటిని పరిష్కరించాల్సిందిగా ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించారు.

# కార్మిక చట్టాల సవరణ ఆపివేయాలి

- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్



**.జమ్మికుంట, జూన్ 18 (నినాదం న్యూస్):** కార్మిక సంఘాల చట్టాలను సవరణ చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జమ్మికుంట సిఐటియు మండల కమిటీ సమావేశం జక్కుల రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో పాత వ్యవసాయ మార్కెట్ ఆవరణలో నిర్వహించారు.ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని బుక్ లేట్ ఆవిష్కరణ చేశారు. అనంతరం సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ మాట్లాడుతూ అఖిల భారత స్థాయిలో కార్మిక సంఘాలు ఇచ్చిన,,సమ్మె,, పిలుపుమేరకు జూలై 9 వ తేదీన, దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో జమ్మికుంట మండల సిఐటియు కమిటీ కార్మికులందరూ పాల్గొంటారని,ఈరోజు జరిగిన సమావేశంలో తీర్మానం చేశారు.కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం, అధికారంలోకి వచ్చే ముందు అచ్చేదిన్ అగయ అంటూ నోట్ల రద్దుతో నల్లధనాన్ని వెలికి తీసుకొచ్చి కుటుంబాన్ని 15 లక్షలు పంచుతామని ప్రగల్బల్ పలికిన, స్టార్ట్ అఫ్ ఇండియా మేక్ ఇన్ ఇండియా, ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి, దేశంలో కొత్త ఉద్యోగాలు కల్పించకపోగా, ఉన్న పరిశ్రమలు మూతబడి లక్షలాది మంది కార్మికులు రోడ్డున పడుతున్నారని రోజువారీ కూలీల కూడా పని దొరకడం లేదని, కొత్త పరిశ్రమలు తీసుకురాకపోగా, ఉన్న ఉద్యోగాలను, పర్మినెంట్ లేకుండా చేస్తూ, మొత్తం ప్రైవేటు, కార్పొరేట్ ,అంబానీ అదానీ లాంటి కంపెనీలకు, ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా అమ్మివేస్తూ, దేశంలో, మతోన్మాదం , ప్రక్క దేశాలపై యుద్ధం ,పేరుతో, ప్రజా సమస్యలను ప్రక్కదో వ పట్టిస్తూ, అధికారమే ధ్యేయంగా, అమెరికా అగ్రరాజ్యానికి, భారతదేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతూ, కార్మికులను కట్టు బానిసలుగా చేసేందుకు, కార్మిక చట్టాల సవరణకు పూనుకుంటుందని దీన్ని ఎంత మాత్రం, కార్మిక సంఘాలు సహించమని, గతంలో రైతు వ్యతిరేక చట్టాలు తీసుకువచ్చి, రైతులు ఉద్యమించి ప్రతిఘటించడంతో, తలవంచి క్షమాపణ కోరిన నరేంద్ర మోడీ ప్రభుత్వానికి, రేపు భవిష్యత్తులో కూడా కార్మిక చట్టాలను సవరణను అమలు చేస్తే, బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం, కార్మిక ఆగ్రహానికి గురికాక తప్పదని అన్నారు. తదుపరి పరిణామాలు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల సీనియర్ నాయకులు, సాగర్ల రాజయ్య మండల కమిటీ సభ్యులు, బహిరం సమ్మయ్య ,గడ్డం శోభన్, గేరా రాజకుమారి, చాగర్ల కుమార్, కొండ్రా క్రాంతి, ఖలీల్ పాషా, కన్నం సదానందం తదితరులు పాల్గొన్నారు.


# రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ

### -దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు



**.జమ్మికుంట, జూన్ 18 (నినాదం న్యూస్):** రేవంత్ రెడ్డి సర్కార్ రాష్ట్రంలో రైతులకు పెట్టుబడి సహాయం కింద అందించే రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసిందని కాంగ్రెస్ పార్టీ ఇల్లందకుంట మాజీ మండల అధ్యక్షులు శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మూడు రోజుల నుండి రైతు భరోసానిధులను రైతుల ఖాతాలలో ఎకరానికి 6000 చొప్పున జమ చేయడం జరిగిందని అన్నారు. సాగు చేసే ప్రతి ఎకరానికి రైతు భరోసా విడుదల చేశారన్నారు. వర్షాకాలం రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలలో జమ కావడం వల్ల రైతుల కళ్ళలో ఆనందోత్సవాలు వెల్లి విరిసాయన్నారు. ఎకరానికి 6000 చొప్పున జమ చేశారు అన్నారు 9 రోజులలో తొమ్మిది వేల కోట్లు అర్హులైన ప్రతి ఒక్క రైతు ఖాతాలలో జమ చేస్తారని అన్నారు. 70 లక్షల రైతన్నల చెంతకి నేరుగా వారు అకౌంట్లో జమ చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిన్నర వ్యవధిలో రైతుల సంక్షేమానికి రాష్ట్ర బడ్జెట్లో పెద్దపీట వేసింది అన్నారు దేశంలో ఏ రాష్ట్రం ఇంత ఎక్కువ ఖర్చు చేసిన దాఖలాలు లేవు అని వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు ధాన్యం కొనుగోలు సన్నాలకు బోనస్ ,రైతు బీమా, పంట బీమా ఇస్తున్న ప్రభుత్వం మన కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. గత ప్రభుత్వం పంట బీమా నిర్వీర్యం చేసిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు అందించే రైతు భరోసా పెట్టుబడి సహాయం పొందడానికి ఇంతవరకు దరఖాస్తు చేసుకొని రైతు సోదరులు దరఖాస్తు చేసుకోవాలని ఈ అవకాశం ఈనెల 20 వరకు ఉందని రైతులు వారి వెంట పట్టాదారు పాసుబుక్ ,ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్ మొబైల్ నెంబర్ తో వ్యవసాయ శాఖ ఏవో ,ఏఈవో కు అందజేయాలన్నారు. గతంలో దరఖాస్తు చేసుకున్న రైతు భరోసా వస్తున్న రైతులు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు.

## ఒలింపియాడ్‌లో
# పారమిత విద్యార్థుల ప్రతిభ




**.కరీంనగర్, జూన్ 18(నినాదం న్యూస్):** ఇటీవల జరిగిన ఇండియన్ టాలెంట్ ఒలింపియాడ్ ఐటిఓ లో స్థానిక కొత్తపల్లి మండలం పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి పలు స్థానాలను కైవసం చేసుకున్నారు. గణితం లో కె.అగస్త్య విశ్రుత్ 9వ తరగతి రాష్ట్రస్థాయిలో 3వ ర్యాంకు సాధించి నగదు బహుమతి గెలుపొందారు. అదేవిధంగా జి.ఆరుష్ రెడ్డి 6వ తరగతి, సాయిరి శిత్ జె. 8 వ తరగతి లు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి ప్రశంసా పత్రాలు, మెడల్ ఆఫ్ ఎక్సలెన్స్ సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపీ కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా పతకాలు సాధిం చిన విద్యార్థులను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాదరావు, డైరెక్టర్లు రశ్మిత, ప్రసూన, అనూకర్ రావు, రాకేష్, వియుయం. ప్రసాద్, వినోద్ రావు, టియస్వి. రమణ, హన్మంత రావు లు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ, కోఆర్డినేటర్లు రాము, నాగరాజు, గణిత ఉపాధ్యాయులు వీరలక్ష్మి , ప్రదీప్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

**చేవెళ్ల జూన్ 18(నినాదం న్యూస్):-** విద్యతోనే రేపటికీ ఉజ్వల భవిష్యత్తు అని శాసనసభ్యులు కాలే యాదయ్య అన్నారు. బుధవారం చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లి పట్టణంలోని మోడల్ స్కూల్ పాఠశాలలో నిర్వహించిన 100 రోజుల ప్రణాళిక ప్రత్యేక కార్యక్రమంలో శాసనసభ్యులు కాలే యాదయ్య స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వివిధ ఆటలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాలు ఎంచుకుని, లక్ష్యసాధన కోసం కృషి చేయాలని, విద్య తోటే సామాజిక న్యాయం, విద్యే రేపటి భవిష్యత్తు అని అన్నారు. విద్యార్థి దశ నుంచి, ఉపాధ్యాయులు చెప్పింది విని సాద్ మార్గంలో నడవాలని సూచించారు.

## శివాలయంకు బోర్ వెల్ వేయించిన కేంద్ర మంత్రి బండి సంజయ్



**.కరీంనగర్, జూన్ 18(నినాదం న్యూస్):** కరీంనగర్ నగరపాలక సంస్థ 7వ డివిజన్ పరిధిలో గల సదాశివపల్లిలోని శివాలయానికి కేంద్రమంత్రి బండి సంజయ్ బోర్ వెల్ వేయించారు. శివాలయం కు నీటి సమస్య ఉండడంతో స్థానిక ప్రజలు ఇటీవల ఏడవ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ , బీజేపీ నేత తోట సాగర్ దృష్టికి సమస్యను తీసుక వెళ్లారు. ఈ విషయాన్ని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లి శివాలయానికి బోర్ వెల్ వేయించడానికి తోట సాగర్ కృషి చేశారు. శివాలయానికి వచ్చే భక్తుల నీటి అవసరాల సౌకర్యార్థం అడిగిన వెంటనే బోరు వేయించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కు ఏడవ డివిజన్ సదాశివ పల్లి ప్రజల పక్షాన తోట సాగర్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో కోటి నర్సిం హరెడ్డి, రాజశేఖర్, సంపత్, సంజీవ్, శ్రీనివాస్, సతీష్, సంతోష్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా నిధులు విడుదల



**.వెల్గటూర్, జూన్18 (నినాదం న్యూస్):** రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం తీపి కబురునందిం చింది. వానాకాలం పంటలకు సంబంధించి ప్రస్తుతం మూడు ఎకరాల లోపు రైతు భరోసా నిధులను ప్రభుత్వం విడుదల చేసినట్టు మండల వ్యవసాయ అధికారి సాయి కిరణ్ తెలిపారు.రైతు భరోసా వానకాలం పంటకు గాను 2025-26 కు గాను రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 16 వ తేది నుంచి రైతు బ్యాంకు ఖాతాలో ఎకరానికి ఆరు వేల చొప్పున జమ చేసినట్టు పేర్కొన్నారు.వెల్గటూర్ మండలానికి సంబంధించి ఇప్పటి వరకు వెల్గటూర్ క్లస్టర్ నందు 4582 రైతులకు గాను 2,77,90,527 రూపాయలు, అలాగే చెగ్యం క్లస్టర్ నందు 3339 మంది రైతులకు గాను 2,26,15,246 రూపాయలు రైతు ఖాతాలో జమ అయినట్టు తెలిపారు.

## మత్తు పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు

**.కరీంనగర్, జూన్ 18(నినాదం న్యూస్)** నిషేధిత మత్తు పదార్థాల విక్రయాలపై కఠిన చర్యలు తప్పవనీ కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం హెచ్చరించారు. కమిషనరేట్ పరిధిలో నార్కోటిక్ సెల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేశామని, ఈ సందర్భంగా బుధవారం ఆయన వెల్లడించారు. నార్కోటిక్ జాగిలం లియో తో జిల్లా కేంద్రంలో తనిఖీలను ముమ్మరం చేసినట్లు ఆయన తెలిపారు.కమిషనరేట్ పరిధిలో నిషేధిత గంజాయి, మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను నిరోధించడానికి కరీంనగర్ ఒకటవ ఠాణా పోలీసులు బుధవారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. బస్టాండ్, పార్సిల్ కార్యాలయాలు, కిరాణా షాపులు, పాన్ షాపులు, హోస్టళ్లు, అనుమానిత ఇళ్లలో ఎస్సై రాజన్న ఆధ్వర్యంలో ఈ తనిఖీలు జరిగాయి. నార్కోటిక్స్ విభాగంలో ప్రత్యేక శిక్షణ పొందిన పోలీస్ జాగిలం, డాగ్ హ్యాండ్లర్ కానిస్టేబుల్ ఎ. శంకర్ కూడా ఈ తనిఖీల్లో పాలుపంచు కున్నారు.ప్రజలు బాధ్యతా యుతంగా వ్యవహరించి, ఎవరైనా వ్యక్తుల వద్ద ప్రభుత్వం నిషేధించిన గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలు ఉన్నా, వాటిని విక్రయిస్తున్నట్లు సమాచారం ఉన్నా వెంటనే డయల్ 100కు కాల్ చేసి పోలీసులకు తెలియజేయాలని ఆలం విజ్ఞప్తి చేశారు.

## మానేరుపై చెక్ డ్యామ్ నిర్మాణాన్ని చేపట్టండి

**.జమ్మికుంట, జూన్ 18 (నినాదం న్యూస్)** :పెద్దపెల్లి జిల్లా రూపు నారాయణపేట జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామాల మధ్య ఉన్న మానేరుపై గతంలో నిర్మించిన చెక్ డ్యామ్ కూలిపోవడంతో నీరు నిలువ లేకుండా పోతుందని వెంటనే నూతన చెక్ డ్యామ్ ను నిర్మించి సహకరించాలని జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన పలువురు రైతులు ఎమ్మెల్యే విజయ రమణారావును కోరారు. బుధవారం మానేరు నదిపై నూతన బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యేను విలాసాగర్ గ్రామస్తులు కలిశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ, బ్రిడ్జి నిర్మాణం పూర్తయిన తర్వాత చెక్ డాం నిర్మాణానికి కృషి చేస్తానని చెక్ డాం నిర్మిం చడం వల్ల రెండు గ్రామాలకు ఉపయోగంగా ఉంటుందని తాకు సాగునీటికి ఇబ్బంది లేకుండా అందరికీ అవసరమైన ఈ కార్యక్రమానికి నా సహకారం ఉంటుందని తెలిపారు. నిర్మాణానికి సహకరిస్తానన్న ఎమ్మెల్యేకు విలాసాగర్ రైతులు కృతజ్ఞతలు తెలిపారు.



# వర్షాకాలంలో బొప్పాయి తినాల్సిందే...

**బొప్పాయి పండ్లు మనకు దాదాపుగా ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటాయి. కానీ బొప్పాయి పండ్లను మనం వర్షాకాలంలో ఎక్కువగా తినాల్సి ఉంటుంది. బొప్పాయి పండ్లను తినడం వల్ల అనేక పోషకాలు లభిస్తాయి. వర్షాకాలంలో ఈ పండ్లను తినాలా, వద్దా అని చాలా మంది సందేహిస్తుంటారు. కానీ ఈ పండ్లను ఈ సీజన్‌లోనే కచ్చితంగా తినాలని వైద్యులు సూచిస్తున్నారు. బొప్పాయి పండ్లలో అనేక ఎంజైమ్‌లు ఉంటాయి. ఇవి జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. బొప్పాయి పండ్లలో పపైన్, కైమో పపైన్ అనే ఎంజైమ్‌లు ఉంటాయి. ఇవి జీర్ణ రసాలు ఉత్పత్తి అయ్యేలా చేస్తాయి. మనం తిన్న ఆహారంలో ఉండే ప్రోటీన్లు, కొవ్వులను జీర్ణం చేయడంలో ఇవి సహాయం చేస్తాయి. వర్షాకాలంలో మన జీర్ణ వ్యవస్థ పనితీరు మందగిస్తుంది. కానీ బొప్పాయి పండ్లను తింటే జీర్ణ వ్యవస్థను యాక్టివ్‌గా ఉండేలా చేయవచ్చు. దీంతో ఆహారం సులభంగా జీర్ణం అవడమే కాదు, గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం, మలబద్దకం వంటి సమస్యలు తగ్గుతాయి.**

## ఇన్ఫెక్షన్లకు చెక్..

వర్షాకాలంలో ఫుడ్ పాయిజనింగ్ జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. కానీ బొప్పాయి పండును తింటే ఫుడ్ పాయిజనింగ్‌ను నివారిస్తుంది. ఇందుకు కారణం అయ్యే బ్యాక్టీరియా, ఇతర క్రిములను నాశనం చేసే గుణాలు బొప్పాయి పండ్లలో ఉంటాయి. ఈ పండ్లను తింటే విరేచనాలు తగ్గుతాయి. పొట్టలో ఉండే నులి పురుగులు సైతం నశిస్తాయి. మలబద్ధకం ఉన్నవారు బొప్పాయి పండ్లను తింటుంటే ఫలితం ఉంటుంది.

విరేచనం సాఫీగా అవుతుంది. పేగుల్లో ఉండే మలం పూర్తిగా బయ టకు వస్తుంది. బొప్పాయి పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. విటమిన్ ఎ, విటమిన్ ఇ, ఫ్లేవనాయిడ్స్ తదితర యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఈ పండులో అధికంగా ఉంటాయి. ఇవి వర్షాకాలంలో సహజంగానే మనకు వచ్చే ఇన్ఫెక్షన్లను తగ్గించ డంలో సహాయం చేస్తాయి. ఈ సీజన్‌లో వచ్చే ఫ్లూ, దగ్గు, జలుబు వంటి ఇన్‌ఫెక్షన్లను తగ్గేలా చేస్తాయి. ఈ పండులోని విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు రోగ నిరోధక శక్తిని పెంచి వ్యాధులను తగ్గేలా చేస్తాయి. కనుక ఈ సీజన్‌లో బొప్పాయి పండ్లను విడిచి పెట్టకుండా తినాలని వైద్యులు సూచిస్తున్నారు.

## నొప్పులు, వాపులకు...

బొప్పాయి పండ్లను తినడం వల్ల శరీరంలోని వాపులు, నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ పండ్లలో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు నొప్పులు, వాపులను తగ్గిస్తాయి. ఆర్థరైటిస్ నొప్పులు ఉన్నవారికి బొప్పాయి పండ్లు ఎంతగానో మేలు చేస్తాయి. బొప్పాయి పండ్లలో ఉండే విటమిన్లు ఎ,సి,ఇ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయం చేస్తాయి. వర్షాకాలం కారణంగా గాలిలో తేమ అధికంగా ఉంటుంది. దీంతో చర్మం డల్‌గా మారుతుంది. కొందరికి దురదలు వచ్చే అవకాశాలు ఉంటాయి. అలాంటి వారు బొప్పాయి పండ్లను తింటుండాలి. లేదా వీటిని గుజ్జుగా చేసి ఫేస్ ప్యాక్‌లా కూడా ఉపయోగించవచ్చు. బొప్పాయి పండు ఫేస్ ప్యాక్‌ను వాడితే ముఖం కాంతివంతంగా మారి మెరుస్తుంది. యవ్వనంగా కనిపిస్తారు. మొటిమలు, మచ్చలు సైతం పోతాయి.



## బరువు తగ్గేందుకు...

వర్షాకాలంలో తలెత్తే విరేచనాల సమస్య వంటి వాటి కారణంగా కొందరికి శరీరంలో ద్రవాలు త్వరగా బయటకు పోతాయి. అలాంటి వారు బొప్పాయి పండ్లను తింటుంటే ఫలితం ఉంటుంది. ఈ పండ్లలో ఉండే ఎంజైమ్‌లు జీవక్రియలను సరిగ్గా నిర్వహించడంలో సహాయం చేస్తాయి. దీంతో క్యాలరీలు సులభంగా ఖర్చవుతాయి. బరువు తగ్గుతారు. బరువు తగ్గాలనే డైట్‌లో ఉన్నవారు బొప్పాయి పండ్లను రోజూ తింటుంటే ఫలితం ఉంటుంది. ఈ పండ్లలో ఉండే విటమిన్ ఎ కంటి చూపును మెరుగు పరుస్తుంది. కళ్లను రక్షిస్తుంది. వయస్సు మీద పడడం వల్ల వచ్చే శుక్లాల సమస్య రాకుండా చూస్తుంది. బొప్పాయి పండ్ల గ్లైసీమిక్ ఇండెక్స్ (జీఐ) విలువ చాలా తక్కువగా ఉంటుంది. అందువల్ల షుగర్ ఉన్నవారు ఈ పండ్లను తిన్నా షుగర్ లెవల్స్ పెరగవు. పైగా ఈ పండ్లలో ఉండే ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు షుగర్‌ను తగ్గించేందుకు సహాయం చేస్తాయి. కనుక డయాబెటిస్ ఉన్నవారు ఈ పండ్లను తింటే ఎంతో మేలు జరుగుతుంది. ఇలా బొప్పాయి పండ్లను వర్షాకాలంలో ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలను పొందవచ్చని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు



## అవని

### అనారోగ్య సమస్యలు ఉన్నవారు బొప్పాయి పండ్లను ఎట్టి పరిస్థితిలోనూ తినకూడదు..!

బొప్పాయి పండ్లు మనకు ఏడాది పొడవునా దాదాపుగా అన్ని సీజన్లలోనూ లభిస్తాయి. ఈ పండ్లు తియ్యగా, ఎంతోరుచగా ఉంటాయి. బొప్పాయి పండ్లను చాలా మంది ఎంతో ఇష్టంగా తింటుంటారు. ఈ పండ్లను తింటేఅనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగు తాయి. బొప్పాయి పండ్ల ముక్కలను ఫ్రూట్ సలాడ్‌లో వేసి తింటుం టారు. బొప్పాయిని తినడం వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. మలబద్ధకం తగ్గుతుంది. గ్యాస్, కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం లభిస్తుంది. బొప్పాయి పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. బొప్పాయి పండును తినడంవల్ల అనేక లాభాలు కలిగే మాట వాస్తవమే అయినప్పటికీ దీన్ని కొందరు మాత్రం తినకూడదు. అలర్జీలు ఉన్నవారు...

అలర్జీలు ఉన్నవారు బొప్పాయి పండ్లను తిన కూడదు. బొప్పాయి పండ్లను అతిగా తిన్నా కూడా అలర్జీలు వసా_యి. బొప్పాయి పండ్లలో ఉండే ఎంజైమ్‌ల మోతాదు శరీరంలో ఎక్కు వైతే అలర్జీలు వస్తాయి. ముఖ్యంగా శ్వాసకోశ సమస్యలు వస్తాయి. శ్వాస తీసుకోవడం కష్టంగా ఉంటుంది. కనుక అలర్జీలు ఉన్నవారు ఈ పండు జోలికి పోకపోవడమే మంచిది. అలాగే విరేచనాల సమ స్య ఉన్న వారు కూడా బొప్పాయి పండ్లను తినకూడదు. ఎందుకంటే బొప్పాయి పండ్లలో సహజసిద్ధమైన లాక్సేటివ్ గుణాలు ఉంటాయి. ఇవి మలం బయటకు వచ్చేలా చేస్తాయి. కనుక మలబద్ధకం ఉన్నవారికి మేలు జరుగుతుంది. కానీ విరేచనాలు ఉన్నవారు తింటే మాత్రం సమస్య ఎక్కువవుతుంది. కనుక విరేచనాల సమస్యతో బాధపడుతున్న వారు కూడా బొప్పాయి పండ్లను తినకూడదు.

**గర్భిణీలు..**బొప్పాయి పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. కనుక ఈ పండ్లను అధికంగా తింటే అజీర్తి సమస్య ఏర్పడే అవకాశం ఉంటుంది. దీంతో గ్యాస్, కడుపు ఉబ్బరం కూడా వస్తాయి. ఆహారం సరిగ్గా జీర్ణం కాని వారు బొప్పాయి పండ్లను మోతాదులో తింటేనే ఫలితం ఉంటుంది. అతిగా తింటే మాత్రం సమస్య ఇంకా ఎక్కువవుతుంది. అలాగే గర్భిణీలు కూడా బొప్పాయి పండ్లను తినకూడదు. ఇవి గర్భస్రావం అయ్యే అవకాశాలను పెంచుతాయి. దీని వల్ల ఎంతో హాని కలుగుతుంది. కాబట్టి గర్భిణీలు కూడా ఈ పండ్లకు దూరంగా ఉండాలి. అలాగే జీర్ణ సమస్యలు ఉన్నవారు డాక్టర్ సూచన మేరకు ఈ పండ్లను తినడం ఉత్తమం. లేదంటే విరేచనాలు లేదా వాంతులు అయ్యే అవకాశాలు ఉంటాయి.

**కిడ్నీ వ్యాధులు ఉంటే...** బొప్పాయి పండ్లలో ఉండే ఎంజైమ్‌ల కారణంగా కిడ్నీ వ్యాధులు ఉన్నవారికి సమస్య మరింత ఎక్కువయ్యే ప్రమాదం ఉంటుంది. కిడ్నీ సమస్యలు ఉన్నవారు కూడా డాక్టర్ సూచన మేరకే ఈ పండ్లను తినాల్సి ఉంటుంది. అదేవిధంగా కొన్ని రకాల మందులు వాడే వారు కూడా బొప్పాయి పండ్లను తినకూడదు. దీర్ఘ కాలిక అనారోగ్య సమస్యల కోసం మందులను వాడు తున్న వారు డాక్టర్ సూచన మేరకే ఈ పండ్లను తినాలి. ఈ విధంగా బొప్పాయిని తినడంలో కచ్చితంగా నియమాలు పాటించాల్సి ఉంటుంది. లేదంటే ఇబ్బందులు ఎదురయ్యే అవకాశాలు ఉంటాయి.

## నినాదం మార్కెట్

## NINADAM MARKET

### ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు..
### నష్టాల్లో ముగిసిన మార్కెట్లు..



దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాల్లో ముగిశాయి. పశ్చిమాసియాలో ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య తీవ్ర ఉద్రికత్తలు కొనసాగుతున్నాయి. యుద్ధ భయాలు నెలకొన్నాయి. ఈ ప్రభావం దేశీయ మార్కెట్లపై ప్రభావం పడింది. అదే సమయంలో మెరికా ఫెడరల్ రిజర్వ్ పాలసీ నిర్ణయం బుధవారం రాత్రి వెలువడనున్న నేపథ్యంలో మదుపరులు అప్రమత్తంగా వ్యవహరించారు. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్.. 81,314.62 పాయింట్ల వద్ద నష్టాల్లో మొదలైంది. ఆ తర్వాత సూచీలు లాభాల్లోకి దూసుకెళ్లాయి. కొద్దిసేపటికే మళ్లీ ఒడిదుడుకులను ఎదుర్కొన్నాయి. ఇంట్రాడేలో 81,858.97 పాయింట్ల గరిష్టాన్ని తాకిన సెన్సెక్స్.. అత్యల్పంగా 81,237.01 పాయింట్లకు చేరింది. చివరకు 138 పాయింట్ల నష్టంతో 81,444.66 వద్ద ముగిసింది. నిఫ్టీ 41 పాయింట్లు పతనమై 24,812.05 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో దాదాపు 1486 షేర్లు లాభపడగా.. 2,342 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో అత్యధికంగా నష్టపోయిన వాటిలో టీసీఎస్, అదానీ పోర్ట్స్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, హెచ్‌యూఎల్, అదానీ ఎంటర్‌ప్రైజెస్ ఉన్నాయి. ఇండస్‌ఇండ్ బ్యాంక్, ట్రెంట్, టైటాన్ కంపెనీ, మారుతి సుజుకి, మహీంద్రా అండ్ మహీంద్రా లాభాలను ఆర్జించాయి. రంగాల వారీగా, ఆటో, ప్రైవేట్ బ్యాంక్, కన్స్యూమర్ డ్యూరబుల్స్ మినహా, అన్ని ఇతర సూచీలు ఐటీ, మీడియా, మెటల్, ఆయిల్, గ్యాస్, రియాల్టీ 0.5-1 శాతం పతనమయ్యాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు 0.3 శాతం పడిపోయాయి.

### గ్రాండ్ విటారా సీఎన్‌జీ వెర్షన్
#### గరిష్ఠ ధర రూ.15 లక్షలు



కార్ల తయారీలో అగ్రగామి సంస్థయైన మారుతి సుజుకీ మరో సీఎన్‌జీ మాడల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. గ్రాండ్ విటారా ఎస్-సీఎన్‌జీ వెర్షన్‌ను మార్కెట్‌కు పరిచయం చేసింది. ఈ కారు ప్రారంభ ధర రూ.13.48 లక్షలుగా నిర్ణయించింది. రెండు రకాల్లో లభించనున్న ఈ కారు డెల్టా సీఎన్‌జీ మాడల్ ధర రూ.13.48 లక్షలు కాగా, జెటా సీఎన్‌జీ రకం రూ.15.62 లక్షలు. కిలో సీఎన్‌జీకి ఈ మాడల్ 26.6 కిలోమీటర్ల మైలేజీ ఇవ్వనున్నది.

### పని చేస్తే సరే... ఖాళీగా ఉంటే కుదరదు..
#### టీసీఎస్ ఉద్యోగులకు కొత్త విధానం



ఏ సంస్థ అయినా ప్రగతి పథంలో పయనించడానికి ఉద్యోగుల పనితీరు చాలా కీలకం. వారందరూ ఆ సంస్థ లక్ష్యాలకు అను గుణంగా విధులు నిర్వర్తించినప్పుడే ఉన్నత స్థానానికి చేరుకుంటుంది. దీని వల్ల ఆ కంపెనీతో పాటు ఉద్యోగులకు కూడా ఎంతో ప్రయోజనం కలుగుతుంది. దీనిలో భాగంగా టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) తన ఉద్యోగుల కోసం కొత్త పని విధానం తీసుకువచ్చింది. దాని ప్రకారం ప్రతి ఉద్యోగికి ఏడాదికి కనీసం 225 రోజులు క్లయింట్ ప్రాజెక్టుల్లో పనిచేయాలి. గరిష్టంగా 35 రోజులు మాత్రమే బెంచ్ (ప్రాజెక్టు లేని సమయం)లో ఉండవచ్చు. ఈ విధానం జూన్ 12 నుంచి అమల్లోకి వచ్చింది. ఉద్యోగుల ఖాళీ సమయాన్ని తగ్గించి, సంస్థ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేసేలా ప్రోత్సాహించడం దీని ప్రధాన ఉద్దేశం. ది రిసోర్స్ మెనేజ్ మెంట్ గ్రూప్ (ఆర్ఎంజీ) గ్లోబల్ హెడ్ చంద్రశేఖరన్ రామ్ కుమార్ ఈ కొత్త పని విధానాన్ని రూపొందించారు. టీసీఎస్ లోని శ్రామిక శక్తి విస్తరణను ఆర్ఎంజీ పర్యవేక్షిస్తుంది. ప్రతి ప్రాజెక్టుకు ప్రతిభ కలిగిన వారిని కేటాయించేలా చూస్తుంది. ఉద్యోగులందరికీ అన్ని సమయాల్లో ప్రాజెక్టులు కేటాయిస్తుంది. కొత్త విధానం వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయని ఆ సంస్థ ప్రతినిధులు చెబుతున్నారు. ఉద్యోగులు ఎక్కువ కాలం బెంచ్ లో ఉంటే జీతం, కెరీర్ గ్రోత్, విదేశీ అవకాశాలు తదితర వాటిపై ప్రతి కూల ప్రభావం పడుతుందన్నారు. కొత్త నిబంధనల ప్రకారం ప్రాజెక్టు లేని ఉద్యోగులు తమకు తాముగా పని వెతుక్కోవాలి. అంటే బెంచ్ లో ఉన్న ఉద్యోగి తమ యూనిట్ లేదా, రీజినల్ ఆర్ఎంజీని సంప్రదించాలి. సంస్థ అందించే అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి. తద్వారా తమ నైపుణ్యాలను పెంచుకునేందుకు చర్యలు తీసుకోవాలి. బెంచ్ లో ఉండే ఉద్యోగులు రోజుకు 4 నుంచి 6 గంటల పాటు టీసీఎస్ ఐఇవాల్వ్ ఫ్రోస్కో ప్లే, వీఎల్ఎస్ వంటి అంతర్గత ప్లాట్ ఫాంలతో పాటు, లింక్డ్ ఇన్ వంటి బయట వాటిని నేర్చుకోవాలి. ఆర్ఎంజీ సిఫారసు చేసిన విధంగా వ్యక్తిగత సెషన్లకు హాజరుకావాలి. టీసీఎస్ లో పనిచేసే ఉద్యోగులందరూ తప్పనిసరిగా ఆఫీసుకు రావాలని నిబంధనలు చెబుతున్నాయి. వారందరూ ఆఫీసు నుంచి పని చేయాల్సి ఉంటుంది. వర్క్ ఫ్రం హోమ్, ఫ్లెక్సిబుల్ పని ఏర్పాట్లకు అనుమతి ఇవ్వరు. అయితే అత్యవసర సమయలో ఆర్ఎంజీ అనుమతితో తాత్కాలికంగా ఫ్లెక్సిబుల్ పని చేసేలా అవకాశం కల్పిస్తారు. అలాగే ఉద్యోగులు షార్ట్ టర్మ్ ప్రాజెక్టులో ఎక్కువగా ఉండకుండా చూసుకోవాలి. తరచూ ఇలాంటి వాటిలో పనిచేస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది.

### ఫ్రెంచ్ కంపెనీతో భారత్ ఫోర్జ్ ఒప్పందం



భారత రక్షణ దళాలకు "ఏరాక్" మానవ రహిత ఏరియెల్ వెహికల్ (యుఏవీ) సరఫరా కోసం ఫ్రెంచ్ కంపెనీ టర్గిస్ గైలార్డ్‌తో భారత్ ఫోర్జ్ ఒప్పందం కుదుర్చుకుంది. అతి తక్కువ ధరలో అత్యుత్తమ టెక్నాలజీని అందుబాటులో ఉంచే లక్ష్యంతో తయారుచేసినదే ఏరాక్ యూఏవీ. ఇది అత్యధిక ఎత్తులో విహరిస్తూ సుదూర తీరాలపై నిఘా పెడుతుంది. అలాగే అందు లో అమర్చిన ఎలక్ట్రో మాగ్నెటిక్ సెన్సర్లు, రాడార్ శత్రు సేనల దాడులను తట్టుకుంటూనే శత్రువుల కదలికలపై దృష్టి పెడుతుంది. ఒకటిన్నర టన్నుల పేలోడ్ సామర్థ్యం గల ఏరాక్ 24 గంటల కన్నా అధిక సమయం ఎగిరే సామర్థ్యం కలిగి ఉంది. తమ ఫ్యాక్టరీలో ఏరాక్ ఉత్పత్తి లైన్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తామని భారత్ ఫోర్జ్ ఈ సందర్భంగా తెలిపింది.

### ఎయిర్‌బస్ విడిభాగాల తయారీలోకి మహీంద్రా



మహీంద్రా గ్రూప్ అనుబంధ సంస్థ మహీంద్రా ఏరోస్ట్రక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్.. ఎయిర్‌బస్, ఎంబ్రాయర్ విమానాల విడిభాగాల తయారీలోకి అడుగు పెడుతోంది. ఇందుకోసం స్పెయిన్‌కు చెందిన ఏర్నోవా ఏరోస్పేస్ కంపెనీతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ కాంట్రాక్టు విలువ 30 కోట్ల డాలర్లు (రూ.2,585 కోట్లు). ఈ కాంట్రాక్టు కింద ఎంబ్రాయర్‌కు చెందిన సి390 మిలీనియం మిలిటరీ రవాణా విమానం సహా పై రెండు కంపెనీల విమానాలకు చెందిన మెటల్ సబ్ అసెంబ్లీలు, విడిభాగాలు తయారు చేస్తుంది. స్పెయిన్, యూకే, పోర్చుగల్, బ్రెజిల్‌లలోని ఏర్నోవా కేంద్రాలకు వాటిని సరఫరా చేస్తుంది.

### లాభాల బాటలో దేశీయ సూచీలు




ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ముదురుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్లు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. అదే బాటలో దేశీయ సూచీలు కూడా ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నాయి. మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరిస్తుండడంతో లాభనష్టాలతో దోబూచులాడుతున్నాయి. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ముదురుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్లు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. అదే బాటలో దేశీయ సూచీలు కూడా ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నాయి. మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరిస్తుండడంతో లాభనష్టాలతో దోబూచులాడుతున్నాయి. మొదట నష్టాల్లో మొదలైన సూచీలు ఆ తర్వాత లాభాల్లోకి ప్రవేశించాయి. ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ లాభాల్లో కొనసాగుతున్నాయి. మంగళవారం ముగింపు (81, 583)తో పోల్చుకుంటే బుధవారం ఉదయం దాదాపు 200 పాయింట్ల నష్టంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత లాభాల్లోకి వచ్చింది. ఒక దశలో ఏకంగా 300 పాయింట్లకు పైగా లాభపడి 81, 858 వద్ద గరిష్టాన్ని తాకింది. అయితే ప్రస్తుతం మళ్లీ కిందకు దిగి వచ్చింది. ప్రస్తుతం ఉదయం 10 గంటల సమయంలో సెన్సెక్స్ 142 పాయింట్ల లాభంతో 81, 725 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే సాగుతోంది. ప్రస్తుతా నికి 54 పాయింట్ల లాభంతో 24, 907 వద్ద రోజును ముగించింది. సెన్సెక్స్‌లో ఇండస్ ఇండ్ బ్యాంక్, బంధన్ బ్యాంక్, యూ నో మిండా, అవెన్యూ సూపర్‌మార్కెట్, మారుతీ సుజుకీ షేర్లు లాభాల్లో ఉన్నాయి. హిందుస్థాన్ జింక్, మ్యాక్స్ హెల్త్‌కేర్, పీబీ ఫిన్‌టెక్, టొరెంట్ ఫార్మా షేర్లు నష్టాల బాటలో కొనసాగుతు న్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 118 పాయింట్ల లాభంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 144 పాయింట్ల లాభంతో కొనసాగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 86.31గా ఉంది.

# మాదకద్రవ్యాలను విక్రయించిన వినియోగించిన వారిపై కఠిన చర్యలు

- కలెక్టర్ వెంకటేష్ దోత్రే



.ఆసిఫాబాద్,జూన్ 18, (నినాదం న్యూస్): జిల్లాలో మాదకద్రవ్యాలను విక్రయించిన, వినియోగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్.పి. కాంతిలాల్ సుభాష్ పాటిల్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి మాదకద్రవ్యాల నివారణపై పోలీస్, రెవెన్యూ, సంక్షేమ, విద్య, వైద్య ఆరోగ్య, రవాణా, గిరిజన సంక్షేమ, పంచాయితీ రాజ్, వ్యవసాయ, అటవీ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయం, వినియోగాలు జరగకుండా అధికారులు సమన్వయంతో వ్యవహరించి కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా జిల్లాలో గంజాయి సాగు చేయకుండా అధికారులు పర్యవేక్షించాలని, ఎవరైనా గంజాయి సాగు చేసినట్లయితే వారిని గుర్తించి వారికి ప్రభుత్వ పరంగా లభించే పథకాల లబ్ధిని రద్దు చేయాలని తెలిపారు. పాఠశాలలు, వసతి గృహాలు, గురుకులాలు, కళాశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలని, విద్యాసంస్థల పరిసరాలలో గల కిరాణా దుకాణాలు, పాన్ టేలాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని తెలిపారు. సరిహద్దు జిల్లా అయినందున పక్క రాష్ట్రం నుండి వచ్చే వాహనాలను విస్తృతంగా తనిఖీలు చేయాలని, ఆటో, లారీ డ్రైవర్లు, కూలీలకు అవగాహన కల్పించాలని తెలిపారు. మందుల దుకాణాలలో మత్తుపదార్థాలకు సంబంధించిన విక్రయాలపై తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. ఈ నెల 26వ తేదీన అంతర్జాతీయ డ్రగ్స్ డే సందర్భంగా జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు, మహిళ సంఘాలతో ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ర్యాలీలు నిర్వహించాలని, నషా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. జిల్లా ఎస్. పి. మాట్లాడుతూ వచ్చే 2 నెలలలో పోలీస్ కళాజాత బృందం వారిచే జిల్లాలలో ప్రతి సోమవారం, గురువారం మాదకద్రవ్యాల నిర్మూలనపై కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా గంజా యి, ఇతర మాదక ద్రవ్యాలను విక్రయించిన, వినియోగించిన వారిని గుర్తించి వారిపై పి.డి. యాక్టు కేసులు నమోదు చేస్తామని తెలిపారు. జిల్లాలో గంజాయి రవాణా, వినియోగంపై ప్రత్యేక నిఘా నిర్వహిస్తామని, సరిహద్దు ప్రాంతాలలో విస్తృత తనిఖీలు చేపడతామని, అధికారుల సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, జిల్లా సంక్షేమ అధికారి ఆడెపు భాస్కర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, జిల్లా రవాణా అధికారి రామ్ చందర్, జిల్లా మాధ్యమిక అధికారి కళ్యాణి, వ్యవసాయ, విద్య, ఆబ్కారీ, జాతీయ రహదారులు, డ్రగ్స్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యోగ ఆరోగ్యానికి భోగ

ఆయుర్వేద వైద్యులు.డా. ప్రభాకర్



.సుల్తానాబాద్, జూన్ 18(నినాదం న్యూస్): నిత్యం జీవితంలో ఒక గంట సమయం యోగాకు కేటాయిస్తే ఆరోగ్య భాగ్యంలభిస్తుందని ఆయుర్వే ద వైద్యుడు డాక్టర్ ప్రభాకర్ స్పష్టం చేశారు. ప్రపం చ యోగ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని బుధవారం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల సుల్తా నాబాద్ ఆద్వర్యంలోసుల్తానాబాద్మున్సిపల్ కేం ద్రంలోని శాస్త్రినగర్ లో మహాత్మా జ్యోతి బాపూ లే బాలికల గురుకుల పాఠశాల యందు ముందస్తు యోగా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ, మన దైనందిన జీవి తంలో యోగ చాలప్రాముఖ్యత సంతరించుకున్న ది అని,యోగ అనేక శారీరక,మానసిక రుగ్మతల కు పరిష్కారం చూపగలదని తెలియజేశారు. ము ఖ్యంగా పిల్లల్లో ఏకాగ్రత,మానసిక ఒత్తిడి తగ్గించ డం,వారి శారీరక ఎదుగుదలకు తోడ్పడుతుంద ని, కావున యోగాను మన నిత్య జీవితంలో ఒక భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ప్రిన్సిపాల్ కే.స్వప్న,యోగ శిక్షకురాలు సు గుణ, ఫార్మసిస్ట్ ఉమ, లక్ష్మణ్ తోపాటు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# వచ్చే మార్చి నాటికి నక్సల్స్ రహిత భారత్

- ఈ మార్పు ప్రభుత్వ రణ నీతి , సుస్థిర పాలనా విధానాల ఫలితం
- అంతర్గత భద్రతా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నాం
- ఎన్ఎస్జీ సిబ్బంది నివాస భవన సముదాయాల నిర్మాణానికి శంకుస్థాపన
- నూతనంగా నిర్మించిన స్టేడియం, స్విమ్మింగ్ పూల్ ప్రారంభించిన కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



.కరీంనగర్, జూన్ 18(నినాదం న్యూస్): 2010తో పోలిస్తే వామపక్ష తీవ్రవాద హింస 83 శాతం మేరకు తగ్గిందని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. మోదీ ప్రభుత్వ రణ నీతి , సుస్థిర పాలన విధానాల ఫలితంగానే ఈ మార్పు వచ్చిందన్నారు. 2026 మార్చి నాటికి నక్సల్స్ రహిత భారత్ లక్ష్యాన్ని సాధించేందుకు వంద శాతం పూర్తి నిబద్ధతతో ముందుకు సాగుతున్నామన్నారు. ఇది కేవలం ఒక సంకల్పమే కాదని, ఒక ఉద్యమంగా కొనసాగుతోం దన్నారు. భారత్‌ను నక్సలిజం, టెర్రరిజం నుండి విముక్తి చేసి శాంతియుత, సుసంపన్న, అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు క్రుషి చేస్తున్నామన్నారు. 2047 నాటికి భారతదేశం వికసిత భారత్ లక్ష్యాన్ని అధిగమించి విశ్వగురు స్థానంలో నిలవాలన్నదే మోదీ ప్రభుత్వ లక్ష్యమన్నారు.బుధవారం రోజున హర్యానా రాష్ట్రంలోని మానేసర్ లోని నేషనల్ సెక్యూరిటీ గార్డ్స్ క్యాంపస్ కు విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ తొలుత శౌర్యస్థల్ వద్ద విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఎన్ఎస్జీ వీరులకు నివాళులు అర్పించారు. అనంతరం ఎన్ ఎస్జీ నివాస సముదాయాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. స్థానికంగా నిర్మించిన ఎన్ఎస్జీ స్టేడియాన్ని, స్విమ్మింగ్ పూల్ ను ప్రారంభించారు. ఎన్ఎస్జీ సిబ్బంది చేపట్టిన ఆపరేషనల్ డెమో ప్రదర్శనలను తిలకించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేంద్ర మంత్రితోపాటు ఎన్ఎస్జీ డైరెక్టర్ జనరల్ బి.శ్రీనివాసన్, ఐజీలు దీపక్ కుమార్ కేడియా హెడ్ క్వార్టర్స్, మేజర్ జనరల్ ప్రవీణ్ చాబ్రా ఆపరేషన్స్, మేజర్ జనరల్ వికాస్ చౌదరి ట్రైనింగ్, ప్రిన్సీ రాణి ప్రొవిజనింగ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం బండి సంజయ్ మాట్లాడుతూ,నేషనల్ సెక్యూరిటీ గార్డ్ పేరు వినగానే మన కళ్ల ముందు కనిపించేది బ్లాక్ క్యాట్ కమాండోలు వీరత్వమే. అంకితభావం, అసాధారణ నైపుణ్యాలకు ప్రతీక నేషనల్ సెక్యూరిటీ గార్డ్. ఎన్ఎస్జీ చూపిన ధైర్య సాహసాలు దేశమంతా ఎన్నోసార్లు గర్వపడేలా చేసింది. ఉగ్రవాదంపై ఖచ్చితమైన దాడులు, హైజాక్ వ్యతిరేక ఆపరేషన్ల ద్వారా పౌరుల రక్షణ, బాంబ్ నిర్వీర్య కార్యకలాపాలు, లేదా జాతీయ విపత్తుల సమయాల్లో చేపట్టే సహాయక చర్యల సమయంలో ఎన్ఎస్జీ అసాధారణ ప్రతిభను చాటుతోంది.ఉగ్రవాద వ్యతిరేక పోరాటంలో ప్రపంచ వ్యాప్తంగా జరిగిన ప్రయత్నాలకు సంపూర్ణ మద్దతు ఇవ్వడానికి మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉంది. శాంతియుత, సుసంస్కృత సమాజాన్ని నిర్మించేందుకు కంకణం కట్టుకుంది. ఇటీవల నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ మన సక్సెస్ కు ప్రత్యక్ష ఉదాహరణ. పాకిస్తాన్ ప్రేరేపిత పహల్గాం ఉగ్రవాద దాడికి భారత్ ధీటైన జవాబిచ్చింది. మన సైన్యం పాకిస్తాన్ భూభాగంలోకి చొచ్చుకెళ్లి ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసింది. ఉగ్రవాదులను మట్టుపెట్టి వారి కుట్రలను కూలదోసిం దన్నారు.మన శక్తి కేవలం ఆయుధాల్లోనో, టెక్నాలజీలోనే లేదు. మన జవాన్ల ధైర్యసాహసాలు, క్రమశిక్షణ, దేశభక్తిలో ఉంటుంది. ఎన్ఎస్జీ కమాండోల శిక్షణ, వారి మానసిక, శారీరక ధృఢత్వం, త్యాగపూరిత సేవాభావం మనందరికీ ప్రేరణ.. ముంబై 26/11 దాడి నుండి ఇటీవలి ఉగ్రవాద చర్యల వరకు ప్రతి సందర్భంలోనూ భారత్ ఉగ్రవాదానికి గట్టి సమాధానమిస్తూ తన ప్రతిభను చాటుతున్న ఎన్ఎస్జీ కి హ్యాట్సాఫ్.ప్రస్తుతం యుద్ధం కేవలం సరిహద్దుల్లోనే కాదు. సైబర్ స్పేస్‌లో, సమాచార రంగంలో, ఇంకా మన పట్టణాల మధ్యలో కూడా జరుగుతోంది. ఉగ్రవాదం, సైబర్ దాడులు, హైబ్రిడ్ వార్ వంటి కొత్త సవాళ్లు మనముందున్నాయి. ఎన్ఎస్జీతోపాటు భద్రతా బలగాలకు కేంద్రం అన్ని విధాలా అండగా ఉంటుంది. వారి సంక్షేమం కోసం, వారి కుటుంబాల భవిష్యత్తు కోసం, భద్రమైన భారతదేశ నిర్మాణం కోసం పనిచేస్తోంది. అందులో భాగంగానే ఈ రోజు మానేసర్‌లోని ఎన్ఎస్జీ సిబ్బందికి మెరుగైన సౌకర్యాలు కల్పనకోసం వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నాం. ఇప్పటికే ఎన్ఎస్జీ ప్రాంగణం లో ప్రపంచ స్థాయి సదుపాయాలు ఉన్నాయి. దీనిని మరింత అభివృద్ధి చేయడానికి ప్రయ త్నాలు కొనసాగు తున్నాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ ఆశాజనక పురోగతిని సాధించింది. మనం అభివృద్ధి చెందుతున్న దేశం అనే దృక్పథం నుండి బయట పడి వికసిత దేశంపైపు అడుగులు వేస్తోంది. వికసిత భారత్ 2047 కేవలం ఒక రాజకీయ నినాదం కాదు. ఇది 143 కోట్ల భారతీయుల కలల సంగమం, వారి ఆకాంక్ష. వికసిత భారత్ కేవలం ఆర్థికంగా మాత్రమే శక్తివంతంగా ఉండడమే కాకుండా అక్కడ ఉగ్రవాదం, మత్తుపదార్థాల అక్రమ రవాణా, గందర గోళానికి చోటు ఉండదు. 2047 నాటికి భారతదేశం ఒక సురక్షితమైన, శక్తివంతమైన, సమ్మిళిత దేశంగా మారడం తథ్యం అన్నారు.

# మంత్రి వివేక్‌ను కలిసిన దీపక్



.ధర్మారం 18 (నినాదం న్యూస్): ఈరోజు డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నందు నూతనంగా కార్మిక ఉపాధి కల్పనా, భూగర్భ గనులు మరియు ఫ్యాక్టరీస్ శాఖ రాష్ట్ర మంత్రి వర్యులు గా పదవి బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామిని, మరియు పెద్ద పెల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీని మాల మహానాడు ఆఫ్ ఇండియా యువజన విభాగం జాతీయ ప్రధాన కార్యదర్శి మగ్గిడి దీపక్ , మరియు జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఎరకల కిషోర్, కలిసి హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు.

# పూర్తయిన డివిజన్ల పునర్విభజన ప్రక్రియ



.కరీంనగర్, జూన్ 18(నినాదం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు పురపాలక శాఖ నియమ నిబంధనల ప్రకారం కరీంనగర్ నగరపాలక సంస్థ డివిజన్ల పునర్విభజన ప్రక్రియను పూర్తి చేసి ముసాయిదాను జిల్లా కలెక్టర్ స్పెషల్ ఆఫీసర్ పమేలా సత్పతీ ఆమోదంతో ప్రభుత్వానికి సిపిఎంఏ పంపించడం జరిగిందని నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ బుధవారం రోజు ఓ ప్రకటనలో తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలో మొత్తం 66 డివిజన్లుగా పునర్విభజన చేసి ముసాయిదా పై నగర ప్రజల నుండి అభ్యంతరాలు, సూచనలు కోరడం జరిగిందన్నారు. పునర్విభజన పై వచ్చిన అభ్యంతరాలు, సూచనలను టౌన్ ప్లానింగ్, రెవెన్యూ అధికారుల సమన్వయంతో డివిజన్ల వారిగా అభ్యంతరాలను ఫీల్డ్ వెరిఫికేషన్ ద్వారా క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశామని తెలిపారు. వచ్చిన అభ్యంతరాల ప్రకారం దరఖాస్తులను ఒక్కొక్కటిగా క్షుణ్ణంగా పరిశీలించి తుది డ్రాఫ్ట్ ను జిల్లా కలెక్టర్ ఆమోదానికి పంపించి.... మరో మారు జిల్లా కలెక్టర్ సమక్షంలో అధికారులతో కలిసి జన్యూన్ అభ్యంతరాలు, సూచనల పై సుదీర్ఘంగా చర్చించితూ పరిశీలించిన చేసి డ్రాఫ్ట్ పూర్తి చేశామని తెలిపారు.

## ప్రతి ఒక్కరూ
# భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి



.సుల్తానాబాద్, జూన్ 18 (నినాదం న్యూస్): ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించు కోవాలి అని ముదిరాజ్ అధ్యక్షులు గుర్రాల మల్లేశం సూచించారు.సుల్తానాబాద్ మున్సిపల్ పరిధి పూసాల లో ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి, పోచమ్మ బోనాలు, బుధవారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.మహిళలు భక్తిశ్రద్ధలతో బోనం మెత్తుకొని డప్పు చప్పుళ్ల, శివసత్తుల పూనకాల తో పురవీధుల గుండా అమ్మవారి ఆలయానికి చేరుకొని మొక్కులు సమర్పించారు.ఈ సందర్భంగా గుర్రాల మల్లేశం మాట్లాడుతూ ప్రతి ఏటా పెద్దమ్మతల్లికి బోనాలు సమర్పించడం ఆనవా యితీ గా వస్తుందన్నారు. అలాగే ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా పడి ప్రజలందరూ పాడిపంటల తో సంతోషంగా ఉండాలని కోరారు.మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ప్రెసిడెంట్ గుర్రాల మల్లేశం,వైస్ ప్రెసిడెంట్ చొప్పరి శ్రీనివాస్, కార్యదర్శి కంకణాల సతీష్, మాజీ పద్నాలుగవ వార్డు కౌన్సిలర్ గుర్రాల శ్రీనివాస్,డైరెక్టర్లు సనవేణి లక్ష్మయ్య, కంకణాల కనకయ్య, భూత గడ్డ కనకయ్య, ఉస్తేం లక్ష్మీనారాయణ, కంకణాల శ్రీనివాస్, పోచవేణి రవి, మాజీ ఎంపీటీసీ కంకణాల ఆశాలు, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం మాజీ ప్రెసిడెంట్ ఉస్థేం రవి, పదమూడవ వార్డు ఇంచార్జ్ కాంగ్రెస్ నాయకులు సిద్ధ తిరుపతి, గుర్రాల కిరణ్, ముదిరాజ్‌కులస్తులు పాల్గొన్నారు.

# అత్యాచార కేసులో 10సం.రాల జైలు శిక్ష

- కాంతిలాల్ పాటిల్, ఐపిఎస్, జిల్లా ఎస్పీ



.కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జూన్ 18(నినాదం న్యూస్): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం గురుడు పేట గ్రామానికి చెందిన ఒక వ్యక్తికి అత్యాచారం కేసులో 10 సంవత్సరాల జైలు శిక్ష మరియు 40 వేల రూపాయల జరిమానా విధిస్తూ జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి ఎంవీ రమేష్ బుధవారం తీర్పు వెలువరించారు. జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ తెలిపిన వివరాల ప్రకారం... కౌటాల మండలం గురుడుపేట గ్రామానికి చెందిన 22 సంవత్సరాల యువతి పదవ తరగతి వరకు చదివి, ఇంటి దగ్గర కూలి పని చేసుకుంటూ జీవిస్తున్నది. ఆమె ఇంటి సమీపంలో నివాసముండే నీకోడ నరేష్ (22) అనే వ్యక్తి గత కొద్ది రోజులుగా ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని, వద్దన్న వినకుండా వెంటపడుతూ ఉండేవాడు. బాధితురాలు తనకు పెళ్లి సంబంధాలు ఇంట్లో వాళ్ళు చూస్తున్నారని, నా వెంట పడద్దని నరేష్ కి చెప్పింది. ఇదిలా ఉండగా 2017 మే 21 న చింతనమానపల్లి మండలానికి చెందిన ఒక వ్యక్తితో ఆ యువతి కి వివాహం జరిగింది. వివాహ అనంతరం కూడా నరేష్ ఆ యువతిని పలుమార్లు వేధింపులకు గురిచేస్తూ ఉండేవాడు. ఈ విషయంలో ఆ యువతికి,తన భర్తతో చాలా గొడవలు జరిగాయి. 2020 సెప్టెంబర్ 25న రాత్రి 11 గంటల సమయంలో కాలకృత్యాల కోసం ఒంటరిగా బయటికి వెళ్లిన తనపై అత్యాచారం చేశాడని, ఈ విషయంలో కుటుంబ సభ్యుల సమక్షంలో పలు సమావేశాలు అనంతరం ఆ యువతికి తన భర్తతో విడాకులు అయ్యాయి. ప్రేమిస్తున్నానని పెళ్లి చేసుకుంటానని మోసం చేయడమే కాక, ఇతర వ్యక్తితో పెళ్లి అయిన అనంతరం కూడా వేధింపులకు గురిచేసి అత్యాచారం చేసినందుకు బాధిత యువతి 2020 అక్టోబర్ 16న కౌటాల పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి కౌటాల ఎస్ఐ శివాజీ కేసు నమోదు చేసారు. అప్పటి కౌటాల సీఐలు బి.శ్రీనివాస్, బి.స్వామి, దర్యాప్తు చేసి నిందితున్ని కోర్టులో హాజరు పరిచారు. పిపి జగన్మోహన్ రావు, సిడిఓ అండ్ లైసెనింగ్ ఆఫీసర్ రామ్ సింగ్ ఏఎస్ఐ, సిడిఓ బాలాజీ ఎఎస్ఐ సాక్షులను హాజరు పరచగా న్యాయమూర్తి సాక్షులను విచారించారు. నేరం రుజువు కావడంతో నిందితుడు నీకోడ నరేష్ కు పది సంవత్సరాల జైలు శిక్ష మరియు 40 వేల రూపాయలు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి ఎం.వి. రమేష్ తీర్పు ఇచ్చినట్లు ఎస్పీ కాంతిలాల్ పాటిల్ తెలిపారు. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన ప్రస్తుత కాగజనగర్ డిఎస్పీ రామానుజం, కౌటాల సీఐ ముత్యం రమేష్, కౌటాల ఎస్సై విజయ్,ఇతర పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. నేరం చేసినవారు ఎవరు కూడా శిక్ష నుండి తప్పించుకోలేరని, చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని ఎస్పీ హెచ్చరించారు.

# టీడీపీ కార్యాలయాన్ని సందర్శించిన నాయకులు



.కరీంనగర్, జూన్ 18 (నినాదం న్యూస్): తెలుగుదేశం పార్టీని తెలంగా ణలో మరింత బలోపేతం చేయడమే ప్రధాన ధ్యేయంగా నాయ కులు కార్యకర్తలు ఉత్సాహంగా పని చేయాలని మాజీ రాష్ట్ర ప్రధాన కార్యద ర్శులు ఆజ్మీర రాజ్ నాయక్, గడ్డి పద్మావతి అన్నారు. పార్లమెం టు కార్యాలయాన్ని సందర్శించి పార్లమెంటు కన్వీనర్, పరిశీలకులతో పార్టీ సంస్థ గత నిర్మాణం గురించి వార్డు, గ్రామ, మండల, పట్టణ కమిటీలను అడిగి తెలుసుకు న్నారు. పార్లమెంటు పరిధిలోని 7 అసెంబ్లీ నియోజ కవర్గాల్లోని 47 మండలాలకు గాను 37 మండలాల్లో మండల కమిటీలు వేయడం జరిగిందని, మిగతా మండలాల్లో కూడా కమిటీలను త్వరగా పూర్తి చేసి రాష్ట్రపార్టీ కార్యాలయానికి పంపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడ్ హాక్ కమిటీ కన్వీనర్ వంచ శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు దామెర సత్యం, కళ్యాడపు ఆగయ్య, తీగల శేఖర్ గౌడ్, మచ్చ ఆంజనేయులు, మాజీ జెడ్పిటిసి ఆజ్మీర ప్రేమలత తదితర ముఖ్య నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## డంప్ యార్డ్ తరలింపు కోసం
# ఆల్కపూరి వాసుల వినూత్న నిరసన



.కరీంనగర్, జూన్ 18(నినాదం న్యూస్): నగరంలోని డంప్ యార్డ్ వలన శివారు కాలనీలు చాలా ఇబ్బందులను ఎదురు కుంటున్నారు ముఖ్యంగా ఆల్కపూరి కాలనీ లోని ప్రజలు పొగ వలన శ్వాశ కోశ వ్యాధులకు గురి అవుతున్నారు, డంప్ యార్డ్ తరలింపు కోసం ఎన్ని విజ్ఞప్తులు ఇచ్చిన ప్రభుత్వ అధికారుల నుండి కానీ రాజకీయ నాయకుల నుండి కానీ ఎలాంటి హామి రావట్లేదు అందుకే ఆల్కపూరి కాలనీ కిట్టి మహిళలు రాబోయే ఎలక్షన్స్ లో ఓటు వేయబోము అని ఓటు లేదు, మాకు ఊపిరి కావాలి అనే స్లోగన్ తో ముందుకు వొచ్చి దంపయార్డ్ తరలింపు హామీ వచ్చేవరకు రాబోయే ఎలక్షన్స్ లో ఓటు హక్కు వినియో గించమని కాలనీ లోని ఇండ్లలో పోస్టర్స్ ని అంటించడం జరిగింది.ఈ కార్యక్రమం లో మునిపల్లి ఫణిత, సరళ, భాగ్య లక్ష్మి, శోభ, శ్యామల, సుమతి, అన్నపూర్ణ, శ్రీలత,పద్మ, లావణ్య, కిట్టి మహిళలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అక్షరబ్యాసం



.వెల్గటూర్, జూన్ 18(నినాదం న్యూస్): మండలంలోని ప్రాథమిక పాఠశాల పాషిగామ లో విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నీలం సంపత్ మాట్లాడుతూ...అమ్మ ఆది గురువు అని అమ్మ చేత అక్షరాభ్యాసం వారి విద్యాభ్యాసానికి తొలి అడుగు అని పేర్కొన్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి ప్రభాకర్ మాట్లాడుతూ.. పాశి గామ పాఠశాలలో చేస్తున్న వినూత్న కార్యక్రమాలు, ఉపాధ్యాయుల కృషి వలన విద్యార్థుల యొక్క నమోదు గణనీయంగా పెరగడంతో పాటు జిల్లాలోని మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించడం జరిగిందని తెలియజేస్తూ ఉపాధ్యాయులను అభినందించారు.పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యా యులు నందయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయుని యొక్క అంకితభావానికి ఈ కార్యక్రమమే నిదర్శన మని ఉపాధ్యాయులను అభినందించారు. ప్రభుత్వ పాఠశాల మీద నమ్మకంతో పంపిస్తున్న తల్లిదండ్రు లను కూడా అభినందించారు.కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ బోప్పు తిరుపతి పలకలు పెన్నులు నోటుబుక్కులు అందజేసారు.పాఠశాల ఉపాధ్యాయులు మహేష్, రజిత ,ఆలయ కమిటీ చైర్మన్ బర్పటి జనార్ధన్, గోపతి నరేష్, సిఆర్పి వైద్య వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలోనే మానసిక ఆరోగ్యం, నాణ్యమైన విద్య



చేవెళ్ల జూన్18(నినాదం న్యూస్ ):- ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, మానసిక శారీరక ఎదుగుదలకి కావలసిన వాతావరణం ప్రభుత్వ పాఠశాలలు కృషి చేస్తాయని ఎంఈఓ లక్ష్మణ్ నాయక్ పేర్కొన్నారు. బుధవారం చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలం నాగర్ గూడ లోని ఎంపీపీస్ పాఠశాలలోపాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు కృష్ణ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా ఎంఈఓ లక్ష్మణ్ నాయక్ పాల్గొన్నారు.అనంతరం ఉపాధ్యాయులు, స్థానిక గ్రామ నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి విద్యార్థుల చేత అక్షరబ్యాసం చేయించారు.ఎర్రనిగూడ గ్రామానికి చెందిన రిటైర్డ్ టీచర్ రాంరెడ్డి, స్వచ్ఛందంగా నాగర్ గూడ లోని ఎంపీపీస్ పాఠశాలలో విద్యార్థులకు విద్యనందిస్తున్నాడు. నిష్పక్షపాతంగా విద్యార్థులకు, ఉచిత విద్య సేవలు అందిస్తున్నందుకు వారికి కృతజ్ఞతలు, తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే మానసిక ఎదు గుదలతో పాటు నాణ్యమైన విద్య అందుతుందని, అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నిష్ణతులైన ఉపాధ్యాయులు విద్యార్థులకు సులువైన రీతిలో పాఠాలు అర్థమయ్యేలా నేర్పిస్తారని అన్నారు. ఈ ప్రక్రియలో విద్యార్థులకు మానసిక ఒత్తిడి తగ్గుతుందని సూచించారు.

# 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం




జిన్నారం/పటాన్ చెరు జూన్ 18 (నినాదం న్యూస్): అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ఈనెల 21వ తేదీ శనివారం ఉదయం ఏడు గంటల నుండి 9 గంటల వరకు పటాన్ చెరు పట్టణంలోని మైత్రి మైదానంలో భారీ స్థాయిలో యోగా దినోత్సవం వేడుకలు ఏర్పాటు చేస్తున్నట్లు పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో.. వివిధ శాఖల అధికారులు, యోగ నిర్వహణ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం మైత్రి మైదానంలో. యోగా దినోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యోగ యొక్క ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరికి తెలియజేయాలన్న సమున్నత లక్ష్యంతో ఈ కార్యక్రమంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యోగ అనే పదం పరమాత్మతో మనస్సు యొక్క అనుసంధానం ఫలితంగా పరిపూర్ణమైన సమస్థితిని లేదా మానసిక సమతుల్యతను సూచిస్తుందని తెలిపారు. యోగ దినోత్సవం లో ప్రతి ఒక్కరి పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, సిఐ వినాయక్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, వెంకట్ రెడ్డి, మైత్రి క్లబ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల హృదయాలలో కొంతమంది జీవితకాలం నిలిచిపోతారు. కష్ట సమయాలలో ఆదుకున్న వారిగా కావచ్చు.. పేదలకు సహాయం చేసిన వారిగా కావచ్చు.. రాజకీయంగా కావచ్చు.. మరో కారణంగానైనా కావచ్చు. ఇదే కోవలోకి చెందినవారు కాకా వెంకటస్వామి. అలియాస్ గుడిసెల వెంకటస్వామి. అలియాస్ గడ్డం వెంకటస్వామి. ఐదు దశాబ్దాలుగా ఈ పేరు తెలియని వారు లేరంటే అతిశయోక్తి కాదు. దేశవ్యాప్త గుర్తింపుతో పాటు పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గంలో చెరగని ముద్ర వేసుకున్న పెద్దాయన ఆయన. హైదరాబాదులో పేదలకు లక్షలాది గుడిసెలు వేయించిన ఘనుడాయన. సింగరేణి కార్మికలకు పెన్షన్ మొదలు పెట్టించిన కార్మిక నేత ఆయన. మూతపడనున్న సింగరేణికి వడ్డీపై మారిటోరియం ఇప్పించి కాపాడిన మహా నాయకుడాయిన. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నెన్నో..



ఇప్పుడు ఇదంతా ఎందుకు చెప్పుకోవాల్సి వస్తుందంటే.. ఆయన వారసునిగా రాజకీయంలో ఉండి ఇటీవలనే కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రిగా నియమితులైన డాక్టర్ గడ్డం వివేకానంద పై జరుగుతున్న చర్చ కోసం. అంది వచ్చిన అవకాశాన్ని, కలిసి వచ్చిన శాఖలను ఉపయోగించుకొని నిరుద్యోగులకు ఉపాధి కల్పించి సింగరేణికి మరోసారి జవసత్వాలు కల్పించి 'కాకా' లా కలకాలం ప్రజల మనసుల్లో ఉంటారా అనేదే ఈ చర్చ సారాంశం. ప్రజల్లో, నిరుద్యోగుల్లో జరుగుతున్న ఈ మాటా ముచ్చటే ఈ స్పెషల్ స్టోరీ.



# 'కాకా'లా... కలకాలం నిలిచే(నా)లా..

**• వివేక్‌పై ప్రజల్లో చర్చ.. • అమాత్యునిగా అందివచ్చిన అవకాశం • నిరుద్యోగుల ఆశలు • కలిసి వచ్చిన శాఖలు**

స్టేట్ బ్యూరో, నినాదం : ఆర్థికంగా గట్టి స్థితిలో ఉన్న 'కాకా' కుటుంబానికి ప్రస్తుతం ప్రజాసేవే లక్ష్యంగా కనబడుతున్నది. నాడు 'కాకా' వెంకట్ స్వామి ప్రజలకు ఎన్నో రకాలుగా సేవ చేసి గొప్ప పార్లమెంటేరియన్ గా పేరు తెచ్చుకున్నాడు. అదే కోవలో ఆయన వారసులు గడ్డం వినోద్, గడ్డం వివేకానంద, వివేకానంద తనయుడు గడ్డం వంశీ ఇప్పుడు ప్రజాప్రతినిధులుగా ఉన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ లోని బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యేగా వినోద్ కొనసాగుతున్నారు. ఆయన గతంలో చెన్నూరు అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కార్మిక ఉపాధి శాఖ మంత్రిగా పనిచేశారు. ప్రస్తుతం ఆయన తమ్ముడు డాక్టర్ వివేక్ చెన్నూరు ఎమ్మెల్యేగా ఉండగా, వివేక్ తనయుడు గడ్డం వంశీ పెద్దపల్లి ఎంపీగా ఇటీవల గెలుపొందారు.



గెలిపించుకున్నారు. ఆ తర్వాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఇదే పార్లమెంటు నియోజకవర్గం లో పెద్దపల్లి ఎంపీగా వివేక్ తనయుడు వంశీకృష్ణ కి సీట్ ఇప్పిచ్చి రేవంత్ రెడ్డి మరోసారి ధైర్యం చాటుకుని గెలిపించుకున్నారు. ఆ తర్వాత డాక్టర్ వివేక్ కు కార్మిక ఉపాధి శాఖ మంత్రి కూడా ఇవ్వడంతో రాష్ట్రమంతా కూడా అవాక్కైయింది. తన మాటలు నమ్మి, తనను నమ్మి బీజేపీ నుంచి కాంగ్రెస్ లోకి వచ్చి పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం తమ ఆధీనంలోకి తీసుకొచ్చాడం టూ వివేక్ పై రేవంత్ నమ్మకంతో ఉన్నారు. దీంతోనే ఆయనకు రేవంత్ హామీ ఇచ్చిన మేరకు మంచి పదవి ఇచ్చారు. ఇదంతా ఇలా ఉంటే ఇప్పుడు పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలోని ప్రజల చర్చ మరో విధంగా ఉంది.

### తీర్థం పోసిన కాంగ్రెస్



కాంగ్రెస్ వాదులుగా పేరున్న కాకా వంశంలో ఆయన తదనంతరం రాజకీయ ఒడిదుడుకులు ఏర్పడ్డప్పటికీ మళ్లీ కాంగ్రెస్సే వారి కుటుంబానికి తీర్థం పోసిందని చెప్పవచ్చు. ఏడాదిన్నరక్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో చెన్నూరు, బెల్లంపల్లి రెండు సీట్లలో కాక తనయులను నిలబెట్టి కాంగ్రెస్ చరిత్ర సృష్టించింది. ఒకే పార్లమెంట్ పరిధిలో రెండు అసెంబ్లీ సీట్లు ఒకే కుటుంబానికి కేటాయించి ఒకరకంగా రేవంత్ రెడ్డి ధైర్యం చేశారు. చెన్నూరు ఎమ్మెల్యేగా ఉన్న బాల్క సుమన్ లాంటి గట్టి యువ నాయకున్ని వివేక్ మాత్రమే ఎదుర్కోగలడన్న నమ్మకంతో చివరి నిమిషంలో ఆయనను బరిలోకి దించి

### కాక లెక్కనే వివేక్..

సింగరేణి కార్మికుల్లో పెన్షన్ అనగానే గుర్తొచ్చే పేరు కాకా వెంకటస్వామి. హైదరాబాదులో లక్షల గుడిసెలు వేయించి,రామగుండంలో వేల మందికి గుడిసెలకు స్థలాలు ఇప్పించిన వెంకటస్వామి పేరు ఎన్నేళ్ళైనా ఎవరూ మర్చిపోరు. అలాగే చాలా పరిశ్రమలు తీసుకురావడంతో పాటు, సింగరేణిని బి ఐ ఎఫ్ ఆర్ నుండి కాపాడిన కార్మిక నాయకుడిగా కూడా ఆయనకు పేరు ఉంది. కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా కూడా ఆయన చాలా కాలం సేవలందించారు. తనకున్న పరిశ్రమలను పెంచుకుంటూనే ప్రజాసేవకే ఎక్కువగా అంకితమయ్యారు వెంకటస్వామి. ఇదే కోవలో ప్రస్తుతం మంత్రి అయిన వివేక్ పై ప్రజల్లో భారీ ఆశలు ఉన్నాయి. కొన్ని ఏళ్లు గా సింగరేణిలో ఉద్యోగాలు లేవు. కారుణ్యం పేరిట జరుగుతున్న ఓ తతంగం తప్ప. కార్మిక ఉపాధి గనుల శాఖ మంత్రిగా వివేక్ బాధ్యతలు



స్వీకరించడంతో ఈ ప్రాంత నిరుద్యోగులు ఆయన పై భారీగా ఆశలు పెట్టుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో నలభై వేల ఉద్యోగాలు కేవలం చెన్నూరు అసెంబ్లీ పరిధిలోనే ఇప్పిస్తానంటూ ఆయన హామీ ఇచ్చారు. ఈ హామీ ప్రతినిత్యం వార్తల్లో ఉంటుంది. ప్రస్తుతం ఆయన ఆయనకు కేటాయించిన శాఖలకు సంబంధించి ప్రజలు చాలా ఆశలతో ఉన్నారు. కొత్త గనులు తెస్తానంటూ ఆయన ప్రమాణ స్వీకారం అనంతరం సభల్లో ప్రసంగించారు. భూగర్భ గనులు తెచ్చి సింగరేణిలో నిరుద్యోగాన్ని గనక కొంత తగ్గించగలి గితే నిజంగానే ప్రజలు అనుకుంటున్న ట్టు వివేక్ కూడా కాకా లా కలకాలం నిలిచిపోతాడు. ప్రజాసేవే పరమాధిపతిగా కొనసాగుతున్న ఈ కుటుంబానికి ఇదేమీ పెద్ద సమస్య కాదు. అంది వచ్చిన అవకాశాన్ని ఒడిసి పట్టి ముఖ్య మంత్రితో చర్చించి పెద్దపల్లి నియోజక వర్గంలోని రామగుండం, మంచిర్యాల, బెల్లంపల్లి తదితర పారిశ్రామిక ప్రాం తాలలో నిరుద్యోగాన్ని తగ్గించగలిగే విధంగా కృషి చేయవచ్చు. యువ నాయకుడు ఎంపీ వంశీకృష్ణ తో కలిసి పార్లమెంటు నిధులు కూడా వెచ్చించి పెద్దపల్లి పార్లమెంటు పరిధి లో పరిశ్రమలు కూడా ఏర్పాటు చేయవచ్చు. ఏదేమైనా కాకా లా కలకాలం నిలవాలంటే గడ్డం కుటుంబం ప్రజాసేవలో మరింత సమయం వెచ్చించక తప్పదు. అందునా వివేక్ పై ఈ ప్రాంత ప్రజలంతా ఎంతోఆశతో ఉన్నారు. కాకా వెంకట స్వామి లాగా వివేక్ మరో 'కాకా' కావాలని అందరూ ఆకాంక్షిస్తున్నారు.

## తొలకరి కంటె తొందరగా రైతుభరోసా

**మేడ్చల్ జిల్లాలో 4291 మంది రైతుల ఖాతాల్లో 2.57కోట్లు జమ**

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి**



మేడ్చల్ మల్కాజ్‌గిరి, జూన్ 18, (నినాదం న్యూస్) : తొలకరి కంటె తొందరగా రైతు భరోసాతో రైతుల ఖాతాల్లోకి నిధులు అందించి రైతుల ముఖాల్లో సంతోషాన్ని చూస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అన్నారు. బుధవారం రైతు భరోసా పథకం ద్వారా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లో 4291 మంది రైతుల ఖాతాల్లో 2.57 కోట్లు జమ అయిన సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ రైతుల ముఖాల్లో సంతోషం కోసం రాష్ట్ర ప్రభుత్వం యాసంగి సీజన్ కంటె ముందుగానే రైతుల ఖాతల్లో నిధులు జమ చేయడం రైతుల మంచి భవిష్యత్తుకు మచ్చు తునక అన్నారు. విడతల వారిగా రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా నిధులు పడతాయని, వ్యవసాయానికి పెట్టుబడి భారం తగ్గించి, వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించేందుకు రైతు భరోసా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. వానాకాలం సాగు ప్రారంభానికి ముందే ప్రభుత్వము రైతు భరోసా నిధులు అందించడం పై అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు అని కలెక్టర్ పేర్కొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

**రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి**

వనపర్తి ప్రతినిధి, జూన్ 18 (నినాదం న్యూస్) : అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దామని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం వనపర్తి మండలం మెంటే పల్లి గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో జరిగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథి, విగ్రహ దాత చిన్నారెడ్డి, విశిష్ట అతిథిగా నియోజకవర్గ యువ నాయకులు జిల్లెల ఆదిత్యా రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ సమాజంలో అంటరానితనం నిర్మూలనకు అక్షరమే ఆయుధాన్ని ఎక్కుపెట్టిన దార్శనికుడు అంబేద్కర్ అని అన్నారు. అంబేద్కర్ ఎంతో శ్రమించి కష్టపడి ప్రపంచంలోనే ఉన్నత స్థానాలకు ఎదిగారని, నేటి విద్యార్థులు నేను ఎందుకు చదువుకోవద్దు చదువుతూ ఉన్నత స్థాయికి ఎదగాలనే ఉద్దేశంతో అంబేద్కర్ విగ్రహాన్ని స్కూల్ ముందు పెట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగ జాతి అంటే చాలా ఇష్టమని, వారిని ఎక్కువగా అభిమానిస్తారని చెప్పారు. దేశంలో అన్ని రాష్ట్రాల కన్నా ముందుగా ఎస్సీ కుల గణన చేసిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని, దళిత ఎమ్మెల్యేలను రాష్ట్ర మంత్రివర్గంలో నలుగురిని మంత్రులుగా, ఒకరిని స్పీకర్ గా చేసిన ఘనత రేవంత్ రెడ్డికే దక్కిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ దేశవ్యాప్తంగా జై బాబు, జై భీమ్, జై సంవిధాన్ అనే కార్యక్రమంతో ప్రజలను చైతన్య పరుస్తూ రాజ్యాంగ విలువలను తెలియజేసే విధంగా కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని చెప్పారు. ఆదిత్యా రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యధిక విగ్రహాలు కలిగిన ఏకైకవ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. సమాజంలో కుల, మత, సామాజిక, ఆర్థిక అంశాలను రూపుమాపడానికి అంబేద్కర్ కృషి చేశారని, అనగారిన వర్గాలకు అంబేద్కర్ నిలువెత్తు రూపమని చెప్పారు. బిజెపి మంత్రి అమిత్‌షా నిండు లోక్సభలో అంబేద్కర్‌ను అవమానించారని, అంబేద్కర్ లేకుంటే మీకు ఆ పదవులు దక్కేవా అని ప్రశ్నించారు. గ్రామంలో తమ పిల్లల్ని మంచిగా చదివించాలని, సమాజంలో చదువు చాలా ముఖ్యమని, ఉన్నతంగా చదువుకుంటే వ్యక్తిగా నీకు గుర్తింపు కూడా దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ యాదవ్, చీర్ల జనార్ధన్, కాంగ్రెస్ పార్టీ దళిత నాయకులు సతీష్ మాదిగ, జానకి రాముడు, కోళ్ల వెంకటేష్, దేవన్న, రామకృష్ణ, పెంటయ్య యాదవ్, రాగివేణు, గోవిందు, గంధం నాగరాజు, వెల్టూరు మహేష్, గట్టు రాజు పాల్గొన్నారు.

## కన్న బిడ్డలే కసాయిగా మారిన వైనం

**భర్తను చంపిన భార్య కన్న బిడ్డలు బంధువులు**

డోర్నకల్/మరిపెడ జూన్ 18(నినాదం న్యూస్) : భర్తను భార్య,కన్న బిడ్డలు, బంధువులతో కలిసి చంపిన ఘటన మహబూబాబాద్ జిల్లా,మరిపెడ మండలం, డి ఎస్ ఆర్ జండాల తండా లో చోటు చేసుకుంది.మరిపెడ ఎస్సై సతీష్ తెలిపిన వివరాల ప్రకారం మృతుడు ధరావత్ కిషన్ ఖమ్మం జిల్లా,తిరుమల పాలెం మండలం, మంగలి బండ తండ వాస్తవ్యుడు, మరిపెడ మండలం డిఎస్ఆర్ జెండాల తండకు చెందిన జంగి తో 25 సంవత్సరాల క్రితం వివాహం జరగగా,వివాహ అనంతరం భార్యతో కలిసి జండాల తండాలో నివాసం ఉంటున్న వారికి ఇద్దరు ఆడపిల్లలు సంతానం కలగగా, మృతుడు ధరావత్ కిషన్ (40) చిన్న బిడ్డ అయినా పల్లవి ఫోన్ లో ప్రియుడుతో మాట్లాడుతుండగా తండ్రి అయిన మృతుడు కిసన్ మందలించినందుకు, భార్య కావ్య (జంగి), చిన్న బిడ్డ పల్లవి,ప్రియుడు సురేష్,బోడ చందు,బోడ దేవేందర్, పెద్ద బిడ్డ రమ్య అందరూ కలిసి మృతుడు అయినా ధరావత్ కిషన్ కాళ్ళు,చేతులు తాడుతో కట్టేసి ఇష్టం వచ్చినట్లు కొట్టగా,గాయాలు అయ్యి స్పృహ తప్పి పడిపోగా,మృతుడు అయినా కొడుకు ధరావత్ కిషన్ ను తల్లి ధరవత్ సాంకి చికిత్స నిమిత్తం మహబూబాద్ ఏరియా హాస్పిటల్ కు తీసుకెళ్లి చికిత్స చేయించి,మెరుగైన వైద్యం కోసం ఖమ్మం కు తరలిస్తుండగా సాయంత్రం ఐదు గంటలకు కొడుకు చనిపోయాడని మృతుడి తల్లి మరిపెడ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ఆరుగురుపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ సతీష్ తెలిపారు.కేసు దర్యాప్తు జరిపిన అనంతరం మృతుడి చావుకు కారణమైన అందరిపై కూడా కేసులో నమోదు చేయడం జరుగుతుందన్నారు.

## చిరును డ్రిల్ మాస్టర్ చేసిన అనిల్ రావిపూడి

అనిల్ రావిపూడి దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి హీరోగా ఓ సినిమా రూపొందుతున్నది. సంక్రాంతికి వస్తున్నాం మూవీ తర్వాత అనిల్ రావిపూడి కాంబోలో వస్తున్నా ఈ సినిమాపై ఇప్పటి నుండే భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాను భారీ చిత్రాల నిర్మాణ సంస్థ షైన్ స్క్రీన్స్ బ్యానర్ పై సాహు గారపాటి,సుష్మిత కొణిదెల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. చిరు సరసన నయనతార హీరోయిన్ గా నటిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ ముస్సోరీలో జరుగుతోంది. చిరంజీవి, కేథరీన్ మరియు నయనతార కాంబినేషన్‌లో ముఖ్యమైన సన్నివేశాలను చిత్రీకరిస్తున్నాడు దర్శకుడు అనిల్ రావిపూడి. అయితే ఈ సినిమాలో మెగాస్టార్ చిరు స్కూల్ లో పిల్లలకు ఆటలు నేర్పించే డ్రిల్ మాస్టర్ పాత్రలో కనిపించబోతున్నాడు. బాలయ్యను కేర్ టేకర్ గా వెంకీ ని కాప్ రోల్ లో చూపించి మెప్పించిన ఈ యంగ్ డైరెక్టర్ ఇప్పుడు చిరును



డ్రిల్ మాస్టర్ గా చూపిస్తున్నారు. ఈ సినిమాతో వింటేజ్ చిరు మరోసారి ప్రేక్షకులను అలరిస్తాడని మెగా ఫ్యాన్స్ భావిస్తున్నారు. మాస్ మ్యూజిక్ స్పెషలిస్ట్ భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్న చిరు అనిల్ సినిమాను 2026 సంక్రాంతి కానుకగా రిలీజ్ చేస్తామని ఇదివరకే ప్రకటించారు మేకర్స్. అందుకు అనుగుణంగానే షూట్ ను చక చక ఫినిష్ చేస్తున్నారు. భారీ అంచనాల మధ్య వస్తున్న చిరు ? అనిల్ కాంబో ఎంతటి సంచలనం సృష్టిస్తుందో చూడాలి.





## జూలై 25కు కింగ్‌డమ్ లాక్ అయ్యిందా?

విజయ్ దేవరకొండ కెరీర్‌లో తెరకెక్కుతున్న అత్యంత కీలకమైన చిత్రం 'కింగ్‌డమ్'. తాజా సమాచారం ప్రకారం, 'కింగ్‌డమ్' సినిమా జూలై 25న, శుక్రవారం విడుదల కానుందని ఓ వార్త వైరల్ అవుతుంది. అధికారికంగా ఈ విషయంపై మేకర్స్ ప్రకటించనప్పటికీ, ఆ డేట్‌కే సినిమాను ప్లాన్ చేశారని ప్రచారం సాగుతోంది. పాన్ ఇండియా స్థాయిలో విడుదలవుతున్న ఈ ప్రాజెక్ట్‌పై ప్రేక్షకుల్లో భారీగా అంచనాలు ఉన్నాయి. గతంలో లైగర్, ఫ్యామిలీ స్టార్ వంటి ఫ్లాప్స్ కారణంగా.. విజయ్ మార్కెట్ మీద చాలా ప్రభావం పడింది. ఈ నేపథ్యంలో 'కింగ్‌డమ్' ద్వారా తన కెరీర్‌ను మళ్లీ పైకి తీసుకెళ్లాలన్న నమ్మకంతో విజయ్ అడుగులు వేస్తున్నాడు. ఇక ఈ చిత్రానికి జెర్సీ వంటి హిట్‌ను అందించిన గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తున్నారు.విజయ్ దేవరకొండ కెరీర్‌లోనే ఇది అత్యధిక బ్జడెట్ కలిగిన పాన్ ఇండియా చిత్రం. ఇక ఇప్పటికే విడుదలైన టీజర్ సినిమాపై భారీ హైప్‌ను క్రియేట్ చేయగా. విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, విజయ్ లుక్ అన్నీ కలిసి సినిమాపై పాజిటివ్ బజ్ తెచ్చాయి. అయితే, టీజర్ తర్వాత ఎలాంటి ప్రమోషనల్ మెటీరియల్ విడుదల కాలేదు. పాటలు, ట్రైలర్ లేదా మీడియా ఈవెంట్లపై ఎటువంటి అప్‌డేట్లు లేకపోవడం కొన్ని అనుమానాలు మొదలయ్యాయి. సాధారణంగా ఇలాంటి భారీ చిత్రాలు విడుదలకు రెండు నెలల ముందే సాంగ్స్, ఈవెంట్లు మొదలవుతాయి. కానీ 'కింగ్‌డమ్' మేకర్స్ ఇప్పటికీ ప్రమోషనల్ కార్యక్రమాలపై మౌనమే పాటిస్తున్నారు. ఫ్యాన్స్ మాత్రం చిత్రయూనిట్ నుంచి అధికారిక ప్రకటన కోసం ఆతురతగా ఎదురుచూస్తున్నారు. తన కెరీర్‌ను మళ్లీ నిలబెట్టుకోవాలనుకునే విజయ్ దేవరకొండకు ఈ సినిమా ఎంతో ముఖ్యం. మరి ఏం జరుగుతుందో చూడాలి.


## విశ్వంభరలో సాంగ్ మ్యూజిక్ భీమ్స్‌కు అప్పగింత

మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్నసినిమాలలో విశ్వంభర ఒకటి. బింబిసారా దర్శకుడు వసిష్ఠ మల్లిడి డైరెక్షన్ లో వస్తున్న ఈ సినిమా సోషియో ఫాంటాషి నేపథ్యంలో తెరకెక్కుతుంది. చిరు సరసన కోలీవుడ్ స్టార్ బ్యూటీ త్రిష హీరోయిన్ గా నటిస్తోంది. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ కు మంచి స్పందన లభించింది. చాలా కాలంగా సెట్స్ పై ఉన్న విశ్వంభర ఎప్పుడో విడుదల కావాల్సి ఉంది. కానీ కొంత రీషూట్స్ మరికొంత రీ వర్క్ చేస్తున్నారు. ఈ సినిమాకు ఆస్కార్ విన్నర్ ఎం ఎం కీరవాణి ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. విశ్వంభర ఫస్ట్ లిరికల్ ' రామ రామ' అనే సాంగ్ ను కూడా రిలీజ్ చేసారు. అయితే ఇప్పుడు ఈ సినిమా కోసం కీరవాణిని కాదని మరొక యంగ్ మ్యూజిక్ డైరెక్టర్ వర్క్ చేయబోతున్నాడు. సంక్రాంతికి వస్తున్నాం, ధమాకా వంటి సూపర్ హిట్ ఆల్బమ్స్ ఇచ్చిన భీమ్స్ సిసిరోలియో విశ్వంభరకు సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమాలో ఓ స్పెషల్ మాస్ సాంగ్ ను కంపోజ్ చేసే భాద్యతలు భీమ్స్ కు అప్పగించింది టీమ్. అందుకోసం వర్క్ కూడా స్టార్ట్ చేసాడు భీమ్స్. మిగిలిన సినిమా మొత్తం షూటింగ్ ఫినిష్ చేసారు. భీమ్స్ చేసే సాంగ్ షూట్ ఒక్కటే బ్యాలెన్స్ ఉంది. మరి చిరు కోసం భీమ్స్ ఎటువంటి సాంగ్ ఇస్తాడో చూడాలి.సోషియో ఫాంటాసి కథ నేపథ్యంలో సాగే ఈ సినిమా రిలీజ్ డేట్ ఎప్పుడు అనేది క్లారిటీ లేదు.

## ది రాజాసాబ్ .. ఓ ఎమోషనల్ స్టోరీ

**చిత్రకథపై దర్శకుడు మారుతి**

ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'ది రాజాసాబ్' బిగ్గెస్ట్ హారర్ ఫాంటసీ ఫిల్మ్‌గా సిద్ధమవుతోంది. ఈ సినిమా కథను ఉద్దేశించి దర్శకుడు మారుతి జాతీయ మీడియాతో మాట్లాడారు. ఇదొక ఎమోషనల్ స్టోరీ అని చెప్పారు. ప్రేక్షకులు తప్పకుండా కనెక్ట్ అవుతారన్నారు. ఇలాంటి కాన్సెప్ట్ ఇండియన్ స్క్రీన్స్‌పై ఇప్పటివరకూ రాలేదన్నారు. 'ఇదొక ఎమోషనల్ ఫిల్మ్. ఎన్నో భావోద్వేగాలు ఇందులో ఉంటాయి. తాతయ్య, నానమ్మ, మనవడి కథను ఇందులో చూపించనున్నాం. స్క్రీన్‌పై చూసిన తర్వాత ప్రేక్షకులు తప్పకుండా కనెక్ట్ అవుతారు' అని మారుతి తెలిపారు. 'హవేలి రాజ్‌మహల్' సెట్, వీఎఫ్‌ఎక్స్ వర్క్‌ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. 'ప్రభాస్ చిత్రాలకు ఉన్న క్రేజ్‌ను దృష్టిలో ఉంచుకుని, కథకు అనుగుణంగా భారీ సెట్స్ ఏర్పాటుచేశాం. వీఎఫ్‌ఎక్స్ విషయానికి వస్తే.. ప్రభాస్ సినిమాపై ప్రేక్షకుల్లో ఒక అంచనా ఉంటుంది. దానికి తగ్గట్టుగా వీఎఫ్‌ఎక్స్ వర్క్‌పై దృష్టిపెట్టాను. అద్భుతంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నాం. నిర్మాణ సంస్థ కూడా బడ్జెట్ విషయంలో ఎక్కడా వెనుకాడలేదు. ప్రేక్షకులను మేము మోసం చేయాలనుకోవడం లేదు. వాస్తవికతకు వీఎఫ్‌ఎక్స్‌ను జోడించాలనేదే మా ఉద్దేశం. పూర్తిస్థాయిలో ఒక అబద్ధపు ప్రపంచాన్ని సృష్టించడం వల్ల ఎలాంటి ఉపయోగం ఉండదు' అని ఆయన చెప్పారు. సినిమా కోసం ప్రభాస్ ఎంతో శ్రమించారన్నారు. ప్రేక్షకులకు అద్భుతమైన చిత్రాన్ని అందించేందుకు ఆయన అన్నివిధాలుగా కష్టపడుతుంటారని వివరించారు. డిసెంబర్ 5న పాన్‌ఇండియా స్థాయిలో ఈ సినిమా విడుదల కానుంది. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ కథానాయికలు. సంజయ్‌దత్ కీలక పాత్రలో నటిస్తున్నారు. ఇటీవల ఈ సినిమా టీజర్ విడుదలైంది. ప్రభాస్ వింటేజ్ లుక్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సుమారు 3 గంటల నిడివితో ఇది విడుదల కానుందని టీజర్ రిలీజ్ ఈవెంట్‌లో మారుతి తెలిపారు. 'రాజాసాబ్' కోసం నిర్మించిన హవేలి రాజ్‌మహల్ సెట్‌ను టీమ్ ఇప్పటికే మీడియాకు చూపించింది. దాదాపు రూ.7 కోట్లకు పైగా ఖర్చుతో ప్రొడక్షన్ డిజైనర్ రాజీవన్ నిర్మించిన ఆ సెట్ సినిమాకి ప్రధాన ఆకర్షణగా నిలవనున్నట్లు చిత్ర వర్గాలు తెలిపాయి.



Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741